
సీఎస్‌లో...

# కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్‌తో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు భేటీ

ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం

వార్త

గురువారం 03, సెప్టెంబర్ 2026 16 పేజీలు

నియోజకవర్గానికి 2000 చొప్పున మంజూరుకు ప్రభుత్వ నిర్ణయం

గుడిసెల్లో నివసించే వారికే తొలి ప్రాధాన్యత

ఖమ్మం జిల్లాలో 931 మంది గుడిసవాసులను గుర్తించిన అధికారులు

రెండో విడతలో స్లాబు వరకు గోడలు నిర్మించిన వారికి 2 ఎమ్మెల్యేల సిఫార్సు మేరకు 1500 ఇండ్లు మంజూరు

ఈ నెలలో మంజూరయ్యే అవకాశం ఉందంటున్న అధికారులు






# ఇందిరమ్మ ఇల్లు కోసం..
# ఎదురు చూపులు

16వ పేజీలో...

రెండో విడత కోసం నిరీక్షిస్తున్న నిరుపేదలు

తొలి విడతలో పూర్తయిన నిర్మాణాలకు మంజూరు కాని డబ్బులు

**ఖమ్మం బ్యూరో ప్రభాతవార్త :** తెలంగాణ ప్రభుత్వం మంజూరు చేసే రెండో విడత ఇండ్ల కోసం ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా నిరుపేద ప్రజలు ఎదురుచూస్తున్నారు. మొదటి విడతలో ఇండ్ల నిర్మాణాలను పూర్తిచేసిన ప్రభుత్వం రెండో విడత నియోజకవర్గం అందించాలని నిర్ణయించింది. ఈ మేరకు అర్హులను ఎంపిక చేసే ప్రక్రియ జిల్లాలో కొనసాగుతుంది. ఈ 2000లలో 1500 చొప్పున ఎమ్మెల్యేలు సిఫార్సు చేసిన వారికి ఇవ్వనుండగా మిగిలిన 500 చొప్పున ఇండ్లను ఇప్పటివరకు వారి సొంత డబ్బుల తో స్లాబ్ లెవల్ వరకు నిర్మించిన వారికి మంజూరు చేయను న్నారు వారికి ఐదు లక్షల కాకుండా కేవలం రెండు లక్షల మాత్రం స్లాబులు వేసుకోవడానికి ఇవ్వనున్నారు. తెలంగాణలోని వేలాది పేద కుటుంబాలకు సొంత ఇల్లు అనేది ఒక సాధారణ కోరిక కాదు... జీవితాంతం ఎదురుచూస్తున్న ఒక పెద్ద కల. వర్షం పడితే నీళ్లు రాని ఇల్లు, ఎండాకాలంలో వేడిని తట్టుకునే గోడలు, చలికాలంలో గాలి లోపలికి రాకుండా కాపాడే పైకప్పు!!ఇంతకంటే ఎక్కువగా వారు ఏమీ కోరుకోవడం లేదు.

అలాంటి పేద కుటుంబాలు ఇప్పుడు తెలంగాణ ప్రభుత్వం ప్రకటించిన ఇందిరమ్మ ఇళ్ల రెండో విడత కోసం ఎంతో ఆశగా ఎదురుచూస్తున్నారు .ఇందిరమ్మ ఇళ్ల మొదటి వడతలో అనేక కుటుంబాలకు మంజూరు జరిగిన తర్వాత, రెండో విడతపై కూడా పేదల్లో ఆశలు మరింత పెరిగాయి. రెండో విడత కింద జిల్లాలో ప్రతి నియోజకవర్గానికి 2000 వేల ఇళ్లను అందించే ప్రక్రియపై ప్రభుత్వం దృష్టి పెట్టినట్లు తెలుస్తుంది.అర్హుల జాబితాలోతమ పేరు ఉందా? అర్హత ఉందా? ఎప్పుడు మంజూరు

# మరో ఇద్దరు సైబర్ క్రైమ్ నేరస్తులు అరెస్ట్

నేటితో 30 మంది పైగా నిందితులు అరెస్ట్

దర్యాప్తులో రూ 1100 కోట్లు తేల్చిన సిట్ పోలీసులు

దూకుడు పెంచిన సిట్ పోలీసులు

సైబర్ క్రైమ్ లో ప్రముఖుల పాత్ర ఉన్నట్లు సిట్‌కు సమాచారం



2వ పేజీలో...

సత్తుపల్లి సెప్టెంబర్ 2 ప్రభాతవార్త

ఈజీగా డబ్బు సంపాదించి ఇలాసవంతమైన జీవితాలకు అలవాటు పడి అంతర్జాతీయ నేరస్తులతో చేతులు కలిపి పట్టణవాసులు తో పాటు, పల్లె వాసులను సైతం బురిడీ కొట్టించే వివిధ రూపాల్లోకోట్లాది రూపాయలు కాజేసిన అంతర్జాతీయ క్రైమ్ నేరస్తులు ముఠాలోని పరారీలో ఉన్న పట్టణానికి చెందిన బాడీస మురళి, వడ్లమూడి సాయి నివాస్, ఇద్దరిని సైబర్ క్రైమ్ పోలీసుల సహకారంతో సిట్ ఏసీపి కేవీఎం ప్రసాద్



2వ పేజీలో...

52 మంది ఆసుపత్రిలో చేరిక..

జమున అనే విద్యార్థిని మృతి

మిగిలిన విద్యార్థుల ఆరోగ్యం నిలకడగా ఉందన్న అధికారులు

# క్లోరోక్విన్ మాత్రలతో విద్యార్థులకు..
# దుష్ప్రభావాలు

భద్రాచలం, సెప్టెంబర్ 2(ప్రభాతవార్త)

ఏటపాక మండలం గొన్సగుప్ప గ్రామంలోని ఆశ్రమ ఉన్నత పాఠశాల వసతి గృహంలో జ్వర కేసులు నమోదయ్యాయి.మలేరియా నివారణ చర్యల్లో భాగంగా విద్యార్థులకు క్లోరోక్విన్ మాత్రలను ఆరోగ్య శాఖ సిబ్బంది అందించారు.మాత్రలు తీసుకున్న అనంతరం మొత్తం 52 మంది విద్యార్థులను భద్రాచలం ఏరియా ఆసుపత్రికి తరలించారు.వారిలో తొమ్మిది మందికి దుష్ప్రభావాలు, ఆందోళన లక్షణాలు కనిపించినట్లు వైద్యాధికారులు తెలిపారు.



2వ పేజీలో...

# బీసీ మహిళలకు వంద శాతం సబ్సిడీపై ఆటోమేటిక్ కుట్టు మిషన్లు

జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్



వివరాలు లోపలి పేజీల్లో...

# ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా మిన్నంటిన బీఆర్ఎస్ ఆందోళనలు

# బీసీ మహిళలకు వంద శాతం సబ్సిడీపై ఆటోమేటిక్ కుట్టు మిషన్లు

## జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్

ఖమ్మం కలెక్టరేట్ సెప్టెంబర్ 2: (ప్రభాతవార్త)

ఖమ్మం జిల్లాలో బీసీ మహిళలను ఆర్థికంగా స్వావలంబన కలిగిన మహిళా పారిశ్రామిక వేత్తలుగా తీర్చిదిద్దే లక్ష్యంతో తెలంగాణ ప్రభుత్వం వందశాతం సబ్సిడీపై ఆటోమేటిక్ కుట్టు మిషన్ల పంపిణీ పథకాన్ని అమలు చేస్తోందని జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. బీసీ సంక్షేమశాఖ జారీ చేసిన మార్గదర్శకాల ప్రకారం ఖమ్మం జిల్లా లో ఈ పథకాన్ని పారదర్శకంగా అమలు చేసేందుకు చర్యలు చేపట్టినట్లు ఆయన పేర్కొన్నారు. ఈ పథకానికి దర ఖాస్తు చేసుకునే మహిళలు బీసీ వర్గానికి చెందిన నిరుద్యోగ మహిళలై ఉండాలని, 18 నుంచి 55 సంవత్సరాల మధ్య వయస్సు కలిగి ఉండాలని పేర్కొన్నారు. నిరా శ్రయులు, వితంతు వులు, ఒంటరి మహిళలు, అనా థలు, అలాగే మేరా/మేరు కమ్యూనిటీకి చెందిన మహి ళలకు ప్రత్యేక ప్రాధా న్యత ఇవ్వనున్నట్లు తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో కుటుంబ వార్షిక ఆదాయం రూ. 1.50 లక్షలకు, పట్టణ ప్రాంతాల్లో రూ. 2.00 లక్షలకు మించకూడదని, తెల్ల రేషన్ కార్డు/ఫుడ్ సెక్యూ రిటీ కార్డు లేదా ఆదాయ ధృవీకరణ పత్రాన్ని సమర్పించాల్సి ఉం టుందని పేర్కొన్నారు. ఒక కుటుంబంలో ఒకరికి మాత్రమే ఈ పథకం క్రింద అవకాశం ఉంటుందని, కుట్టు వృత్తిలో నైపుణ్యం కలిగిన వారికి, అలాగే కనీస ప్రాథమిక అక్షరాస్యత ఉన్న వారికి ప్రాధాన్యత ఇవ్వనున్నట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు. అర్హులైన బీసీ మహిళలు సెప్టెంబర్ 13వ తేదీ వరకు ఆన్‌లైన్‌లో మాత్రమే దరఖాస్తు చేసుకోవాలని కలెక్టర్ సూచించారు.

# క్లోరోక్విన్ మాత్రలతో విద్యార్థులకు దుష్ప్రభావాలు

మొదటి పేజీ తరువాయి..

జమున అనే విద్యార్థినిని ఆసుపత్రికి తీసుకురాగానే మృతిచెందిన స్థితి లో ఉన్నట్లు వైద్యులు నిర్ధారించారు. మిగిలిన విద్యార్థులకు వైద్య బృందం చికిత్స అందిస్తూ నిరంతరం పర్యవేక్షిస్తోంది. ప్రస్తుతం వారి ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉన్నట్లు అధికారులు వెల్లడించారు. ఘటన నేపథ్యంలో జిల్లా డీఎంహెచ్ఓ డాక్టర్ తుకారామ్ రాథోడ్ భద్రాచలం ఏరియా ఆసుపత్రిని ఆకస్మికంగా తనిఖీ చేశారు. అనంతరం ల్యాబ్ టెక్నీషియన్లు, ఎంపీహెచ్‌డబ్ల్యూ, ఎంటీలు, సూపర్‌వైజర్లతో సమీక్ష నిర్వహించారు. మలేరియా వ్యాధి నియంత్రణకు పకడ్బందీగా పర్యవేక్షణ చేపట్టాలని సిబ్బందిని ఆదేశించారు. ఆర్‌డీటీ పరీక్షల్లో మలేరియా పాజిటివ్‌గా తేలిన కేసులకు బ్లడ్ స్మియర్ నమూనాలు తప్పనిసరిగా సేకరించాలని సూచించారు. నమూనాలను జిల్లా, రాష్ట్ర స్థాయి ప్రయోగశాలలకు క్రాస్ వెరిఫికేషన్ కోసం పంపాలని ఆదేశించారు. పోషకాహార వారోత్సవాల సందర్భంగా సమతుల్య ఆహారంపై ప్రజలకు అవగాహన కల్పించాలని తెలిపారు. నేత్రదాన పక్షోత్సవాల నేపథ్యంలో నేత్రదానం ప్రాముఖ్యతపై విస్తృత ప్రచారం నిర్వహించాలని సూచించారు. కార్యక్రమంలో అదనపు డీఎంహెచ్ఓ డాక్టర్ సైదులు, డిప్యూటీ డీఎంహెచ్ఓ డాక్టర్ శ్రీధర్, ఇతర ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

# బాధిత కుటుంబానికి కేటీఆర్ అభయం

### శిరీష కుటుంబాన్ని ఫోన్‌లో పరామర్శించిన బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్

ములకలపల్లి, సెప్టెంబర్ 2, ప్రభాతవార్త:

హైదరాబాద్‌లో దారుణంగా మృతి చెందిన ములకలపల్లి మండలం చౌటిగూడెం గ్రామానికి చెందిన ఊకే శిరీష కుటుంబాన్ని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఫోన్‌లో పరామర్శించి ఓదార్చారు. ఈ కష్టకాలంలో బాధిత కుటుంబానికి పార్టీ తరఫున పూర్తి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. బుధవారం రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, సత్తుపల్లి నియోజకవర్గ ఇన్‌ఛార్జి ఉప్పల వెంకటరమణ, మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ ఇన్‌ఛార్జి మెచ్చా నాగేశ్వరరావు చౌటిగూడెంలోని శిరీష నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం కేటీఆర్‌తో ఫోన్‌లో మాట్లాడించారు. కేటీఆర్ కుటుంబ సభ్యులకు ధైర్యం చెబుతూ.. ఎలాంటి సహాయం కావాలన్నా ఎంపీ వద్దిరాజు రవిచంద్ర, మాజీ ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావుల దృష్టికి తీసుకురావాలని సూచించారు. శిరీష కుటుంబానికి న్యాయం జరిగే వరకు అండగా నిలిచి పోరాడతామని, అన్ని విధాలా సహాయ సహకారాలు అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా శిరీష తల్లి రామలక్ష్మికి ఎంపీ వద్దిరాజు రవిచంద్ర రూ.50 వేల ఆర్థిక సాయాన్ని అందజేశారు. కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ పద్మ, బీఆర్ఎస్ నాయకులు కాపు సీతామహాలక్ష్మి, సింధూ తపస్వి, ఉపాధ్యాయుల సూర్యప్రకాశరావు, వగ్గెల పూజ, మోరంపూడి అప్పారావు, ఆదివాసీ నాయకులు ఊకే రవి, పుష్పాల చందర్‌రావు, మేకల వెంకటేశ్వరరావు, కొండవీటి రాజారావు, మేకల రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# సైబర్ మోసాల పట్ల విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలి

## జిల్లా ఎస్పీ రోహిత్ రాజు

కొత్తగూడెం క్రైమ్, ప్రభాతవార్త, సెప్టెంబర్ 2



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పోలీసుల ఆధ్వర్యంలో అబ్దుల్ కలాం కళాశాలలో విద్యార్థినీ, విద్యార్థులకు సైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపీఎస్ ముఖ్యఅతిథిగా హాజరై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ సాంకేతిక పరిజ్ఞానం అభివృద్ధి చెందుతున్న కొద్దీ సైబర్ నేరాల రూపాలు కూడా మారుతున్నాయని, ముఖ్యంగా విద్యార్థులు, యువత సోషల్ మీడియా, ఆన్‌లైన్ సేవలను వినియోగించే సమయంలో అప్రమత్తంగా ఉండాలని సూచించారు. సైబర్ నేరగాళ్లు డిజిటల్ అరెస్ట్ పేరుతో భయ పెట్టడం, నకిలీ పోలీస్ లేదా ప్రభుత్వ అధికారులుగా పరిచయం చేసుకోవడం, పెట్టుబడులపై అధిక లాభాలు వస్తాయని నమ్మించి మోసం చేయడం, నకిలీ యాప్‌లు, లింకుల ద్వారా డబ్బులు కాజేయడం వంటి మోసాలకు పాల్పడుతున్నారని వివరించారు. విద్యార్థులు తమ వ్యక్తిగత వివరాలు, ఫోటోలు, వీడియోలు, పాస్‌వర్డ్‌లు, ఓటీపీలు అపరిచితులతో పంచుకోవద్దని, అనుమానాస్పద లింకులపై క్లిక్ చేయవద్దని సూచించారు. సోషల్ మీడియాలో పరిచయం లేని వ్యక్తులతో చాటింగ్ చేయడం వల్ల ఫోటో మార్ఫింగ్, ఆన్‌లైన్ వేధింపులు ఎదురయ్యే అవకాశం ఉందని తెలిపారు. సినిమాల్లో కనిపించే ప్రతి విషయాన్ని అనుకరించకుండా మంచి విషయాలను మాత్రమే స్వీకరించాలని, మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని, తల్లిదండ్రుల కష్టాలను గుర్తించి కష్టపడి చదివి ఉన్నత స్థాయికి ఎదగాలని సూచించారు. విద్యార్థులు చదువుతో పాటు క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొని క్రమశిక్షణ, సామాజిక బాధ్యత కలిగిన పౌరులుగా ఎదగాలని ఆకాంక్షించారు. విద్యార్థుల ప్రశ్నలకు సమాధానాలు ఇస్తూ సైబర్ నేరాలు, సోషల్ మీడియా, డ్రగ్స్, పోక్సో, వ్యక్తిగత భద్రతపై అవగాహన కల్పించారు. సైబర్ మోసాలకు గురైతే వెంటనే 1930కు కాల్ చేసి ఫిర్యాదు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం డీఎస్పీ ఆదినారాయణ, సీఐ ఆర్. వెంకటేశ్వర్లు, ఎస్ఐలు రమణారెడ్డి, జుబేదా బేగం, కళ్యాణి, రమాదేవి, కళాశాల యాజమాన్యం, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# మరో ఇద్దరు సైబర్ క్రైమ్ నేరస్తులు అరెస్ట్

మొదటి పేజీ తరువాయి..

బుధవారం సత్తుపల్లిలో అరెస్టు చేసినట్టు తెలిసింది. రాష్ట్రవ్యాప్తంగా సంచలనం రేకెత్తించిన ఈ సైబర్ క్రైమ్ కేసులో ప్రధాన నిందితులైన ఉడత లేని వికాస్ చౌదరి, అతని భార్య బొప్పన నాగ ప్రియ, పోట్రుకళ్యాణ్, పోట్రువంశీ, పోట్రు చైతన్య సాయి, తదితరులతోపాటు పోలీసులు ఇప్పటికే అరెస్టు చేయడం జరిగింది. ఈరోజు ఈ సైబర్ క్రైమ్‌లో అరెస్టయినా పై ఇద్దరిలో బ్యాంకులో అకౌంటు ప్రారంభించటంలో పాత్ర పోషించిన వారుగా సిట్టు పోలీసులు గుర్తించి అరెస్టు చేశారు. సైబర్ క్రైమ్ కేసులో తొలిత 657 కోట్ల రూపాయలుగా ప్రచారం జరగా ఇది కాస్త సిట్టు పోలీసుల దర్యాప్తులో 1100 కోట్ల రూపాయలుగా తేలినట్లు తెలిసింది. సత్తుపల్లిలో బుధవారం సిట్టు ఏసిపి ప్రసాద్, పోలీసులు ఆధ్వర్యంలో ఈ సైబర్ క్రైమ్ పోలీసులు దూకుడు పెంచడంతో ఈ క్రైమ్‌లో ప్రముఖులు పాత్ర ఉన్నట్టుగా పోలీసులకు సమాచారం అందటంతో సత్తుపల్లిలో సిట్ పోలీసుల దూకుడు కి ప్రముఖుల గుండెల్లో రైల్లో పరిగెత్తుతున్నాయి. ఏ సమయంలో ఈ కేసులో పోలీసులు అరెస్టు చేస్తారో అని పలువురు ఆందోళనలో ఉన్నారు.

# పేద, బడుగు, బలహీన వర్గాల అభివృద్ధి కోసం నిరంతరం శ్రమించిన మహోన్నత నేత వైఎస్

పాల్వంచ టౌన్, ప్రభాతవార్త, సెప్టెంబర్ 2

పేద, బడుగు, బలహీన వర్గాల ప్రజల అభివృద్ధి కోసం నిరంతరం శ్రమించిన మహోన్నత నేత వైఎస్ రాజశేఖర రెడ్డి అని డీసీఎంఎస్ మాజీ చైర్మన్, పాల్వంచ సొసైటీ అధ్యక్షులు కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి దివంగత డాక్టర్ వైఎస్ రాజశేఖర రెడ్డి 17వ వర్ధంతి సందర్భంగా పాల్వంచ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో బుధవారం వర్ధంతి కార్యక్రమాలు నిర్వహించారు. పాల్వంచ బీసీఎం రోడ్డులోని పోలీస్ స్టేషన్ ఎదురుగా ఉన్న వైఎస్ విగ్రహానికి కొత్వాలతో పాటు కాంగ్రెస్ నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళుల ర్పించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ కాల్వ భాస్కర్ రావు, కాంగ్రెస్ నాయకులు యర్రంశెట్టి ముత్తయ్య, కొండం వెంకన్న గౌడ్, పైడిపల్లి మహేష్, సాదం రామకృష్ణారావు, ఎస్.వి.ఆర్.కె. ఆచార్యులు, కొత్తపల్లి సోమయ్య, కాపర్తి వెంకటాచారి, డిష్ నాగేశ్వరరావు, కటుకూరి శేఖర్, కోమర్రాజు విజయ్, వజ్జల రాము, వాలపల్లి రాంబాబు పాల్గొన్నారు.

# వైఎస్సార్ స్ఫూర్తితో ముందుకు సాగుతాం : మాజీ జడ్పీటీసీ బత్తుల అంజి

ములకలపల్లి సెప్టెంబర్ 2 ప్రభాతవార్త



దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర రెడ్డి స్ఫూర్తితో కాంగ్రెస్ పార్టీ ముందుకు సాగుతుందని మాజీ జడ్పీటీసీ బత్తుల అంజి స్పష్టం చేశారు. దివంగత నేత వైఎస్ రాజశేఖర రెడ్డి 17వ వర్ధంతి సందర్భంగా బుధవారం ములకలపల్లి మండలం రామచంద్రాపురం గ్రామంలోని ఆయన విగ్రహానికి మాజీ జడ్పీటీసీ బత్తుల అంజి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఎండీ జహీరుద్దీన్ పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మాజీ మండల అధ్యక్షుడు పెటేటి నరసింహారావు, జిల్లా ఎగ్జిక్యూటివ్ మెంబర్ పాలకుర్తి రత్న భూషణం, మండల కిసాన్ సెల్ అధ్యక్షుడు అచ్చెన వెంకటేశ్వరరావు, గ్రామ కమిటీ అధ్యక్షుడు సున్నం సుధాకర్, సేవాదళ్ మండల అధ్యక్షుడు గాడి తిరుపతిరెడ్డి, ఎస్ఐఆర్ మండల కోఆర్డినేటర్ సురభి రాజేష్, మాజీ సర్పంచ్ కారం సుధీర్ సున్నం, ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు రాంమోహన్, పలువురు కాంగ్రెస్ నాయకులు, అభిమానులు పాల్గొన్నారు.

# మెరుగుపెడతామని... పౌడర్ చల్లి... చోరీకి యత్నం

## దేహశుద్ధి చేసి పోలీసులకు అప్పగించిన స్థానికులు

నేలకొండపల్లి, సెప్టెంబర్ 2 ప్రభాతవార్త

వస్తువులు మెరుగుపెడితే మెరిసిపోతాయని మాయమాటలు చెప్పి నమ్మించి ఓ మహిళ వద్ద పట్టీలకు పౌడర్ చల్లటంతో పట్టీలు లింకులు తెగి పడ్డాయి. దీంతో అనుమానంతో స్థానికులు వారిని పోలీసులకు అప్పగించారు. వివరాలు ఇలా ఉన్నాయి. నేలకొండపల్లి లోని ఎస్సీ, బీసీ కాలనీలో బుధవారం బీహార్ కు చెందిన గుర్తు తెలియని వ్యక్తులు బంగారంకు మెరుగుపెడతామని కాలనీలో పర్యటించారు. వచ్చిన గుంపులో ముగ్గురు త్రివేణి అనే మహిళ ఇంటికి వెళ్లి మీ వస్తువులకు మెరుగుపెడతామని చెప్పారు. కానీ త్రివేణి వద్దని చెబుతున్న పట్టీలకు ఓ పౌడర్ ను చల్లాడు. అంతే బాధితురాలి పట్టీలు 15 తులాలు ఉండగా పౌడర్ చల్లిన తరువాత నీటిలో కడిగిన వెంటనే 5 తులాలు పట్టీలు ఇచ్చాడు. ఇవి మావి కాదని చెప్పటంతో వాగ్వివాదంకు దిగారు. వీరి పై అనుమానంతో బాధితురాలు కేకలు వేయటంతో విషయం తెలుసుకున్న స్థానికులు ఘటనా స్థలం కు చేరుకుని వారికి దేహశుద్ధి చేశారు. గొడవ జరుగుతుండగానే ఒకరు పరారైయ్యారు. ఇరువురిని పోలీసులకు అప్పగించారు. బీహార్ కు చెందిన వీరు ఒక ముఠాగా ఏర్పడి గత నాలుగు రోజుల క్రితం రెక్కీ నిర్వహించినట్లు సమాచారం. అయితే బాధితురాలి మెడలో బంగారం ఉండటంతో వారి ఆలోచన బంగారంచోరీ చేయాలనే రెక్కీ కూడ నిర్వహించారని స్థానికులు పేర్కొంటున్నారు. బీహార్ కు చెందిన ముఠా మండలం లో సంచరిస్తున్నట్లు అనుమానంతో ప్రజలు భయాందోళన చెందుతున్నారు. ఈ ముఠా లోని ఇరువురు ప్రస్తుతం నేలకొండపల్లి పోలీసుల అదుపులో ఉన్నారు.

# వెయ్యి రోజుల్లో కాంగ్రెస్ ప్రభుత్వం సాధించింది ఏమిటి

**రోజు కెసిఆర్ కేటీఆర్ లను విమర్శించడమేనా**

**నిరసన ర్యాలీ లో సండ్ర ధ్వజం**

తల్లాడ సెప్టెంబర్ 2 :ప్రభాతవార్త



అబద్ధపు హామీలతో అధిక్నార లోకి వచ్చి వెయ్యి రోజులు పూర్తయిన ఇచ్చిన హామీలు ఏ ఒక్కటి అమలు చేయలేదని మాజీ శాసనసభ్యులు సండ్ర వెంకట వీరయ్య ధ్వజమెత్తారు పదెండ్లు టిఆర్ఎస్ అధికారంలో ఉండగా గతంలో ఏ ప్రభుత్వాలు చేయని సంక్షేమ పథకాలను అమలు చేయగా కాంగ్రెస్ ప్రభుత్వం ఆచరణలో సాధ్యం కానీ హామీలను గుప్పించి అధిక్నార లోకి రాగా కేసీఆర్ ఆరు నెలల పాటు కాంగ్రెస్ ప్రభుత్వం ఏం చేసినా పట్టించుకోలేదని అయినా ఇచ్చిన హామీలను అమలు చేయలేని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిపక్ష నాయకుడు కేసీఆర్ కుటుంబం పై శాపనార్థాలు పెడుతూ ప్రతిపక్ష హోదాకి రాజీనామా చేయమని అడగడం దేశంలో ఎక్కడైనా చూశారా అని ధ్వజమెత్తారు ప్రతిపక్షం లేకుండా అధికార పక్షం ఏం చేస్తుందని చేసిన హామీలు అమలు చేయమంటే కేసీఆర్ కేటీఆర్ హరీష్ రావులపై ఎదురుదాడికి దిగుతున్నారని ఇది ఏ సంస్కృతి అని ప్రశ్నించారు ప్రజా సమస్యలకు తిలోదకాలిస్తూ రైతులు పండించుకునేందుకు యూరియా కూడా సరఫరా చేయలేని దుస్థితిలో ప్రభుత్వాలు ఉన్నాయని విమర్శించారు ముందుగా పెట్రోల్ బంకు వద్ద నుండి రింగ్ రోడ్ సెంటర్ వరకు ర్యాలీగా తరలివచ్చారు ఈ కార్యక్రమంలో మండల టిఆర్ఎస్ అధ్యక్షుడు రెడ్డెం వీర మోహన్ రెడ్డి మాజీ ఎంపీపీ దొడ్డ శ్రీనివాసరావు డి వెంకట్ లాల్ తల్లాడ సర్పంచ్ పెరిక నాగేశ్వరరావు సర్పంచ్ కర్నాటి లక్ష్మారెడ్డి దగ్గుల శ్రీనివాసరెడ్డి జివిఆర్ కోదూరు వీర కృష్ణ దిరిశాల దాసు రావు కేతినేని చలపతిరావు తూము శ్రీనివాసరావు రెడ్డెం నారాయణరెడ్డి రామకృష్ణారెడ్డి సంఘసాని శ్రీను పాల్గొన్నారు.

## నేరాలు-దారుణాలు

## తల్లాడ లో ఘనంగా కాంగ్రెస్ సంబరాలు

తల్లాడ సెప్టెంబర్ 2 :ప్రభాతవార్త



తెలంగాణ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి వెయ్యి రోజులు పూర్తి చేసుకున్న నేపథ్యంలో తల్లాడలో పాఠశాల విద్యార్థుల మధ్య కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు గొడుగునూరు లక్ష్మీ రెడ్డి ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి నాయకులకు విద్యార్థులకు తినిపించారు స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ మట్టరాగమై ఆదేశాల మేరకు విద్యారంగాన్ని బలోపేతం చేయడంలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని పిల్లల్లో జీవన పెంపొందించడం కోసం ఎమ్మెల్యే చేస్తున్న కృషి ని కొనియాడారు ఈ కార్యక్రమంలో గోవింద శ్రీనివాసరావు దొండేటి వీరారెడ్డి జక్కంపూడి కిషోర్ పోట్రు శరత్ తాళ్ల జోసెఫ్ వేమిరెడ్డి వెంకటనారాయణ రెడ్డి మారెళ్ళ మల్లికార్జున్ హరీష్ రెడ్డి శ్రీనివాస్ రెడ్డి మొక్క బసవయ్య పాల్గొన్నారు

**వైఎస్ విగ్రహానికి నివాళులు**

దివంగత మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతిని పురస్కరించుకొని ఆయన విగ్రహానికి మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గొడుగునూరు లక్ష్మీ రెడ్డి నివాళులర్పించారు ఈ సందర్భంగా వైయస్ రాష్ట్రానికి చేసిన సేవలను గుర్తు చేశారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు సర్పంచులు మాజీ ఎంపీటీసీలు చైర్మన్ పాల్గొన్నారు.

## సైబర్ నేరాల పట్ల విద్యార్థులు, యువత పూర్తిగా అవగాహన కలిగి ఉండాలి :

ఖమ్మం టౌన్ ఏసీపీఖమ్మం క్రైమ్, ప్రభాతవార్త.



సైబర్ నేరాల పట్ల ప్రజలు, విద్యార్థులు, యువత పూర్తిగా అవగాహన కలిగి ఉండి, తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఖమ్మం టౌన్ ఏసీపీ రమణమూర్తి అన్నారు. బుధవారం పోలీస్ కమిషనర్ సునీల్ దత్ ఆదేశాల మేరకు త్రీ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఉమేన్స్ డిగ్రీ కాలేజ్ లో సైబర్ జాగృతా దివాస్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏసీపీ మాట్లాడుతూ. ప్రజలు తమ వ్యక్తిగత, బ్యాంకింగ్ వివరాలు అపరిచితులతో పంచుకోవద్దని సూచించారు. ఫోన్‌లలో ఓటీపీ, ఓఎల్ఎక్స్, పేటీఎం, గూగుల్ పే, ఫోన్ పే, కేవైసీలను అప్‌డేట్ చేయమని వచ్చే మెసేజ్‌లకు స్పందించకూ డదన్నారు. సైబర్ నేరాలకు గురైనప్పుడు 1930 ట్రోల్‌ఫ్రీ నం బర్‌కు డయల్ చేయాలన్నారు. సైబర్ క్రైమ్‌కు గురైన వెంటనే ఫిర్యాదు చేస్తే డబ్బులు రికవరీ చేసే అవకాశం ఉంటుందని అన్నారు. ఇటీవల కాలంలో మహిళలు, పిల్లలను టార్గెట్ చేసుకుని సైబర్ నేరాలు పెరుగుతున్నా యన్నారు. ఇంటర్నెట్‌ను పరిమితికిమించి వాడకూడదని సూచించారు. సైబర్ నేరగాళ్లు రోజుకో రీతిలో ప్రజలను మోసం చేసి, డబ్బులు కాజేస్తున్నారన్నారు. ఆన్‌లైన్ ద్వారా లావాదేవీలు నడిపేవారు కొత్త వ్యక్తుల మాటలను నమ్మరాదని, తెలియని మెసేజ్‌లపై క్లిక్ చేయరాదని తెలిపారు. సైబర్ నేరగాళ్లు మాయ మాటలు చెప్తూ బహుమతులు వచ్చాయని, లాటరీ తగిలిందని, లోన్లు ఇస్తామని , ఇతరత్రా ఆశచూపి ఆన్‌లైన్ ద్వారా డబ్బులకు ఎర వేస్తారని, అటువంటి వ్యక్తులు పంపే మెసేజ్‌లకు స్పందించ రాదని తెలిపారు. టెక్నాలజీ పెరిగే కొద్దీ ప్రతి రోజూ కేటుగాళ్లు కొత్తపుంతలు తొక్కుతూ అమాయకుల నుంచి వేలు, లక్షలు, కోట్లు కాజేస్తున్నారు. ఇటీవల కాలంలో అన్ని ప్రాంతాల్లో డిజిటల్ అరెస్ట్ మోసాలు పెరిగిపోయాయని, ఈ డిజిటల్ అరెస్టు అనేది కూడా ఒక రకమైన సైబర్ మోసమని, ఇందులో కేటుగాళ్లు.. ప్రభుత్వ అధికారుల మాదిరిగా నటిస్తూ బురిడీ కొట్టిస్తారన్నారు. బాధితులను భయాందోళనలకు గురి చేసి అందినకాడికి దోచుకుని ఉడాయిస్తారని అన్నారు. కార్యక్రమంలో ఇన్స్పెక్టర్లు మోహన్ బాబు, కరుణాకర్, బాలకృష్ణ, ఉస్మాన్ షరీఫ్ ప్రిన్సిపాల్ బానోత్ రెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



## మైనారిటీస్ నాయకుడు తాజుద్దీన్ కుటుంబానికి ఎల్లప్పుడూ కొన్నంత అండగా ఉంటాను

**తాజుద్దీన్ సంస్కరణ సభలో మాజీ మంత్రి పువ్వాడ అజయ్**

ప్రభాతవార్త గాంధీ చౌక్ సెప్టెంబర్ 2.



బిఆర్ఎస్ పార్టీ మైనార్టీ సెల్ జిల్లా నాయకుడు తాజుద్దీన్ అకాల మరణం మా అందరిని తీవ్రంగా కలిసి వేసిందని, ఆయనతో నాకు ఎంతో ఆత్మీయ అనుబంధ ఉన్నదని తాజుద్దీన్ సంస్కరణ సభలో ఆవేదన వ్యక్తం చేసిన మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్. తాజుద్దీన్ కుటుంబానికి ఎల్లప్పుడూ తాను, బి ఆర్ఎస్ పార్టీ అండగా ఉంటామని అలాగే తాజుద్దీన్ తన కూతురిని మంచి డెంటిస్ట్ డాక్టర్ గా చూడాలనుకున్నారని, ఆయన కల నెరవేర్చే బాధ్యతను నేను తీసుకుంటున్నానని హామీ ఇచ్చారు. అలాగే అమ్మాయి చదువు పూర్తయ్యే వరకు కుటుంబంపై ఎలాంటి ఒక్క రూపాయి భారం కూడా పడకుండా ఆ బాధ్యతను మేన మామగా మేమే తీసుకుంటున్నానని అజయ్ కుమార్ హామీ ఇచ్చారు. తాగిద్దీన్ అమ్మాయి కి పెళ్లి చేసే రోజున మేనమామ హోదాలో అజయ్ నిలబడతాడని, పదవిలో ఉన్నా లేకపోయినా తాజుద్దీన్ కుటుంబానికి నేను ఎల్లప్పుడూ తోడుగా ఉంటానని హామీ ఇచ్చారు.

## జనసేన అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు

దమ్మపేట రూరల్ సెప్టెంబర్ 2 ప్రభాతవార్త :



జనసేన పార్టీ అధ్యక్షుడు ఆంధ్ర ప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలను మండల కేంద్రంలో జనసేన పార్టీ మండల అధ్యక్షుడు ఎస్.కె రెహమాన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా పవన్ కళ్యాణ్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. అభిమానుల సమక్షంలో కేక్ కట్ చేసి మిఠాయిలు పంచారు. అనంతరం వారు మాట్లాడుతూ పవన్ కళ్యాణ్ ప్రయాణం స్ఫూర్తిదాయకమని, సినీ రంగంలో కోట్లాది అభిమానుల హృదయాలను గెలుచుకున్న వ్యక్తి, ప్రజల కోసం ఏదైనా చేయాలని సంకల్పంతో రాజకీయాల్లో కి అడుగు పెట్టిన నాయకుడు పవన్ కళ్యాణ్ అన్నారు. ఓటమి తర్వాత తిరిగి నిలబడే ధైర్యమే నిజమైన నాయకుడు గొప్పతనాన్ని చూపిస్తుందని రెహమాన్ అన్నారు. పవన్ కళ్యాణ్ స్ఫూర్తితో ప్రజాసేవతో పాటు ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో నల్లగట్ల సత్యంబాబు, దాసరోజు రామారావు, వినోద్, శ్యామ్, సతీష్, పండు, నాగేంద్ర, గోపాల్, జగన్, సాయి, తదితర అభిమానులు పాల్గొన్నారు.

## ఘనంగా పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు

తల్లాడ సెప్టెంబర్ 2: ప్రభాతవార్త




ఆంధ్రప్రదేశ్ ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు తల్లాడ లో ఘనంగా జరుపుకున్నారు ముందుగా జనసేన పవన్ కళ్యాణ్ అభిమానులు బిజెపి నాయకులు ద్విచక్ర వాహనాలు ర్యాలీ నిర్వహించి రింగ్ రోడ్ సెంటర్లో కేక్ కట్ చేసి కార్యకర్త లకు తినిపించారు. డి కళ్యాణ్ పవన్ సంఘసాని హరి పెరిక కిరణ్ పులి రాజేష్ పాల్గొన్నారు.

## అనాధ శవానికి అన్నం అంత్యక్రియలు

ఖమ్మం అర్బన్, సెప్టెంబర్2(ప్రభాత వార్త )



ఖమ్మం జిఆర్పి పోలీస్ స్టేషన్ పరిధిలో ఎర్రుపాలెం రైల్వే స్టేషన్ దగ్గర ఇటీవల నాలుగు రోజుల క్రితం గుర్తుతెలియని 35 సంవత్సరాల మహిళ రైలు నుండి జారిపడి మృతిచెందగా మధిర రైల్వే పోలీస్ ఔట్ పోస్ట్ హెడ్ కానిస్టేబుల్ వేణుగోపాల రెడ్డి, ఆర్పిఎఫ్ సిబ్బంది మృతదేహాన్ని ఖమ్మం ప్రభుత్వ వైద్యశాల మార్చురీకి తరలించి భద్రపరిచారు. ఇప్పటివరకు మృతదేహం కొరకు ఎవరూ రానందున గుర్తు తెలియని మృతదేహంగా భావించిన రైల్వే పోలీస్ వారు మృతదేహాన్ని దహన సంస్కారం చేయమని ఖమ్మం అన్నం ఫౌండేషన్ కి ఇవ్వగా అన్నం ఫౌండేషన్ రైల్వే పోలీస్ సిబ్బంది సమక్షంలో మృతదేహాన్ని బల్లేపల్లి వైకుంఠ గ్రామానికి తరలించి దహన సంస్కారం చేసిన అన్నం ఫౌండేషన్ అన్నం పౌండేషన్ చైర్మన్ అన్నం శ్రీనివాసరావుతో పాటు సిబ్బంది పాల్గొన్నారు.




## సుజ్ఞానపురం గ్రామంలో పోలీసుల కార్డన్ అండ్ సెర్చ్

**అక్రమ గుడుంబా తయారీ కేంద్రాల ధ్వంసం**

**- పత్రాలు లేని వాహనాలు స్వాధీనం**

దుమ్ముగూడెం :ప్రభాతవార్త (సెప్టెంబర్ 2)



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఆదేశాల మేరకు భద్రాచలం డీఎస్పీ అరుణ్ కుమార్ పర్యవేక్షణలో దుమ్ముగూడెం చర్ల పోలీస్ స్టేషన్ల సిబ్బంది సంయుక్తంగా దుమ్ముగూడెం మండలం సుజ్ఞానపురం గ్రామంలో బుధవారం కార్డన్ సెర్చ్ ఆపరేషన్ నిర్వహించారుఈ ఆపరేషన్‌లో గ్రామంలోని పలు ప్రాంతాల్లో విస్తృతంగా తనిఖీలు నిర్వహించగా వివిధ ప్రాంతాల్లో గుర్తించిన అక్రమ గుడుంబా తయారీ కేంద్రాలను ధ్వంసం చేశారు అలాగే సరైన చెల్లుబాటు అయ్యే ధ్రువపత్రాలు లేని వాహనాలను గుర్తించి చట్టపరమైన చర్యల నిమిత్తం స్వాధీనం చేసుకున్నారుఈ సందర్భంగా భద్రాచలం డీఎస్పీ గ్రామస్తులతో మాట్లాడుతూ ఎన్డిపిఎస్ నేరాలు అక్రమ మద్యం గుడుంబా తయారీ విక్రయాలు మరియు సైబర్ నేరాల వల్ల కలిగే నష్టాలు వాటికి సంబంధించిన చట్టపరమైన పరిణామాలపై అవగాహన కల్పించారు ఎవరైనా అనుమానాస్పదంగా లేదా చట్టవిరుద్ధ కార్యకలాపాలకు పాల్పడుతున్నట్లు గుర్తిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని, అక్రమ కార్యకలాపాలకు దూరంగా ఉండాలని గ్రామస్థులకు సూచించారుఅదేవిధంగా గ్రామంలోని యువతకు పోలీస్ ఉద్యోగ నియామక అవకాశాలపై అవగాహన కల్పిస్తూ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో అందిస్తున్న ఉచిత పోలీస్ ఉద్యోగ శిక్షణా కార్యక్రమాన్ని అర్హులైన అభ్యర్థులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు పోలీస్ నియామక పరీక్షలకు ప్రణాళికాబద్ధంగా సిద్ధమై మంచి అవకాశాలను అందిపుచ్చుకోవాలని యువతను ప్రోత్సహించారు. దుమ్ముగూడెం చర్ల సిఐ లు వెంకటప్పయ్య రాజువర్మ ఎస్ఐలు నర్సిరెడ్డి కేశవ శ్యాంప్రసాద్ జగన్మోహన్ వారి పోలీస్ స్టేషన్ల సిబ్బంది పాల్గొన్నారు.

## బి ఆర్ ఎస్ పార్టీ ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ

దుమ్ముగూడెం: ప్రభాతవార్త (సెప్టెంబర్ 2)

కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేయలేదంటూ బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో బుధవారం దుమ్ముగూడెం మండలంలోన బైక్ ర్యాలీ నిర్వహించారుకాంగ్రెస్ ప్రభుత్వం 100 రోజుల్లో అమలు చేస్తామని చెప్పి 1000 రోజులైన 6 గ్యారెంటీ లు 420 హామీలు అమలు చేయలేదని బి ఆర్ ఎస్ పార్టీ దశలవారి ఆందోళనలో భాగంగా మొదటిరోజు దుమ్ముగూడెం మండలం నుండి బారీ మోటార్ సైకిల్ ర్యాలీ నిర్వహిస్తున్నట్లు ఆ పార్టీ నాయకులు తెలిపారు ఈ కార్యక్రమంలో ఆ పార్టీ కన్వీనర్ కో కన్వీనర్ కనితి రాముడు ఎండి జానీ పాషా రావులపల్లి పృథ్వి లంక శివ దామెర్ల శ్రీనివాస్ కామేష్ పలువురు ప్రజాప్రతినిధులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు



# శిరీష మృతిపై సమగ్ర విచారణ జరపాలి

**భద్రాచలం బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో భారీ నిరసన**

భద్రాచలం, సెప్టెంబర్ 2(ప్రభాతవార్త):

హైదరాబాద్‌లో ప్రైవేట్ ఆసుపత్రిలో నర్సుగా పనిచేస్తూ అనుమానాస్పద స్థితిలో మృతి చెందిన ఆదివాసీ మహిళ ఉకే శిరీష మృతిపై సమగ్ర విచారణ జరపాలని భద్రాచలం బార్ అసోసియేషన్ డిమాండ్ చేసింది. శిరీష స్వగ్రామం ములకలపల్లి మండలం చోటీగూడెం గ్రామం. మృతికి గల వాస్తవ కారణాలను వెలికితీసి బాధిత కుటుంబానికి న్యాయం చేయాలని కోరుతూ న్యాయవాదులు శుక్రవారం నిరసన చేపట్టారు. భద్రాచలం జ్యుడిషియల్



మేజిస్ట్రేట్ కోర్టుల మెయిన్ గేటు ఎదుట ఈ కార్యక్రమం నిర్వహించారు. బార్ అసోసియేషన్ అధ్యక్షుడు కొడాలి శ్రీనివాసన్ మాట్లాడుతూ ఎలాంటి రాజకీయ ఒత్తిళ్లకు తలొగ్గకుండా విచారణ జరపాలన్నారు. ఆసుపత్రి యాజమాన్యం నిర్లక్ష్యం తేలితే చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు. నిందితులు ఎంతటివారైనా కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ప్రధాన కార్యదర్శి పూసాల శ్రీనివాసాచారి మాట్లాడుతూ బాధిత కుటుంబానికి తక్షణ న్యాయం చేయాలన్నారు. కేసును వేగవంతం చేసేందుకు ఫాస్ట్‌ట్రాక్ కోర్టు ఏర్పాటు చేయాలని కోరారు. కుటుంబంలో అర్హులైన ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం కల్పించాలని విజ్ఞప్తి చేశారు. బాధిత కుటుంబాన్ని ప్రభుత్వం ఆర్థికంగా ఆదుకోవాలని డిమాండ్ చేశారు. మహిళా ఉద్యోగుల భద్రతకు పటిష్ఠ చర్యలు చేపట్టాలని సీనియర్ న్యాయవాదులు కోరారు. శిరీష కుటుంబానికి న్యాయం జరిగే వరకు పోరాటం కొనసాగిస్తామని స్పష్టం చేశారు. బార్ అసోసియేషన్ ప్రతినిధులు, సీనియర్ న్యాయవాదులు పాల్గొన్నారు. పెద్ద సంఖ్యలో న్యాయవాదులు నిరసనలో పాల్గొని సంఘీభావం తెలిపారు.

# రైతు స్థాయిలో నాణ్యమైన విత్తనోత్పత్తికి ప్రోత్సాహం

**ఫౌండేషన్ సీడ్ వరి పంటలను పరిశీలించిన శాస్త్రవేత్తలు**

బూర్గంపహాడ్, ప్రభాతవార్త:

రైతులకు నాణ్యమైన విత్తనాలను అందుబాటులోకి తీసుకురావడంతో పాటు రైతు స్థాయిలోనే విత్తనోత్పత్తిని ప్రోత్సహించే లక్ష్యంతో ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ స్టేట్ అగ్రికల్చరల్ యూనివర్సిటీ, నాబార్డ్, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం (పీఏసీఎస్) సంయుక్తంగా చేపట్టిన ఫౌండేషన్ సీడ్ విత్తనోత్పత్తి కార్యక్రమం కొనసాగుతోంది. ఈ కార్యక్రమంలో భాగంగా బుధవారం బూర్గంపహాడ్ మండలంలోని నాగినేనిప్రోలు, బూర్గంపహాడ్, సంజీవరెడ్డిపాలెం గ్రామాల్లో రైతులు సాగు చేస్తున్న వరి ఫౌండేషన్ సీడ్ పంటలను కృషి విజ్ఞాన కేంద్రం భద్రాద్రి కొత్తగూడెం సీనియర్ సైంటిస్ట్ అండ్ హెడ్ డాక్టర్ టి. భరత్, పీఏసీఎస్ సీఈఓ బీవీ ప్రసాద్ పరిశీలించారు. వరి పంటల క్షేత్రాలను పరిశీలించిన అధికారులు పంట పరిస్థితి, విత్తనోత్పత్తి విధానం, పంటలో పాటిస్తున్న యాజమాన్య పద్ధతులను రైతులతో చర్చించారు. విత్తనోత్పత్తిలో నాణ్యతా ప్రమాణాలను



పాటించడం, పంటను శాస్త్రీయ పద్ధతుల్లో సాగు చేయడం ద్వారా మంచి నాణ్యత కలిగిన విత్తనాలను ఉత్పత్తి చేయవచ్చని రైతులకు వివరించారు. ఈ సందర్భంగా డాక్టర్ టి. భరత్ మాట్లాడుతూ రైతు స్థాయిలోనే విత్తనోత్పత్తి చేపట్టడం వల్ల ఆయా ప్రాంతాల్లోని రైతులకు నాణ్యమైన విత్తనాలు అందుబాటులోకి వస్తాయని తెలిపారు. స్థానికంగా నాణ్యమైన విత్తనం ఉత్పత్తి కావడం వల్ల రైతులు ఇతర ప్రాంతాల నుంచి విత్తనాల కోసం ఆధారపడాల్సిన అవసరం తగ్గుతుందని పేర్కొన్నారు. విత్తనోత్పత్తిపై రైతులు మరింత అవగాహన పెంచుకుని, శాస్త్రవేత్తలు సూచించే సాంకేతిక పద్ధతులను పాటించాలని సూచించారు. రైతు స్థాయిలో విత్తనోత్పత్తి విస్తరించడం ద్వారా నాణ్యమైన విత్తనాల లభ్యత పెరగడంతో పాటు వ్యవసాయ రంగంలో రైతుల భాగస్వామ్యం మరింత బలోపేతం అవుతుందని ఆయన అన్నారు. విత్తనోత్పత్తిని ఒక ప్రత్యేక వ్యవసాయ కార్యకలాపంగా కాకుండా రైతులకు అదనపు అవకాశాలను కల్పించే కార్యక్రమంగా చూడాలని సూచించారు. ఫౌండేషన్ సీడ్ పంటల పరిశీలన సందర్భంగా రైతులు ఎదుర్కొంటున్న సమస్యలు, సాగులో ఎదురవుతున్న ఇబ్బందులను కూడా అధికారులు తెలుసుకున్నారు. విత్తనోత్పత్తి కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు వ్యవసాయ శాస్త్రవేత్తలు, సహకార సంఘాల అధికారులు రైతులకు అవసరమైన సాంకేతిక సూచనలు, మార్గదర్శకాలను అందించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో రైతులుగాదె వెంకటేశ్వర్ రెడ్డి, మేకల నరసింహారావు, కైపు రోసిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ కదనభేరి

**500 బైకులతో గులాబీ దండు..**

**కాంగ్రెస్ సర్కారుపై సమరశంఖం**

**ఆరు గ్యారెంటీల అమలుపై**

**నిలదీత.. హామీలపై**

**శ్వేతపత్రం ఇవ్వాలని డిమాండ్**

భద్రాచలం, సెప్టెంబరు 2(ప్రభాతవార్త):

కాంగ్రెస్ ప్రభుత్వ ఆరు గ్యారెంటీల అమలుపై బీఆర్ఎస్ చేపట్టిన రాష్ట్రవ్యాప్త ఆందోళనలో భాగంగా భద్రాచలంలో రాజకీయ వేడి రాజుకుంది. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు నియోజకవర్గ కేంద్రంలో బుధవారం భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. సుమారు 500 బైకులతో బీఆర్ఎస్ శ్రేణులు, యువత పట్టణ వీధుల్లో కదం తొక్కడంతో ప్రధాన రహదారులు గులాబీమయంగా మారాయి. కాంగ్రెస్ ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో



విఫలమైందంటూ నాయకులు, కార్యకర్తలు పెద్దఎత్తున నినాదాలు చేశారు. అమలుకాని హామీలు.. ప్రజల్లో ఆగ్రహంఅధికారంలోకి వచ్చిన వంద రోజుల్లో ఆరు గ్యారెంటీలను అమలు చేస్తామని హామీ ఇచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలను మోసం చేసిందని బీఆర్ఎస్ నేతలు ఆరోపించారు. ర్యాలీ అనంతరం నిర్వహించిన మీడియా సమావేశంలో నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ రావులపల్లి రాంప్రసాద్, మాజీ ఇన్‌ఛార్జ్ మానే రామకృష్ణ, సీనియర్ నాయకుడు సునీల్ ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. ఇప్పటివరకు ఎన్ని గ్యారెంటీలు పూర్తిగా అమలు చేశారో ప్రజలకు వివరించేందుకు ప్రభుత్వం శ్వేతపత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. సెప్టెంబరు 2 నుంచి 8 వరకు ఆందోళనలురైతు భరోసా, నిరుద్యోగ భృతి, మహిళలకు మహాలక్ష్మి పథకం, పింఛన్ల పెంపు తదితర హామీల అమలుపై ప్రజలకు వాస్తవాలు వివరించడమే తమ ఉద్యమ లక్ష్యమని నేతలు పేర్కొన్నారు. రాష్ట్రవ్యాప్త కార్యాచరణలో భాగంగా సెప్టెంబరు 2 నుంచి 8 వరకు మండల, గ్రామ స్థాయిల్లో ధర్నాలు, రాస్తారోకోలు, నిరసన దీక్షలు నిర్వహిస్తామని ప్రకటించారు. ఎన్నికల హామీలను అమలు చేసే వరకు బీఆర్ఎస్ ప్రజల తరఫున పోరాటం కొనసాగిస్తుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో వివిధ మండలాల బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులు, మండల అధ్యక్షులు, యువజన, విద్యార్థి విభాగాల నాయకులు, కార్యకర్తలు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

# కాంగ్రెస్ అంటేనే దగా, మోసం

**మాజీ మంత్రి పువ్వాడ**

**అజయ్ కుమార్**

**కేసీఆర్ రావడం పక్కా..**

**రామరాజ్యం కావడం ఖాయం**

**కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజలు**

**కర్రుకాల్చి వాత పెడతారు**

**ఖమ్మం టౌన్, సెప్టెంబర్ 02,ప్రభాత వార్త :**

కాంగ్రెస్ పార్టీ అంటేనే దగా, మోసం అని మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం వెయ్యి రోజుల పాలనలో అన్ని వర్గాల ప్రజలను మోసం చేసిందని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను నిరసిస్తూ ఖమ్మం నగరంలో



నిర్వహించిన నిరసన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే ప్రజలు మోసపోవడం



ఖాయమని బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ముందుగానే హెచ్చరించారని మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ గుర్తుచేశారు. కేసీఆర్ హయాంలో వ్యవసాయాన్ని పండుగ చేయాలనే లక్ష్యంతో అనేక సంస్కరణలు చేపట్టి, రైతుల సంక్షేమం కోసం పలు పథకాలను అమలు చేశారని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతుబంధు పథకాన్ని అరకొరగా అమలు చేస్తోందని, రైతు రుణమాఫీని కూడా సక్రమంగా అమలు చేయలేదని ఆరోపించారు. రాష్ట్రంలో రైతాంగం పరిస్థితి ఆందోళనకరంగా మారిందని, పండించిన పంటలకు గిట్టుబాటు ధర లభించక రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని అన్నారు. విద్యార్థులకు ఫీజు రీయింబర్స్ మెంట్ సక్రమంగా అందక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటు న్నారని తెలిపారు. గురుకుల విద్యార్థులు కూడా అనేక సమస్యలతో అవస్థలు పడుతున్నారని అన్నారు. ఆరు గ్యారంటీలు, 420 హామీలు అంటూ తెలంగాణ ప్రజలను కాంగ్రెస్ పార్టీ మోసం చేసిందని మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ మండిపడ్డారు. మహిళలు, విద్యార్థులు, రైతులు, ఉద్యోగులు, కార్మికులు సహా అన్ని వర్గాలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని విమర్శించారు. ఎన్నికల ముందు అన్ని వర్గాలను నమ్మించి అధికారంలోకి వచ్చిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజలను వంచించారని ఆరోపించారు. బీఆర్ఎస్ ప్రభుత్వం ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేసి కార్మికుల సంక్షేమానికి చర్యలు తీసుకుందని, అయితే కాంగ్రెస్ ప్రభుత్వం ఆర్టీసీ కార్మికుల సమస్యలను పరిష్కరించకుండా వారిని మోసం చేస్తోందని అన్నారు. పరిపాలనలో కాంగ్రెస్ ప్రభుత్వం ఘోరంగా విఫలమైందని విమర్శించారు. కేసీఆర్ తిరిగి రావడం పక్కా.. రామరాజ్యం కావడం ఖాయం అని ధీమా వ్యక్తం చేశారు. రాష్ట్రవ్యాప్తంగా కాంగ్రెస్ నేతలు భూ కబ్జాలు, భూ దోపిడీలకు పాల్పడుతున్నారని మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ ఆరోపించారు. గతంలో ఖమ్మం జిల్లాలో ఒక్క మంత్రిగా ఉన్న సమయంలో జరిగిన అభివృద్ధి పనులను, ప్రస్తుతం ముగ్గురు మంత్రులు ఉన్నప్పటికీ చేయలేని దుస్థితి నెలకొందని విమర్శించారు. సీతారామ ప్రాజెక్టు నిర్మాణంపై కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ రైతులను నష్టపరుస్తోందని ఆరోపించారు. కేసీఆర్ ప్రభుత్వం సీతారామ ప్రాజెక్టు కోసం వేల కోట్ల రూపాయలు ఖర్చు చేసి నిర్మాణాన్ని ముందుకు తీసుకెళ్లిందని, ప్రస్తుత ప్రభుత్వం ప్రాజెక్టు నిర్వహణ, పూర్తి పనులపై తగిన శ్రద్ధ చూపడం లేదని విమర్శించారు. గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం ఖమ్మం జర్నలిస్టుల కోసం మంజూరు చేసిన 23 ఎకరాల భూమిని ఇప్పటికీ జర్నలిస్టులకు కేటాయించలేని దుస్థితిలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉందని అన్నారు. జర్నలిస్టుల సమస్యను పరిష్కరించడంలో ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లి, ప్రజా సమస్యలపై బీఆర్ఎస్ నిరంతరం పోరాటం చేస్తుందని పువ్వాడ అజయ్ కుమార్ స్పష్టం చేశారు. రాబోయే రోజుల్లో ప్రజలే కాంగ్రెస్ ప్రభుత్వానికి తగిన బుద్ధి చెబుతారని, కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజలు కర్రు కాల్చి వాత పెడతారని అన్నారు.




## మత్తు కాదు.. మన భవిష్యత్తే మన బలం

**శ్రీ రక్ష హాస్పిటల్ డాక్టర్ గోంగూర వెంకటేశ్వర్లు**

**ఖమ్మం వైద్య విభాగం,సెక్టెంబర్2(ప్రభాత వార్త )**

మత్తు కాదు.. మన భవిష్యత్తే మన బలం అని శ్రీ రక్ష హిస్పిటల్ డాక్టర్ గోంగూర వెంకటేశ్వర్లు అన్నారు. బుధవారం ఖమ్మం నగరంలోని రిక్క బజార్ ప్రభుత్వ పాఠశాలలో నషాముక్త భారత్ అభియాన్ కార్యక్రమం నిర్వహించారు. ప్రధానోపాధ్యాయులు కట్ట శేఖర్ రావు, శ్రీధర్ బాబు . ఉద్దంటూ సాహెబ్, కోటేశ్వరరావు ,. సైదా రాణి, ఏ వి ఎన్ ఆర్ . శ్రీదేవిమేరీ జీవనజ్యోతి, ప్రసన్న కుమార్, హెడ్మాస్టర్ వి. శాంత ఆధ్వర్యంలో ఈ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన అడ్వకేట్, సీనియర్ లాయర్ బిచ్చల తిరుమలరావు, శ్రీ రక్ష హాస్పిటల్ అధినేత శ్రీ గోంగూర వెంకటేశ్వర్లు పాల్గొని డాక్టర్ (జి.వి) విద్యార్థులకు మత్తు పదార్థాల వల్ల కలిగే అనర్థాలు, ఆరోగ్యంపై పడే ప్రభావం, భవిష్యత్తుపై కలిగే నష్టాల గురించి అవగాహన కల్పించారు."మత్తు కాదు.. మన భవిష్యత్తే మన బలం" అనే సందేశంతో విద్యార్థులు మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని, ఇతరులను కూడా దూరంగా ఉంచాలని సూచించారు. విద్యార్థి దశలోనే మంచి అలవాట్లను అలవర్చుకుని, ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.




# 155 కోట్లతో ఆధునిక మార్కెట్ అభివృద్ధి - రైతులకు అన్ని సౌకర్యాలు

**మార్కెట్ కమిటీ చైర్మన్**

**యరగర్ల హనుమంతరావు**

**ఖమ్మం వ్యవసాయం సెప్టెంబర్ 2: ( ప్రభాతవార్త)**

ఖమ్మం వ్యవసాయ మార్కెట్‌ను ఆధునిక సౌకర్యాలతో అభివృద్ధి చేసేందుకు రాష్ట్ర వ్యవసాయ, సహకార, మార్కెటింగ్ శాఖా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ..155 కోట్లతో చేపట్టిన అభివృద్ధి పనులు రైతులకు ఎంతో ఉపయోగకరంగా నిలవనున్నాయని మార్కెట్ కమిటీ చైర్మన్ యరగర్ల హనుమంతరావు తెలిపారు. గతంలో మార్కెట్‌లో చిన్న,చిన్న షెడ్లు, సరైన డ్రైనేజీ వ్యవస్థ లేకపోవడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారని, ముఖ్యంగా 2017లో భారీగా మిర్చి బస్తాలు రావడంతో మార్కెట్ పరిసర రహదారులపై కూడా బస్తాలను నిల్వ చేయాల్సి న పరిస్థితి ఏర్పడిందని ఆయన గుర్తుచేశారు. భవిష్యత్తులో ఇలాంటి సమస్యలు పునరావృతం కాకుండా 2 లక్షల బస్తాలకు పైగా వచ్చినా రైతులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా నూతన మార్కెట్‌ను రూపకల్పన చేస్తున్నామని తెలిపారు. మార్కెట్ ఆధునికీకరణలో ముఖ్యాంశాలు :..155 కోట్లతో నూతన మార్కెట్ అభివృద్ధిమొత్తం 15 ఎకరాల 20 కుంటల విస్తీర్ణంలో మార్కెట్ నిర్మాణందాదాపు 7 ఆధునిక షెడ్ల నిర్మాణంఒక్కో షెడ్ సుమారు 90 అడుగుల వెడల్పు - 400 అడుగుల పొడవుఏడో షెడ్డులో మెజనైన్ ఫ్లోర్ ఏర్పాటురైతుల కోసం విశ్రాంతి భవనంట్రేడర్లు, ఆడతీ వ్యాపారులు, గుమాస్తాలు, హమాలీలు, దడవాయిల కోసం ప్రత్యేక గదులుషెడ్ల మధ్య 80 అడుగుల



వెడల్పుతో రహదారులు4 మినరల్ వాటర్ ప్లాంట్లుఆధునిక సౌకర్యాలతో 3 టాయిలెట్ బ్లాక్‌లు, మహిళలు, పురుషులకు ప్రత్యేకంగా ఏర్పాటు చేయడం జరిగిందని తెలియజేశారు. వర్షపు నీరు పూర్తిగా బయటకు వెళ్లేలా అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ వ్యవస్థప్రతి షెడ్డులో ఆధునిక ఎల్‌ఈడి లైటింగ్‌భద్రత కోసం 120 అధునాతన సీసీటీవీ కెమెరాలు12 అడుగుల ఎత్తైన ప్రహరీ గో90 వేల లీటర్ల సామర్థ్యంతో ఓహెచ్ఎస్ఆర్ వాటర్ ట్యాంక్2 లక్షల లీటర్ల సామర్థ్యంతో సంప్‌డొమెస్టిక్ అవసరాలతో పాటు ఫైర్ ఫైటింగ్ సిస్టమ్‌మొత్తం 7 షెడ్లకు అగ్నిప్రమాద నివారణ వ్యవస్థ ఏర్పాటు చేయడం జరిగిందని. నాణ్యత విషయంలో రాజీ లేదని, మార్కెట్ నిర్మాణంలో నాణ్యత విషయంలో ఎక్కడా రాజీ పడటం లేదని హనుమంతరావు స్పష్టం చేశారు. నిర్మాణ పనుల నాణ్యతను నిరంతరం పర్యవేక్షి ంచేందుకు నాబార్డ్‌కు చెందిన నాస్కాన్ వంటి కన్సల్టెన్సీ సంస్థను నియమించడంతో పాటు ఏడుగురు ఇంజనీర్ల పర్యవేక్షణలో పనులు జరుగుతున్నా యని తెలిపారు. ఇటీవల సుమారు 6 లక్షల మొక్కజొన్న బస్తాలను నిల్వ చేసిన సందర్భంలో 70-80 టన్నుల సామర్థ్యం కలిగిన భారీ వాహనాలు వచ్చినప్పటికీ రోడ్లకు ఎలాంటి నష్టం జరగలేదని, నిర్మాణ నాణ్యతకు ఇదే నిదర్శనమని పేర్కొన్నారు. మార్కెట్ చుట్టుపక్కల మౌలిక వసతులకు ప్రత్యేక నిధులు, మార్కెట్ చుట్టూ నాలుగు వైపులా సి సి రోడ్ల నిర్మాణానికి ..1,57,20,940, డ్రైనేజీ నిర్మాణానికి ..66,95,058 కేటాయించినట్లు తెలిపారు. అలాగే తూర్పు వైపున ఉన్న పాత ఇనుప విద్యుత్ స్తంభాలను మార్చేందుకు ..25,91,139 మంజూరైనట్లు వెల్లడించారు. అభివృద్ధితో పాటు పేదల సంక్షేమం. మార్కెట్ విస్తరణలో భాగంగా పశ్చిమ వైపు ఉన్న 39 మంది నిరుపేదల గుడిసెలను తొలగించినప్పటికీ, వారికి ప్రత్యామ్నాయ సౌకర్యాలు కల్పించిన తర్వాతే తరలింపు చేపట్టామని తెలిపారు. ఇప్పటికే 26 కుటుంబాలకు అల్లిపురం వద్ద డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లుమిగిలిన 13 కుటుంబాలకు పట్టాలు మంజూరుత్వరలో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు చేతుల మీదుగా పట్టాల పంపిణీ చేశామని, అభివృద్ధితో పాటు సంక్షేమానికి కూడా సమాన ప్రాధాన్యత ఇవ్వాలన్నదే మంత్రి తుమ్మల నాగేశ్వరరావు లక్ష్యమని హనుమంతరావు పేర్కొన్నారు. విమర్శలు చేసే ముందు మార్కెట్‌ను పరిశీలించాలి. మార్కెట్ నిర్మాణంపై విమర్శలు చేస్తున్న వారు ముందుగా మార్కెట్‌ను సందర్శించి, అక్కడ జరుగుతున్న అభివృద్ధి, ఆధునిక సాంకేతికత, నిర్మాణ నాణ్యతను పరిశీలించాలని హనుమంతరావు సూచించారు. ఎవరో చెప్పిన మాటలు విని విమర్శలు చేయడం కాకుండా, స్వయంగా మార్కెట్‌ను సందర్శించి వాస్తవాలను తెలుసుకోవాలి. అభివృద్ధిలో లోపాలు ఉంటే సద్విమర్శలు, సూచనలు చేయండి. వాటిని స్వీకరించి మంత్రి దృష్టికి తీసుకెళ్లేందుకు మేము సిద్ధంగా ఉన్నాం అని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రశంసలు. ఇప్పటికే రాష్ట్రంలోని సుమారు 20-25 మార్కెట్ కమిటీల చైర్మన్లు, పాలకవర్గ సభ్యులు ఖమ్మం మార్కెట్‌ను సందర్శించి, ఇక్కడ కల్పిస్తున్న సౌకర్యాలను ప్రశంసించారని తెలిపారు. ఇతర మార్కెట్లలో కూడా ఇలాంటి ఆధునిక సౌకర్యాలు కల్పించాలని తమ ఎమ్మెల్యేలు, మంత్రుల ద్వారా ప్రభుత్వానికి ప్రతిపాదనలు అందిస్తామని వారు పేర్కొన్నట్లు హనుమంతరావు తెలిపారు. ఖమ్మం జిల్లా రైతులకు ఆధునిక మార్కెట్ సదుపాయాలు అందించాలనే దూరదృష్టితో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఈ మార్కెట్‌ను అభివృద్ధి చేస్తున్నారు. అభివృద్ధిని రాజకీయ కోణంలో చూడకుండా, రైతుల ప్రయోజనాల దృష్టితో స్వాగతించాలి. అందరి సలహాలు, సూచనలను స్వీకరించి మార్కెట్‌ను మరింత అభివృద్ధి చేస్తాం అని మార్కెట్ కమిటీ చైర్మన్ యరగర్ల హనుమంతరావు పేర్కొన్నారు.




# ఉల్వనూరు పాఠశాలలను ఆకస్మికంగా తనిఖీ

**ఐటీడీఏ పీఓ బి.రాహుల్**

**జీపీఎస్ పాఠశాలల్లో విద్యా నాణ్యత పెంపునకు కృషి చేయాలి**

**గిరిజన పాఠశాలల్లో విద్యా ప్రమాణాలపై ఐటీడీఏ పీఓ సమీక్ష**

పాల్వంచ, సెప్టెంబర్ 2, ప్రభాత వార్త: గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నడుస్తున్న జీపీఎస్,ఏయూపీఎస్ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థుల పునాది విద్యను బలోపేతం చేయాలని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి.రాహుల్ ఉపాధ్యాయులకు సూచించారు.బుధవారం పాల్వంచ మండలం ఉల్వనూరు ఏయూపీఎస్,జీపీఎస్ పాఠశాలలను ఆకస్మికంగా తనిఖీ చేసిన ఆయన విద్యార్థుల అభ్యాసాన్ని పరిశీలించారు.విద్యార్థులతో నేరుగా మాట్లాడి ఉద్దీపకం,వారధి వర్క్‌బుక్‌లలోని అంశాలపై ప్రశ్నలు అడిగి వారి ప్రతిభను పరీక్షించారు. పిల్లలు చతుర్వేద ప్రక్రియలు, గుణకారాలు, భాగహారాలు తదితర అంశాలకు సరైన సమాధానాలు చెప్పడంతో ఆయన సంతృప్తి వ్యక్తం చేశారు.ఉద్దీపకం,వారధి వర్క్‌బుక్‌లలోని ప్రతి అంశం ప్రతి విద్యార్థికి పూర్తిగా అర్థమయ్యేలా ఉపాధ్యాయులు బోధించాలని, చదువులో వెనుకబడిన పిల్లలపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని సూచించారు.8,9వ తరగతి విద్యార్థులకు పోటీ పరీక్షలకు



ఉపయోగపడే అంశాలను సులభంగా బోధించి వారిలో ఆత్మ విశ్వాసం పెంపొందించాలని అన్నారు.ప్రతి విద్యార్థి ప్రతిరోజూ పాఠశాలకు హాజరయ్యేలా ఉపాధ్యాయులు తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలని, ప్రభుత్వం నిర్దేశించిన మెనూ ప్రకారం నాణ్యమైన మధ్యాహ్న భోజనం అందించాలని ఆదేశించారు.వర్షాకాలంలో విద్యార్థుల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని, ఏఎన్ఎంలు నిరంతరం ఆరోగ్య పరిస్థితిని పర్యవేక్షించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఏటీడీవో చంద్రమోహన్, ఎస్‌సీఆర్‌పీ హరిలాల్,పీజీ హెచ్ఎం విజయలక్ష్మి, గ్రామ సర్పంచ్ వజ్జా, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## వైఎస్సార్ సేవలు చిరస్మరణీయం

**కొత్వాల శ్రీనివాసరావు**



పాల్వంచ,సెప్టెంబర్ 2, ప్రభాత వార్త: పేద,బడుగు,బలహీన వర్గాల అభ్యున్నతి కోసం జీవితాంతం కృషి చేసిన మహోన్నత నాయకుడు దివంగత మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వై.ఎస్. రాజశేఖర రెడ్డి అని డిసిఎంఎస్ మాజీ చైర్మన్,రాష్ట్ర మార్క్‌ఫెడ్ మాజీ డైరెక్టర్,పాల్వంచ సొసైటీ అధ్యక్షుడు కొత్వాల శ్రీనివాసరావు అన్నారు .వైఎస్సార్ 17వ వర్ధంతి సందర్భంగా బుధవారం పాల్వంచ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో బి.సి.ఎం.రోడ్డులోని పోలీస్ స్టేషన్ ఎదురుగా ఉన్న ఆయన విగ్రహానికి కొత్వాలతో పాటు కాంగ్రెస్ నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా కొత్వాల మాట్లాడుతూ,ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో పేదల సంక్షేమం కోసం వైఎస్సార్ అనేక ప్రజాహిత పథకాలను ప్రవేశపెట్టారని అన్నారు.పేద విద్యార్థులకు ఫీజు రీయింబర్స్‌మెంట్,పేదలకు ఆరోగ్యశ్రీ, రైతుల శ్రేయస్సు కోసం రుణమాఫీ వంటి పథకాల ద్వారా ప్రజల జీవితాల్లో మార్పు తీసుకొచ్చారని కొనియాడారు. కార్పొరేటర్ కాల్వ భాస్కర్‌రావు,యర్రంశెట్టి ముత్తయ్య, కొండం వెంకన్న గౌడ్,పైడిపల్లి మహేష్,సాదం రామకృష్ణారావు, ఎస్.వి.ఆర్.కె. ఆచార్యులు,కొత్తపల్లి సోమయ్య,కాపర్తి వెంకటాచారి, డిష్ నాగేశ్వరరావు,కటుకూరి శేఖర్, కోమ్రాజు విజయ్, వజ్జల రాము,వాలపల్లి రాంబాబు,సందు ప్రభాకర్,పాకాలపాటి రోశయ్య చౌదరి,చెన్నూరు రాము,కొత్తపల్లి రవి,బొందిల బాలు,బూసి శ్రీను, యాటా నాని,కొండూరి లక్ష్మణ్, సాగర్,ధర్మరాజుల రమేష్, సంతోష్, దాసరి యాకయ్య కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ముత్యాల కోటేశ్వరరావుకు కొత్వాల శ్రీనివాసరావు నివాళి

పాల్వంచ,సెప్టెంబర్ 2,ప్రభాత వార్త: పాతపాల్వంచ షిర్డీ సాయిబాబా దేవాలయ ధర్మకర్త, కెటీపీఎస్–4 గ్రేడ్ ఫోర్‌మెన్,327 యూనియన్ నాయకులు ముత్యాల కోటేశ్వరరావు అనారోగ్యంతో బుధవారం ఉదయం కన్నుమూశారు.ఈ సందర్భంగా పాతపాల్వంచలోని ఆయన స్వగృహంలో ఉంచిన భౌతికకాయానికి డిసిఎంఎస్ మాజీ చైర్మన్,మార్క్‌ఫెడ్ మాజీ డైరెక్టర్,పాల్వంచ కో ఆపరేటివ్ సొసైటీ అధ్యక్షులు కొత్వాల శ్రీనివాసరావు,ఆయన సతీమణి కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ 46వ డివిజన్ కార్పొరేటర్ కొత్వాల విమలాదేవి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా కొత్వాల శ్రీనివాసరావు మాట్లాడుతూ,ముత్యాల కోటేశ్వరరావు కార్మిక ఉద్యమాలకు,సామాజిక సేవకు విశేష కృషి చేసిన వ్యక్తి అని కొనియాడారు.ఆయన మృతి పట్ల ప్రగాఢ సానుభూతి, సంతాపం వ్యక్తం చేస్తూ,కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పారు.



## డా. బాబు జగ్జీవన్ రామ్ కాంస్య విగ్రహావిష్కరణకు ఘన ఏర్పాట్లు

**సెప్టెంబర్ 4న పాల్వంచలో మహోత్సవం**

**- ప్రజలు భారీగా పాల్గొనాలని ఆహ్వానం**



పాల్వంచ,సెప్టెంబర్ 2,ప్రభాత వార్త: మాజీ ఉప ప్రధాని డా. బాబు జగ్జీవన్ రామ్ కాంస్య విగ్రహావిష్కరణ మహోత్సవాన్ని సెప్టెంబర్ 4 (శుక్రవారం) సాయంత్రం 4 గంటలకు పాల్వంచ పట్టణంలోని స్థానిక పోలీస్ స్టేషన్ ఎదురుగా ఉన్న బాబు జగ్జీవన్ రామ్ భవన్‌లో ఘనంగా నిర్వహించనున్నట్లు ఆహ్వాన కమిటీ గౌరవాధ్యక్షుడు కాల్వ భాస్కర్ తెలిపారు.స్థానిక ప్రెస్ క్లబ్‌లో గురువారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, ఈ కార్యక్రమానికి మాజీ ఉప ప్రధాని డా.బాబు జగ్జీవన్ రామ్ మనవడు,మాజీ లోక్‌సభ స్పీకర్ మీరా కుమార్ కుమారుడు,ఏఐసీసీ జాతీయ అధికార ప్రతినిధి డా.అన్షుల్ అవిజిత్ ముఖ్య అతిథిగా హాజరవుతారని తెలిపారు.అలాగే తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక విద్యుత్ శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క, పద్మశ్రీ మందకృష్ణ మాదిగ,కొత్తగూడెం ఎమ్మెల్యే, సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావుతో పాటు రాష్ట్ర మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఎంపీలు,మాజీ ప్రజాప్రతినిధులు పాల్గొంటారని పేర్కొన్నారు.కొత్తగూడెం నియోజకవర్గంలోని దళితులు, గిరిజనులు, బీసీలు, మైనార్టీలు, మేధావులు,విద్యార్థులు,ఉద్యమకారులు అధిక సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆహ్వాన కమిటీ తరపున విజ్ఞప్తి చేశారు. ఈ విలేకరుల సమావేశంలో ఆహ్వాన కమిటీ గౌరవాధ్యక్షుడు కొత్తపల్లి సోమయ్య,అధ్యక్షుడు దండోరా శ్రీను,కాల్వ ప్రకాష్,గోర్ల మోహన్‌రావు, రాజేంద్ర కుమార్,బండి లక్ష్మణ్,రమేష్ రాథోడ్, వాసు,మల్ల సుందర్రావు,గజ్జి శ్రీను,మిరియాల వెంకటేశ్వర్లు,అలువాల సందీప్,సిరిపాక అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ కార్పొరేషన్‌లో ప్రజావాణి

**II ఫిర్యాదులు స్వీకరణ**

కొత్తగూడెం టౌన్, ప్రభాతవార్త, సెప్టెంబర్ 2: కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ లో ఈరోజు యథాతథంగా ప్రజావాణి కార్యక్రమం నిర్వహించబడింది. ప్రజల నుండి 11 పిటిషన్లు అందాయి. వాటిని తక్షణమే పరిష్కరించేందుకు చర్యలు చేపడతామని కమిషనర్ తెలిపారు. వివిధ విభాగాల అధికారులు పాల్గొన్నారు.



## డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో ఇద్దరికి రెండు రోజుల జైలు శిక్ష

కొత్తగూడెం టౌన్, ప్రభాతవార్త, సెప్టెంబర్ 2:




కొత్తగూడెం ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలో పోలీసులు నిర్వహించిన డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీల్లో మద్యం సేవించి వాహనాలు నడుపుతూ పట్టుబడిన ఇద్దరికి న్యాయస్థానం రెండు రోజుల జైలు శిక్ష విధిస్తూ తీర్పు వెలువరించింది.డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీల్లో మద్యం సేవించి వాహనం నడుపుతూ పట్టుబడిన జబ్బా సాగర్, జాతోత్ సురేష్ లపై ట్రాఫిక్ పోలీసులు కేసులు నమోదు చేసి న్యాయస్థానంలో హాజరుపరిచారు. ఈ కేసులకు సంబంధించి కొత్తగూడెం 2వ జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ న్యాయమూర్తి రవికుమార్ విచారణ జరిపి ఇద్దరు నిందితులకు రెండు రోజుల సాధారణ జైలు శిక్ష విధిస్తూ తీర్పు వెలువరించారు.ఈ సందర్భంగా ట్రాఫిక్ ఎస్సై ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ మద్యం సేవించి వాహనాలు నడపడం వల్ల రోడ్డు ప్రమాదాలు జరిగి వాహనదారులతో పాటు ఇతరుల ప్రాణాలకు ముప్పు ఏర్పడుతుందని, మద్యం సేవించి వాహనాలు నడిపే వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని, డ్రంక్ అండ్ డ్రైవ్ కు పాల్పడే వారిని ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. ప్రజల భద్రత దృష్ట్యా తనిఖీలను మరింత విస్తృతంగా కొనసాగిస్తామని తెలిపారు.

## పాత్రికేయుడు శేషగిరిరావును పరామర్శించిన జనసేన నాయకుడు డా. గడల శ్రీనివాసరావు

ములకలపల్లి సెప్టెంబర్ 2 ప్రభాతవార్త : ఇటీవల హెర్నియా శస్త్రచికిత్స చేయించుకుని స్వగృహంలో విశ్రాంతి తీసుకుంటున్న ములకలపల్లి గ్రామానికి చెందిన సీనియర్ పాత్రికేయులు అయిత శేషగిరిరావును జనసేన పార్టీ రాష్ట్ర నాయకులు డాక్టర్ గడల శ్రీనివాసరావు బుధవారం పరామర్శించారు. ఈ సందర్భంగా శేషగిరిరావు నివాసానికి వెళ్లిన డాక్టర్ గడల ఆయనను పలకరించి, ఆరోగ్య పరిస్థితిని, యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. జనసేన పార్టీ రాష్ట్ర నాయకులు రాము, మండల పార్టీ అధ్యక్షుడు తాటికొండ ప్రవీణ్, జిల్లా నాయకులు గరిక రాంబాబు, స్థానిక ఉపసర్పంచ్ పువ్వాల లలితారావు, మున్నూరు కాపు సంఘం మండల నాయకులు పువ్వాల మంగపతి, బేతాళ వెంకన్న బాబు, పసుపులేటి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్‌తో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు భేటీ

**రఘునాథపాలెం మండలానికి అదనంగా పీఎం ఏ వై జీ ఇళ్లు మంజూరు చేయాలని విజ్ఞప్తి**

**రఘునాథపాలెం మండలంలోని ఏజెన్సీ ప్రాంతాల్లో డ్రైనేజీ అభివృద్ధికి రూ.110 కోట్లు మంజూరు చేయాలి..**

ఖమ్మం బ్యూరో, ప్రభాతవార్త

ఢిల్లీ పర్యటనలో భాగంగా రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేతజౌళి శాఖల మంత్రి శ్రీ తుమ్మల నాగేశ్వరరావు కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖ సహాయ మంత్రి డా. పెమ్మసాని చంద్రశేఖర్ను బుధవారం కలిశారు. ఖమ్మం జిల్లాలో గ్రామీణ గృహ నిర్మాణం, మౌలిక వసతులకు సంబంధించిన పలు అంశాలను కేంద్ర మంత్రి దృష్టికి తీసుకెళ్లారు.ప్రధానమంత్రి ఆవాస్ యోజన–గ్రామీణ్ కింద రాష్ట్రానికి మంజూరైన ఇళ్లలో తొలి దశలో రఘునాథపాలెం మండలానికి కేవలం 1,300 ఇళ్లు మాత్రమే మంజూరయ్యాయని మంత్రి తుమ్మల తెలిపారు. అయితే మండలంలో దాదాపు 9,000 ఎస్టీ కుటుంబాలు ఉన్నాయని, వీరితో పాటు ఇతర పేద, అర్హులైన కుటుంబాలకు కూడా సొంత ఇళ్ల అవసరం ఉందని వివరించారు.ఈ నేపథ్యంలో రఘునాథపాలెం మండలంలోని వాస్తవ గృహ అవసరాన్ని పరిగణనలోకి తీసుకుని, ఇప్పటికే మంజూరైన ఇళ్లకు అదనంగా 2,000 ఇళ్లు మంజూరు అయ్యేలా చొరవ తీసుకోవాలని మంత్రి తుమ్మల కేంద్ర మంత్రి డా. పెమ్మసాని చంద్రశేఖర్‌ను కోరారు. రఘునాథపాలెం మండలంలోని ఏజెన్సీ ప్రాంతాల్లో డ్రైనేజీ అభివృద్ధికి రూ.110 కోట్లు మంజూరు చేయాలి.... ఖమ్మం జిల్లా రఘునాథపాలెం మండలం లోని ఏజెన్సీ, గిరిజన గ్రామ పంచాయతీల్లో డ్రైనేజీ మౌలిక వసతులు సరిగా లేకపోవడంతో వర్షాకాలంలో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నా రని మంత్రి తుమ్మల కేంద్ర సహాయ మంత్రి దృష్టికి తీసు కెళ్లారు. అనేక గ్రామాల్లో వర్షపు నీరు వెళ్లేందుకు సరైన కాలువలు, డ్రైనేజీ వ్యవస్థలు లేకపోవడంతో నీరు ఇళ్ల పరిసరాల్లో, రోడ్లమీద నిలిచిపోతుందని, దీంతో పారిశుద్ధ్య సమస్య లతో పాటు ప్రజారోగ్య సమస్యలు కూడా తలెత్తుతు న్నాయని వివరించారు. ముఖ్యంగా ఏజెన్సీ ప్రాంతాల్లో భౌగోళిక పరిస్థితులు, కొండలు–వాగులు, అధిక వర్షపాతం కారణంగా డ్రైనేజీ వ్యవస్థల అవసరం



మరింత ఎక్కువగా ఉందని తెలిపారు. ప్రస్తుతం ఉన్న మౌలిక వస తులు గ్రామాల అవసరాలకు సరిపోకపో వడంతో ప్రతి వర్షాకాలంలో ప్రజలు ఇబ్బందులు ఎదు ర్కొంటున్నారని వివరించారు. ఈ సమస్యకు తాత్కాలిక పరిష్కారం కాకుండా శాశ్వత ప్రాతిపదికన డ్రైనేజీ వ్యవ స్థలను అభి వృద్ధి చేసేందుకు ప్రతిపాదనలు సిద్ధం చేసిన ట్లు మంత్రి తెలిపారు. ఈ నేపథ్యంలో భద్రాద్రి కొత్త గూడెం జిల్లా లోని ఏజెన్సీ, గిరిజన గ్రామ పంచాయతీల్లో అవసరమైన డ్రైనేజీ పనులు చేపట్టేందుకు రూ.110 కోట్ల నిధులను కేంద్రం నుంచి మంజూరు చేయాలని మంత్రి తుమ్మల విజ్ఞప్తి చేశారు. కేంద్రం నుంచి నిధులు సమకూరితే ప్రా ధాన్యతా క్రమంలో పనులు చేపట్టి, వర్షపు నీటి నిల్వ, పారిశుద్ధ్య సమస్యలకు శాశ్వత పరిష్కారం చూప డంతో పాటు ఏజెన్సీ ప్రాంత ప్రజలకు మెరుగైన జీవన ప్రమా ణాలు కల్పించవచ్చని కేంద్ర మంత్రికి వివరించారు.

# సీజనల్ వ్యాధుల కట్టడికి ముందస్తు చర్యలు

**దోమల నివారణపై ప్రత్యేక దృష్టి పెట్టాలి**

**ఇంటింటా పరిశుభ్రతపై అవగాహన కల్పించాలి**

**వైద్య సిబ్బంది ప్రత్యేక ప్రణాళికతో పనిచేయాలి**





భద్రాచలం, సెప్టెంబర్ 2(ప్రభాతవార్త)

వర్షాకాలం నేపథ్యంలో ఏజెన్సీ ప్రాంతంలోని గిరిజన గ్రామాల్లో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ముందస్తు జాగ్రత్తలు చేపట్టాలని జిల్లా వైద్యాధికారి డాక్టర్ తుకారం రాథోడ్ అధికారులను ఆదేశించారు. వైరల్ ఫీవర్‌తో పాటు డెంగ్యూ, మలేరియా వ్యాధులు వ్యాప్తి చెందే అవకాశం ఉన్నందున వైద్య సిబ్బంది అప్రమత్తంగా ఉండాలన్నారు. బుధవారం భద్రాచలంలోని ఐటీడీఏ సమావేశ మందిరంలో డివిజన్ స్థాయి మలేరియా అధికారులు, ఎల్‌టీఎస్, ఎంటీఎస్, టెక్నికల్ అసిస్టెంట్లతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఏజెన్సీ ప్రాంతంలోని పీహెచ్‌సీల వైద్య సిబ్బంది, మలేరియా అధికారులు ఇంటింటికీ వెళ్లి పరిశుభ్రత, దోమల నివారణపై ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు.దోమల వ్యాప్తిని అరికట్టేందుకు సమస్యాత్మక గ్రామాల్లో ప్రత్యేక చర్యలు చేపట్టాలని తెలిపారు. తొలి విడతగా ఇంటీరియర్ రెసిడెన్షియల్ స్ప్రే నిర్వహించి, 30 రోజుల అనంతరం రెండో విడతలో అల్ఫా సైపర్‌మిత్రిన్ మందును పిచికారీ చేయాలని ఆదేశించారు. ఇందుకు సంబంధించిన పూర్తి కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేయాలని వైద్యాధికారులకు సూచించారు.అనంతరం ప్రయోగశాల సేవల పనితీరు, రికార్డుల నిర్వహణ, నాణ్యమైన సేవలు, ప్రామాణిక విధానాల అమలుపై సమీక్షించారు. శాఖాపరమైన సూచనల ను సమర్థ వంతంగా అమలు చేయాలని ల్యాబ్ సాంకేతిక నిపుణులకు సూచించారు. కార్యక్రమంలో ఏడీఎంహెచ్‌వో సైదులు, డిప్యూటీ డీఎంహెచ్‌వో శ్రీధర్, మలేరియా సెక్టర్ అధికారి నగేష్, మలేరియా టెక్నికల్ సూపర్వైజర్, ల్యాబ్ టెక్నికల్ సూపర్వైజర్ తదితరులు పాల్గొన్నారు.

# రేపు... ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల్లో రాష్ట్ర రెవెన్యూ మంత్రి పొంగులేటి పర్యటన

ఖమ్మం టౌన్,ప్రభాతవార్త

రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి గురువారం ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల్లో విస్తృతంగా పర్యటిస్తారు. ఈ మేరకు మంత్రి పొంగులేటి క్యాంప్ కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి బుధవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. తొలుత ఉదయం 9:20 గంటలకు కూసుమంచి మండలం ఈశ్వర మాదారం నుంచి పర్యటన ప్రారంభమవుతుంది. ఆ తర్వాత పాలేరులో వేణుగోపాల స్వామి బ్రహ్మోత్సవాలకు హాజరవుతారు. ఉదయం 10:10 గంటలకు కేశవాపురంలో గ్రామ పంచాయతీ కార్యాలయ భవన నిర్మాణానికి, ఉదయం 11 గంటలకు ఏదులాపురం మున్సిపాలిటీ టీఎన్జీవోస్ కాలనీ (22వ వార్డు)లో గిరిజన బాలుర పోస్ట్ మెట్రిక్ హాస్టల్ నిర్మాణానికి శంకుస్థాపన చేస్తారు.పిఎస్ఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉచిత కోచింగ్ క్యాంప్ ప్రారంభోత్సవంఉదయం 11:30 గంటలకు ఖమ్మం నగరంలోని బైపాస్ రోడ్డులో గల రామకృష్ణ ఫంక్షన్ హాల్ లో పీఎస్ఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో రైట్ ఛాయిస్ అకాడమీ ఏర్పాటు చేసిన ఎస్సై, కానిస్టేబుల్ నియామక పరీక్షల ఉచిత కోచింగ్ క్యాంప్ ను ప్రారంభిస్తారు. ఆ తర్వాత.. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని సుజాతనగర్, ఇదే మండలంలోని కొత్త అంజనాపురం, కొత్తగూడెం కార్పొరేషన్ లో పలు ప్రైవేట్ కార్యక్రమాలకు హాజరవుతారు. మధ్యాహ్నం 3 గంటలకు కలెక్టరేట్ లో సమీపాల్వంచలోని కలెక్టరేట్ లో భూ రీ సర్వే, ఇందిరమ్మ పథకం, రెవెన్యూ, అటవీ భూముల అంశాలపై జిల్లా స్థాయి సమీక్ష సమావేశానికి హాజరవుతారు. సాయంత్రం 6:20 గంటల నుంచి ములకలపల్లి, బూర్గంపాడు మండలాల్లో పర్యటిస్తారు.

# పోటీ ప్రపంచంలో గెలుపే లక్ష్యం

**'వారధి'తో విజయానికి బాటలు!**

**గిరిజన విద్యార్థుల భవిష్యత్తుకు కొత్త దిశ.. ఐటీడీఏ పీఓ బి. రాహుల్**

**వారంలో మూడు రోజులు ప్రత్యేక తరగతులు.. ఉపాధ్యాయులకు శిక్షణ**

భద్రాచలం, సెప్టెంబర్ 2(ప్రభాతవార్త)

గిరిజన విద్యార్థులు పోటీ ప్రపంచంలో రాణించి ఉన్నత భవిష్యత్తును నిర్మించుకోవాలనే లక్ష్యంతో ఐటీడీఏ ఆధ్వర్యంలో రూపొందించిన 'వారధి' పుస్తకం కీలక పాత్ర పోషిస్తుందని ప్రాజెక్ట్ అధికారి బి. రాహుల్ అన్నారు. బుధవారం భద్రాచలంలోని బీఈడీ కళాశాలలో ఇంగ్లీష్, గణితం ఉపాధ్యాయులకు నిర్వహించిన ఒకరోజు శిక్షణ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు.పదో తరగతి అనంతరం పాలిటెక్నిక్, గురుకులం, ఆర్మీ, పోలీస్, ఆర్ఆర్బీ తదితర పోటీ పరీక్షల్లో గిరిజన విద్యార్థులు విజయం సాధించేలా ఇంగ్లీష్, రీజనింగ్, లాజికల్, అర్థమెటిక్ అంశాలతో వారధి పుస్తకాన్ని రూపొందించినట్లు తెలిపారు. విద్యార్థుల పరీక్షా సామర్థ్యాన్ని పెంచేందుకు ఓఎంఆర్ షీట్ తరహా ప్రాక్టికల్ టెస్టులను కూడా అందుబాటులో ఉంచినట్లు చెప్పారు.ఐటీడీఏ పరిధిలోని గిరిజన సంక్షేమ పాఠశాలల్లో విద్యార్థులకు వారంలో మూడు రోజులు వారధి పుస్తకంపై ప్రత్యేక తరగతులు నిర్వహించాలని సూచించారు. వచ్చే సోమవారం నుంచే తరగతులు ప్రారంభించాలని హెచ్ఎంలు, సబ్జెక్ట్ టీచర్లను ఆదేశించారు.అనంతరం వారధి పుస్తకాన్ని ఆవిష్కరించి, పుస్తక రూపకల్పనలో కృషి చేసిన వారిని ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో డీడీ ట్రైబల్ వెల్ఫేర్ అధికారి చందన, ఈఈ మధుకర్, ఇతర అధికారులు, వివిధ పాఠశాలల హెచ్ఎంలు, ఇంగ్లీష్, గణితం ఉపాధ్యాయులు పాల్గొన్నారు.





# జాతరలా మారిన బోనాల వేడుకలు

**బోనమెత్తిన ఎమ్మెల్యే రాందాస్**

**భక్తిశ్రద్ధలతో శ్రావణ మాస బోనాల ఉత్సవం**

కారేపల్లి సెప్టెంబర్ 2 ప్రభాతవార్త

ముత్యాలమ్మ తల్లికి భక్తులు బోనమెత్తారు.. మహిళలమంగళహారతులతో సింగరేణి పంచాయతీ భక్తిభావంతో మార్మోగింది. మండల కేంద్రమైన సింగరేణి పంచాయతీలో నిర్వహించినముత్యాలమ్మ తల్లి బోనాల ఉత్సవాలు బుధవారం వైభవంగా జరిగాయి సింగరేణి గ్రామ సర్పంచ్ వీర ప్రతాప్ ఆధ్వర్యంలో.పంచాయతీ మహిళలు సంప్రదాయబద్ధంగా బోనాలు ఎత్తుకుని అమ్మవారికి సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. బోనాల సందర్భంగా మహిళలు ప్రత్యేకంగా అలంకరించుకుని, బోనాలను నెత్తిన పెట్టుకుని ముత్యాలమ్మ ఆలయానికి చేరుకున్నారు.అమ్మవారికి బోనం సమర్పించడం ద్వారా గ్రామానికి సుఖసంతోషాలు, పాడిపంటలు సమృద్ధిగా ఉండాలని, ప్రజలు ఆయురారోగ్యాలతో చల్లగా ఉండాలని భక్తులు కోరుకున్నారు.దీంతో ఆలయ పరిసరాలు భక్తులతోకిటకిటలాడాయి. ఈ సందర్భంగావైరా ఎమ్మెల్యే రాందాస్‌నాయక్ బోనాల వేడుకల్లో పాల్గొని బోనమెత్తి మహిళలతో కలిసి ముత్యాలమ్మ తల్లిని దర్శించుకున్నారు. అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు.ప్రజలను చల్లగా చూడు తల్లి' ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాందాస్‌నాయక్ మాట్లాడుతూ.. ముత్యాలమ్మతల్లి ఆశీస్సులతో



నియోజకవర్గ ప్రజలు సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. గ్రామ ప్రజల విశ్వాసానికి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బోనాల పండుగను భక్తిశ్రద్ధలతో నిర్వహించడం



అభినందనీయమన్నారు. తరతరాలుగా వస్తున్న ఇలాంటి ఆధ్యాత్మిక, సాంస్కృతిక సంప్రదాయాలను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు.ముత్యాలమ్మ తల్లి కరుణాకటాక్షాలతో గ్రామ ప్రజలను చల్లగా చూడాలని, పాడిపంటలు సమృద్ధిగా పండాలని, ప్రతి కుటుంబంలో సుఖశాంతులు వెల్లివిరియాలని ఎమ్మెల్యే ఆకాంక్షించారు. మహిళలు సంప్రదాయబద్ధంగా బోనాలు సమర్పించడం, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొనడంతోసింగరేణి ముత్యాలమ్మ బోనాల వేడుకలు ఆధ్యాత్మిక శోభను సంతరించుకున్నాయి.ఈ కార్యక్రమంలో బోనాల ఉత్సవ కమిటీ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు తోటకూరి రాంబాబు, సర్పంచుల సంఘం అధ్యక్షుడు భూక్య రంజిత్ కుమార్, సర్పంచులు భానోత్ హిరాలాల్, రాందాస్, దండు ప్రవీణ్, మత్రు నాయక్, పొడుగు పెంటయ్య, బాలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇమ్మడి తిరుపతిరావు, నాయకులు అడ్డగోడ ఐలయ్య,సురేందర్ మానియార్, మల్లెల నాగేశ్వరరావు,గుగులోత్ భీముడు,గాంధీ, హర్షనాయక్,పోల గాని శ్రీనివాస్,ఆదెర్ల రాములు,ఎండీ హానీఫ్, ఎండి యాకుబ్ అలీ,ధరావత్ వినోద్, రెడ్డెబోయిన జగ్గయ్య, తొగర శ్రీను,సంగు నాగయ్య పాల్గొన్నారు.

# అంచనాలను" మించి.. ఎమ్మెల్యే "కోరం" కీర్తి ప్రతిష్టలు





**ఇల్లందు చరిత్రలో ఎమ్మెల్యేగా అరుదైన గౌరవం**

**సేవ, అభివృద్ధి, పార్టీ విధేయతకు దక్కిన గుర్తింపుగా ప్రజల హర్షం**

**తెలంగాణ రాష్ట్ర అంచనాల కమిటీ చైర్మన్‌గా కోరం కనకయ్య బాధ్యతల స్వీకరణ**

**బాధ్యత మరింత పెరిగింది కోరం కనకయ్య**

ఇల్లందు, సెప్టెంబర్ 02, ప్రభాతవార్త

ఇల్లందు నియోజకవర్గ ఎమ్మెల్యే కోరం కనకయ్యకు మరో అరుదైన గౌరవం దక్కింది. తెలంగాణ రాష్ట్ర అంచనాల కమిటీ చైర్మన్‌గా ప్రభుత్వం ఆయనకు బాధ్యతలు అప్పగించడంతో ఇల్లందు నియోజకవర్గ రాజకీయ చరిత్రలో కొత్త అధ్యాయం ఆవిష్కృతమైంది. ఇప్పటివరకు ఇల్లందు నుంచి ఎమ్మెల్యేలుగా ప్రాతినిధ్యం వహించిన పలువురికి దక్కని స్థాయిలో కీలకమైన పదవి కోరం కనకయ్యకు దక్కడం పట్ల నియోజకవర్గ ప్రజలు, కాంగ్రెస్ శ్రేణులు హర్షం వ్యక్తం చేస్తున్నాయి.

**ప్రజా సేవకు గుర్తింపుగా కీలక బాధ్యత**

గిరిజన ప్రాంత అభివృద్ధి, పేద ప్రజల సంక్షేమం, నియోజకవర్గ సమస్యల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి సారిస్తూ కోరం కనకయ్య ప్రజల మధ్య ఉంటున్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ చేరేలా కృషి చేస్తున్నారు. ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా అర్హులైన పేదలకు ఇళ్లు మంజూరు చేయించడంతో పాటు, అనారోగ్యంతో వైద్య చికిత్సలు పొందుతున్న వారికి ముఖ్య మంత్రి సహాయ నిధి ద్వారా ఆర్థిక సహాయంఅందేలా చర్యలు తీసుకుం టున్నారు





**"అన్నా అంటే నేనున్నా" అంటూ ప్రజల సమస్యలకు అండగా..**

ప్రజల కష్టాలను తన కష్టాలుగా భావిస్తూ ఎప్ప టికప్పుడు అందుబాటులో ఉంటూ సమస్యల పరి ష్కారా నికి కృషి చేస్తున్నారని ప్రజలు పేర్కొం టున్నారు. "అన్నా అంటే నేనున్నా" అనే నమ్మ కాన్ని ప్రజల్లో కల్పిస్తూ, గిరిజన ప్రాంతాల్లో మౌలిక వసతుల కల్పన, అభివృద్ధి కార్యక్రమాలకు ప్రాధాన్యత ఇస్తున్నారని కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు చెబుతున్నారు.

**అంచనాల కమిటీ చైర్మన్‌గా మరింత బాధ్యత**

తాజాగా తెలంగాణ రాష్ట్ర అంచనాల కమిటీ చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించడంతో కోరం కనకయ్యపై మరింత బాధ్యత పెరిగింది. ప్రజా సంక్షేమం, ప్రభుత్వ కార్యక్రమాల అమలు, అభివృద్ధి అంశాలపై మరింత బాధ్యతాయుతంగా వ్యవహరించే అవకాశం ఈ పదవి ద్వారా లభించనుంది. గిరిజన ప్రాంతాల సమస్యలను రాష్ట్ర స్థాయిలో మరింత బలంగా వినిపించేందుకు ఈ పదవి దోహదపడుతుందని నియోజకవర్గ ప్రజలు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

**నిరాడంబరత.. నిగర్వితనమే బలం**

నిరాడంబరంగా, నిగర్విగా ఉంటూ ప్రజలతో మమేకమయ్యే కోరం కనకయ్యకు ఈ పదవి దక్కడం ఆయన సేవలకు లభించిన గుర్తింపుగా పలు వురు అభివర్ణిస్తున్నారు. ఎమ్మెల్యేగా ప్రజల విశ్వా సాన్ని చూర గొంటూ, పార్టీ పట్ల విధేయతతో పని చేస్తున్న ఆయనకు ప్రభు త్వం కీలక బాధ్యత అప్పగించడం సముచిత గౌర వమని కాంగ్రెస్ శ్రేణులు పేర్కొంటున్నారూ. మరి న్ని ఉన్నత పదవు లు రావాలి అంచనాలకు మించిన స్థాయిలో ఎదుగుతున్న ఎమ్మెల్యే కోరం కనకయ్య భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులు చేపట్టి ఇల్లందు నియోజకవర్గంతో పాటు గిరిజన ప్రాంతాల అభివృద్ధికి తనదైన ముద్ర వేయాలని ప్రజలు ఆకాంక్షిస్తున్నారు. అంచనాల కమిటీ చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించిన కోరం కనకయ్యకు ఇల్లందు నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, అభిమానులు అభినందనలు తెలిపారు.

# వైఎస్సార్ సంక్షేమ పాలన చిరస్మరణీయం

**వర్ధంతి సందర్భంగా ఘన నివాళులు అర్పించిన రాపర్తి శరతు కాంగ్రెస్ నాయకులు**

ఖమ్మం టౌన్ ,ప్రభాతవార్త,సెప్టెంబర్ 02

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, దివంగత కాంగ్రెస్ నేత డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి సందర్భంగా బుధవారం ఖమ్మం నగరంలోని మాజీ కార్పొరేటర్ రాపర్తి శర తు కుమార్ కార్యాలయంలో వైఎస్సార్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. సీనియర్ కాంగ్రెస్ నాయకులు శెట్టి రంగారావు అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా శెట్టి రంగారావు, మాజీ కార్పొరేటర్ రాపర్తి శరత్ కుమార్ మాట్లాడుతూ డాక్టర్ వైఎస్సార్ ముఖ్యమంత్రిగా ఉన్న కాలంలో ప్రజా సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యత ఇచ్చారని గుర్తు చేశారు. ముఖ్యంగా రైతులు, పేదలు, బడుగు బలహీన వర్గాలు, మహిళలు, విద్యార్థులు, అనారోగ్యంతో బాధపడుతున్న పేద కుటుంబాలకు అండగా నిలిచే అనేక సంక్షేమ కార్యక్రమాలను ఆయన ప్రభుత్వం అమలు చేసిందన్నారు. రైతులకు ఉచిత విద్యుత్ అందించడం వైఎస్సార్ పాలనలో తీసుకున్న కీలక నిర్ణయాల్లో ఒకటని నాయకులు పేర్కొన్నారు. వ్యవసాయ రంగానికి ఉచిత విద్యుత్ అందించడం ద్వారా రైతులపై ఆర్థిక భారాన్ని తగ్గించడంతో పాటు



వ్యవసాయాన్ని ప్రోత్సహించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుందని తెలిపారు.రైతుల సమస్యలను అర్థం చేసుకుని వ్యవసాయ రుణాల మాఫీకి చర్యలు చేపట్టారని, రైతులకు ఆర్థిక భరోసా కల్పించారని గుర్తుచేశారు. అదే విధంగా జలయజ్ఞం ద్వారా పెద్ద ఎత్తున సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణానికి శ్రీకారం చుట్టి, వ్యవసాయానికి సాగునీరు అందించాలనే లక్ష్యంతో పనిచేశారని తెలిపారు.పేద ప్రజలకు ఖరీదైన వైద్యం అందుబాటులోకి తీసుకురావడంలో ఆరోగ్యశ్రీ పథకం కీలకంగా నిలిచిందన్నారు. ఆర్థిక స్థోమత లేని పేద కుటుంబాలు కూడా తీవ్రమైన వ్యాధులకు పెద్ద ఆసుపత్రుల్లో చికిత్స పొందే అవకాశం ఈ పథకం ద్వారా లభించిందని పేర్కొన్నారు.గ్రామీణ ప్రాంతాల నుంచి అత్యవసర పరిస్థితుల్లో రోగులను వేగంగా ఆసుపత్రులకు తరలించేందుకు 108 అత్యవసర అంబులెన్స్ సేవలు, ప్రజలకు ప్రాథమిక వైద్య సేవలను అందించేందుకు 104 ఆరోగ్య సేవలు అందుబాటులోకి తీసుకురావడం వైఎస్సార్ పాలనలో ప్రజలకు ఎంతో ఉపయోగపడిందన్నారు. పేద కుటుంబాలకు పక్కా ఇళ్లు నిర్మించి ఇవ్వడంతో పాటు మహిళా సంఘాలకు ఆర్థికంగా అండగా నిలిచే విధంగా పావలా వడ్డీ రుణాల కార్యక్రమాలను ప్రోత్సహించారని తెలిపారు.పేద, మధ్యతరగతి కుటుంబాలకు చెందిన విద్యార్థులు ఉన్నత విద్యను అభ్యసించేందుకు ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకం ఎంతో ఉపయోగపడిందన్నారు. ఆర్థిక ఇబ్బందుల కారణంగా ప్రతిభావంతులైన విద్యార్థులు ఉన్నత విద్యకు దూరం కాకుండా వైఎస్సార్ ప్రభుత్వం చర్యలు తీసుకుందని తెలిపారు.పేదల సంక్షేమమే లక్ష్యంగా వైఎస్సార్ పాలవైఎస్సార్ పాలనలో ప్రవేశపెట్టిన అనేక సంక్షేమ కార్యక్రమాలు నేటికీ ప్రజల మనసుల్లో చెరగని ముద్ర వేశాయని నాయకులు అన్నారు. రైతులు, పేదలు, మహిళలు, విద్యార్థులు, బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి ఆయన చేసిన కృషి చిరస్మరణీయమని పేర్కొన్నారు. వైఎస్సార్ ఆశయాలను కొనసాగిస్తూ కాంగ్రెస్ పార్టీ ప్రజల సంక్షేమం కోసం నిరంతరం పనిచేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ఫజల్, వెంకట్రావు, 50వ డివిజన్ కాంగ్రెస్ నాయకులు హుస్సేన్, కిరణ్, వంశీ, నాగేశ్వరరావు, వెంకన్న తదితరులు పాల్గొని వైఎస్సార్‌కు ఘన నివాళులు అర్పించారు.

# విద్యుత్ ఉద్యోగులు అంకితభావంతో పని చేయాలి

**మనుగూర, ప్రభాతవార్త, సెప్టెంబర్ 02:**
భద్రాద్రి థర్మల్ పవర్ స్టేషన్ (బీటీపీఎస్ )లో పనిచేస్తున్న విద్యుత్ ఉద్యోగులు అంకితభావంతో పనిచేయాలని చీఫ్ ఇంజనీర్ బిచ్చన్న అన్నారు. ఈ నెల 01న బీటీపీఎస్ ఉద్యోగులకు గత ఐదు సంవత్సరాలుగా పెండింగ్ లో ఉన్న కోల్, డస్ట్ అలవెన్స్ లను మంజూరు చేశారు. ఈ సందర్భంగా బీటీపీఎస్ లో తెలంగాణ స్టేట్ పవర్ ఎంప్లాయిస్ యూనియన్ 1535 ఆధ్వర్యంలో బిచ్చన్నను బుధవారం ఘనంగా సన్మానించారు. అనంతరం యూనియన్ సభ్యులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ.. ఉద్యోగులు వృత్తిపరమైన నైపుణ్యాన్ని పెంపొందించుకుంటూ అధిక విద్యుత్పత్తికి కృషి చేయాలని పేర్కొన్నారు. సంస్థ భవిష్యత్తుతో పాటు ఉద్యోగుల సంక్షేమానికి ప్రాధాన్యత ఇస్తున్నామని చెప్పారు. యూనియన్ బీటీపీఎస్ రీజినల్ అధ్యక్షుడు వి. ప్రసాద్ మాట్లాడుతూ.. కర్మాగారంలోని హౌస్ కీపర్లు, ఆఫీస్ సబార్డినేట్ లను జేపీఏలుగా కన్వర్షన్ చేసే ప్రక్రియను ప్రారంభించినందుకు సీఈకి కృతజ్ఞతలు తెలిపారు.



ఈ కార్యక్రమంలో యూనియన్ బీటీపీఎస్ రీజినల్ ప్రధాన కార్యదర్శి ఆర్. రామచందర్, వర్కింగ్ ప్రెసిడెంట్ ఎం. రాజమనోహర్, ముత్యాలరావు, ఉపాధ్యక్షులు జాన్ రెడ్డి, వీరబాబు, రత్నాకర్, పుల్లారావు, ఆనందరావు, సత్యనారాయణ, ఎం. రవికుమార్, రమణ, పెనుగొండ రమేష్, మహిళా నాయకురాలు సునీత, ఆఫీస్ సబర్డినేట్లు సలీం, రాము, కళ్యాణి తదితరులు పాల్గొన్నారు




## మణుగూరులో ఘనంగా వైఎస్సార్ వర్ధంతి



**మణుగూరు, ప్రభాతవార్త సెప్టెంబర్ 02:**
మాజీ ముఖ్యమంత్రి, దివంగత డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి వర్ధంతి సందర్భంగా బుధవారం మణుగూరులోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు వైఎస్సార్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పేదలు, రైతులు, విద్యార్థులు, మహిళలు, బడుగు బలహీన వర్గాల సంక్షేమానికి వైఎస్సార్ చేసిన సేవలు చిరస్మరణీయమని కొనియాడారు. ఆరోగ్యశ్రీ ద్వారా ఉచిత వైద్యం, ఫీజు రీయింబర్స్ మెంట్, ఉచిత విద్యుత్, జలయజ్ఞం, 108 అత్యవసర సేవలు, ఇందిరమ్మ ఇళ్లు, పావలా వడ్డీ వంటి అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి వైఎస్సార్ పాలనకు ప్రత్యేక గుర్తింపు తెచ్చారని ఆయన తెలిపారు. ఆయన ఆశయాలను స్ఫూర్తిగా తీసుకుని ప్రజా సంక్షేమం, అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేయడమే వైఎస్సార్‌కు అందించే నిజమైన నివాళి అని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## పినపాక ఎమ్మెల్యే పాయంను కలిసిన మైనార్టీ నాయకులు



**మణుగూరు, ప్రభాతవార్త, సెప్టెంబర్ 02:**
పినపాక నియోజకవర్గంలో ప్రజా సేవకు పెద్దపీట వేస్తూ, ప్రజల సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తున్న పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు1000 రోజుల ప్రజా పాలన పూర్తి చేసుకున్న సందర్భంగా ముస్లిం మైనార్టీ నాయకులు బుధవారం మణుగూరులోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ముస్లిం మైనార్టీ మండల అధ్యక్షుడు ఎం.డి. రహీం పాషా నాయకత్వంలో మైనార్టీ నాయకులు గౌస్ పాషా, షేక్ సలీం, లియకత్, ఎం.డి. మజీద్, చందా హుస్సేన్, ఎం.డి. రషీద్ ఎమ్మెల్యేపాయం ను కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.

## ఘనంగా వై ఎస్ రాజశేఖరరెడ్డి వర్ధంతి వేడుకలు

**.పినపాక, ప్రభాత వార్త, సెప్టెంబర్ 02.**



ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వై ఎస్ రాజశేఖరరెడ్డి వర్ధంతి వేడుకలను మండల వ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు అభిమానుల ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. ఏడూళ్ల బయ్యారం క్రాస్ రోడ్డులో డా వై ఎస్ ఆర్ వర్ధంతి వేడుకలను ఘనంగా జరిగాయి. కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షుడు పేరం వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో జరిగిన వర్ధంతి వేడుకల్లో నాటి దివంగత నేత వైఎస్సార్ చేసిన అభివృద్ధి పేద ప్రజలు పక్షాన చేసిన కృషిని గుర్తు చేసుకుంటూ, ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. . ఈ సందర్భంగా బోడ రమేష్ మాట్లాడుతూ పేదవాడి కన్నీటిని తుడవడమే నిజమైన ప్రజా సేవ ప్రజల సంక్షేమమే ప్రభుత్వానికి అసలైన బాద్యత అనే ఆలోచనతో పరిపాలన సాగించిన మహానేత వైఎస్సార్ అని అన్నారు. రైతుల కోసం ఉచిత విద్యుత్, పేదలకు మెరుగైన వైద్యం అందించేందుకు ఆరోగ్యశ్రీ, పేద విద్యార్థుల ఉన్నత విద్యకు ఫీజు రీయింబర్స్ మెంట్, అత్యవసర వైద్య సేవలకు 108,104 వంటి అనేక చారిత్రాత్మక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేసి కోట్లాది కుటుంబాలకు వైఎస్సార్ భరోసాగా నిలిచారని గుర్తుచేశారు. వైఎస్సార్ ఒక ముఖ్యమంత్రి మాత్రమే కాదు పేదల గుండెల్లో చిరస్థాయి స్థానం సంపాదించిన మహానేత అని ఆయన పాలనలో సంక్షేమం ఒక పథకం కాదు ప్రతి పేద కుటుంబానికి ఒక భరోసా అని బోడ రమేష్ అన్నారు. వైఎస్సార్ ప్రజల మధ్య నడిచిన నాయకుడని, పాదయాత్రతో ప్రజల కష్టాలను స్వయంగా తెలుసుకుని, అధికారంలోకి వచ్చిన తర్వాత వాటికి పరిష్కారాలు చూపిన ప్రజా నాయకుడన్నారు.

## మణుగూరులో భూముల రీసర్వే



**మణుగూరు, ప్రభాతవార్త, సెప్టెంబర్ 02:**
తెలంగాణ ప్రభుత్వం ఆధునిక సాంకేతికతతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భూముల రీసర్వే పైలట్ ప్రాజెక్ట్‌కు మణుగూరు మండలంలోని నాలుగు గ్రామాలు ఎంపికైనట్లు తహసీల్దార్ అద్దంకి నరేష్ బుధవారం తెలిపారు. నిజాం పాలన 19201940తర్వాత దాదాపు 90 ఏళ్లకు ఈ సర్వే జరుగుతోందన్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని మణుగూరు మండలానికి సంబంధించి అన్నారం, అనంతారం, చిన్నరావిగూడెం, మల్లారం గ్రామాలను ఈ ప్రాజెక్ట్ కింద ఎంపిక చేసినట్లు, ఈ గ్రామాలలో పారదర్శకంగా రీసర్వే పూర్తి చేసి, రైతులకు భూధార్ కార్డులను అందజేస్తామని ఆయన తెలిపారు. ఈ విషయమై ఇప్పటికే గ్రామసభల ద్వారా రైతులకు అవగాహన కల్పించామన్నారు. ఈ రీసర్వే వల్ల ప్రతి భూకమతానికి డిజిటల్ గుర్తింపు లభించడమే కాకుండా, సరిహద్దు వివాదాలకు శాశ్వత పరిష్కారం దొరికి రైతులకు భూములపై పూర్తిస్థాయి హక్కులు, భద్రత చేకూరుతాయని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో రెవిన్యూ సిబ్బంది, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## క్రీడా పోటీల ఏర్పాట్లపై సమావేశం

.ఎంఈఓ కొమరం నాగయ్య



**.పినపాక, ప్రభాత వార్త, సెప్టెంబర్ 02**
.మండల స్థాయి పాఠశాలల క్రీడా పోటీల నిర్వహణపై ఏడూళ్లబయ్యారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. మండల విద్యాశాఖాధికారి కొమరం నాగయ్య ఆధ్వర్యంలో మండల పరిధిలోని అన్ని యాజమాన్య పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, వ్యాయామ ఉపాధ్యాయులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సెప్టెంబర్ 17 నుంచి జానంపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మండల స్థాయి క్రీడా పోటీలు నిర్వహించనున్నట్లు తెలిపారు. అండర్14, అండర్17 బాలబాలికల విభాగాల్లో కబడ్డీ, ఖోఖో, వాలీబాల్, అథ్లెటిక్స్ అంశాల్లో పోటీలు నిర్వహించనున్నారు. విద్యార్థులు క్రీడా పోటీల్లో ప్రతిభ కనబరిచి ఉన్నత స్థాయికి ఎదగాలని అధికారులు ఆకాంక్షించారు. సమావేశంలో పినపాక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రామిరెడ్డి, వ్యాయామ ఉపాధ్యాయులు వీరన్న, రాములమ్మ, వరలక్ష్మి, విజయలక్ష్మి, లక్ష్మి, సత్యనారాయణ, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## మణుగూరు ఏరియా ఆసుపత్రికి ఫ్రిజ్, ఫర్నిచర్ వితరణ

**మణుగూరు, ప్రభాతవార్త , సెప్టెంబర్ 02:**



మణుగూరు ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి సిద్ధార్థ నర్సింగ్ కళాశాల యాజమాన్యం రూ.20,000 విలువైన రిఫ్రిజిరేటర్‌ను, భద్రాచలం రామకృష్ణ హాస్పిటల్ యాజమాన్యం రూ.15,000 విలువైన ఫర్నిచర్‌ను బుధవారం వితరణగా అందజేశారు. ఈ సందర్భంగా ఆసుపత్రి సూపరింటెండెంట్, వైద్య సిబ్బంది దాతలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రుల అభివృద్ధికి, పేద ప్రజలకు మెరుగైన ఉచిత వైద్య సేవలు అందించేందుకు ఇలాంటి దాతృత్వ సహకారం ఎంతగానో ఉపయోగపడుతుందని సిబ్బంది కొనియాడారు. భవిష్యత్తులోనూ నిరుపేదల వైద్య సహాయార్థం తమ వంతు సహాయ సహకారాలు అందించడానికి ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటామని దాతలు తెలిపారు

## పంచాయతీలకు ఉచితంగా 200 మొక్కలు




**.పినపాక, ప్రభాత వార్త, సెప్టెంబర్ 02.**
జీవవైవిధ్య అభివృద్ధి కార్యక్రమంలో భాగంగా సారపాక ఐటిసి బిపిఎల్ నుంచి మండల పరిధిలో 10 గ్రామపంచాయతీలకు ఉచితంగా 200 మొక్కలను అందజేశారు. జీవవైవిధ్య రక్షణలో భాగంగా బుధవారం మొక్కలు నాటినట్లు ఎంపీడీఓ సంకీర్త్, ఎంపీవో వెంకటేశ్వరరావు తెలిపారు. ఇ బయ్యారం గ్రామపంచాయతీ పరిధిలో ఉపసర్పంచ్ గంగిరెడ్డి సందీప్‌రెడ్డి ఆధ్వర్యంలో మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించారు. పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని ఆయన కోరారు.

# 420 హామీలు.. వెయ్యి రోజుల కాంగ్రెస్ పాలనపై బీఆర్ఎస్ సమరభేరి

**420 అడుగుల ఫ్లెక్సీతో భారీ ప్రదర్శన..**

**కాంగ్రెస్ హామీలపై హరిప్రియ నాయక్ ఘాటు విమర్శలు**

ఇల్లందు, సెప్టెంబర్ 2, ప్రభాతవార్త:
కాంగ్రెస్ ప్రభుత్వం వెయ్యి రోజుల పాలనలో ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని ఆరోపిస్తూ భారత రాష్ట్ర



సమితి (బీఆర్ఎస్) ఆధ్వర్యంలో ఇల్లందు పట్టణంలో సమరభేరి పేరుతో భారీ నిరసన ర్యాలీ నిర్వహించారు. బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ పిలుపు మేరకు చేపట్టిన ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే, ఇల్లందు నియోజకవర్గ ఇన్‌చార్జి బానోత్ హరిప్రియ నాయక్ నాయకత్వంలో వేలాది మంది బీఆర్ఎస్ శ్రేణులు పాల్గొని కాంగ్రెస్ ప్రభుత్వంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ నియోజకవర్గ కార్యాలయం నుంచి కొత్త బస్టాండ్ వరకు 420 అడుగుల భారీ ఫ్లెక్సీని ప్రదర్శిస్తూ నిర్వహించిన ర్యాలీ పట్టణంలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.



డప్పు వాయిద్యాలు, పార్టీ జెండాలు, నినాదాలతో ప్రధాన రహదారులు బీఆర్ఎస్ కార్యకర్తలతో కిక్కిరిశాయి. జై తెలంగాణ, జై కేసీఆర్, జై కేటీఆర్" నినాదాలతో కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నిరసన వ్యక్తం చేశారు.

**420 హామీలు వెయ్యి రోజుల మోసం**

ఈ సందర్భంగా హరిప్రియ నాయక్ మాట్లాడుతూ, 2023 ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీలు, 420 హామీలు ఇచ్చి ప్రజలను నమ్మించి అధికారంలోకి వచ్చిందని ఆరోపించారు. వంద రోజుల్లో హామీల అమలు పూర్తి చేస్తామని చెప్పిన ప్రభుత్వం, వెయ్యి రోజులు పూర్తయినా ప్రజలకు న్యాయం చేయలేదని విమర్శించారు. రైతు భరోసా, కల్యాణలక్ష్మి ్మ, తులం బంగారం, రైతు కూలీలకు రూ.12 వేల సాయం, మహిళలకు ఇచ్చిన హామీలు, రూ.500కే వంటగ్యాస్, యువతకు ఉద్యోగాలు, విద్యార్థులకు స్కూటీలు, పూర్తి స్థాయి ఫీజు రీయింబర్స్‌మెంట్ వంటి కీలక హామీలు అమలు కాకపోవడంపై ప్రభుత్వాన్ని నిలదీశారు.

**వెయ్యి రోజుల పాలన కాదు ప్రజా పీడన**

కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల ఆశలను వమ్ము చేసిందని హరిప్రియ నాయక్ మండిపడ్డారు. ఎన్నికల ముందు హామీల వర్షం కురిపిం చి, అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజల సమస్యలను గాలికొదిలేసిందని ఆరోపించారు. ఆరు గ్యారెంటీలకు, 420 హామీలకు కాంగ్రెస్ ప్రభుత్వం తూట్లు పొడిచిందని, ఈ వెయ్యి రోజుల పాలన ప్రజా సంక్షేమం కాదు వెయ్యి రోజుల ప్రజా పీడనగా ప్రజలు గుర్తిస్తున్నారని అన్నారు. గ్రామ గ్రామాన, వీధివీధిన కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్తామని, రానున్న రోజుల్లో ప్రజలే కాంగ్రెస్‌కు తగిన బుద్ధి చెబుతారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మహబూబాబాద్ జిల్లా మాజీ జిల్లా చైర్ పర్సన్ ఆంగోత్ బిందు, తెలంగాణ ఉద్యమ సీనియర్ నాయకులు సిరివెరి సత్యనారాయణ, 13వ వార్డు కౌన్సిలర్ దండు సారయ్య, లాకావత్ దేవీలాల్, ధ్యాసం ప్రమోద్, బయ్యారం మండల అధ్యక్షుడు తాత గణేష్, బయ్యారం, టేకులపల్లి, కామేపల్లి మండలాలకు చెందిన మాజీ సర్పంచ్లు, పార్టీ ముఖ్య కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.






# కోల్‌ఇండియా స్థాయిలో ఇల్లందు ఏరియాకు గుర్తింపు తీసుకురావాలి

**క్రీడల్లో ఉద్యోగులు ప్రతిభ చాటాలి: జీఎం వి. కృష్ణయ్య**

ఇల్లందు అర్బన్, సెప్టెంబర్ 02, ప్రభాతవార్త:



ఇల్లందు ఏరియా నుంచి ప్రతిభావంతులైన క్రీడాకారులు వెలుగులోకి వచ్చి కోల్‌ఇండియా స్థాయిలో ఏరియాకు మంచి పేరు తీసుకురావాలని ఏరియా జనరల్ మేనేజర్ వి. కృష్ణయ్య ఆకాంక్షి ంచారు. రన్స్ అండ్ గోల్స్ స్టేడియంలో వర్క్ పీపుల్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ అసోసియేషన్, ఇల్లందు ఏరియా ఆధ్వర్యంలో 2026-27 సంవత్సరానికి సంబంధించిన విభాగాల స్థాయి వార్షిక క్రీడా పోటీలను బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా కబడ్డీ, బాల్ బ్యాడ్మింటన్ పోటీలను ప్రారంభించి క్రీడాకారులను పరిచయం చేసుకున్నారు. ఉద్యోగ బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించడంతో పాటు క్రీడల్లోనూ చురుకుగా పాల్గొని తమ ప్రతిభను చాటాలని కృష్ణయ్య సూచించారు. క్రీడలు ఉద్యోగుల్లో క్రమశిక్షణ, ఆరోగ్యం, సమిష్టి భావన, నాయకత్వ లక్షణాలను పెంపొందిస్తాయని పేర్కొన్నారు. పోటీల్లో కేఓసీ, జేకేఓసీ ఓసీ, ఇతర విభాగాలకు చెందిన జట్లు ఉత్సాహంగా పాల్గొన్నాయి. కబడ్డీలో కేఓసీ-జేకేఓసీ ఓసీ జట్టు విజేతగా నిలవగా, బాల్ బ్యాడ్మింటన్‌లో ఇతర విభాగాల జట్టు విజయం సాధించింది. కార్యక్రమంలో డీజీఎం పర్సనల్ అజ్మీర తుకారాం, డీజీఎం సివిల్ రవికుమార్, పర్చేస్ అధికారి ఎస్. దిలీప్‌కుమార్, ఎంవీటీసీ అధికారి ఆర్.ఎం. వెంకటేశ్వర్లు, అధికారుల సంఘం ప్రతినిధి ఏజీ శివప్రసాద్, గుర్తింపు సంఘం బ్రాంచ్ కార్యదర్శి నజీర్ అహ్మద్, జె. వెంకటేశ్వర్లు, జి. సుధాకర్, ఎస్. అశోక్, క్రీడా సమన్వయకర్త అజ్మీర కిషోర్, జనరల్ కెప్టెన్ రాకూరి బాబురావు, రిఫరీ సూర్యప్రకాష్, అధికారులు, ఉద్యోగులు, క్రీడాకారులు పాల్గొన్నారు.

# మూకమామిడిలో ప్రణాళికాబద్ధంగా వికసిత్ గ్రామ పంచాయతీ గ్రామసభ

ములకలపల్లి సెప్టెంబర్ 2 ప్రభాతవార్త :
కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన 'వికసిత్ భారత్ వికసిత గ్రామ్' పథకంలో భాగంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ములకలపల్లి మండలం మూకమామిడి గ్రామ పంచాయతీ కార్యాలయ ప్రాంగణంలో బుధవారం గ్రామసభ నిర్వహించారు. స్థానిక సర్పంచ్ కోర్సా ఆదిలక్ష్మి ్మ అధ్యక్షతన ఈ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ.. రాబోయే మూడేళ్ల కాలానికి సంబంధించి గ్రామంలో చేపట్టాల్సిన వివిధ మౌలిక వసతులు, అభివృద్ధి పనులను ముందస్తుగా గుర్తించి సమగ్ర ప్రణాళికలు సిద్ధం



చేస్తున్నట్లు తెలిపారు. గ్రామస్తులకు అత్యవసరమైన ఫారం పాండ్లు, నీటి కుంటలు, చెరువుల పూడికతీత, ఇంకుడు గుంతలు, సీసీ రోడ్ల నిర్మాణం, గ్రావెల్ రహదారులు, డ్రైనేజీలు మరియు ఉపాధి హామీ పనులపై ప్రతిపాదనలు స్వీకరించినట్లు పేర్కొన్నారు. సభలో సేకరించిన వివరాల ఆధారంగా నివేదిక రూపొందించి, పరిపాలనా ముంజూరు నిమిత్తం ఉన్నతాధికారులకు పంపనున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఈసీ మురళి పంచాయతీ కార్యదర్శి దోమల అరుణ్ కుమార్, టీఏ తాటి సత్యం, ఉప సర్పంచ్ కురసం సీత, వార్డు సభ్యులు భూక్యా మంగమ్మ, బచ్చల చైతన్య కుమారి, తానం పావని, భూక్యా అశోక్, ఉపాధి హామీ మేట్లు రింగు బాలకృష్ణ, రవి, గోపాలరావు, రామజోగి, వెంకటేష్, స్థానిక నాయకులు వట్టం శ్రీను, పాపారావు గ్రామ ప్రజలు, మహిళలు, యువకులు పాల్గొన్నారు.

# ఏఐటీయూసీపై తప్పుడు ప్రచారాలు మానుకోవాలి

**24 డిమాండ్లపై యాజమాన్యం అంగీకారం.. అగ్రిమెంట్ మా వద్ద ఉంది: కె. సారయ్య**

ఇల్లందు అర్బన్, సెప్టెంబర్ 02, ప్రభాతవార్త:
ఏఐటీయూసీ సాధించిన విజయాన్ని చూసి ఓర్వలేక కొన్ని కార్మిక సంఘాలు తప్పుడు ప్రచారాలు చేస్తున్నాయని ఏఐటీయూసీ కేంద్ర కమిటీ డిప్యూటీ ప్రధాన కార్యదర్శి కె. సారయ్య ఆరోపించారు. ఇల్లెందు సింగరేణి జనరల్ మేనేజర్ కార్యాలయంలో ఏఐటీయూసీ అనుబంధ సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో పిట్ కార్యదర్శి నూనావత్ లచ్చిరామ్ అధ్యక్షతన నిర్వహించిన



గేట్ మీటింగ్‌లో ఆయన, బ్రాంచ్ కార్యదర్శి ఎం.డి. నజీర్ అహ్మద్ పాల్గొన్నారు. సింగరేణి యాజమాన్యంతో అసిస్టెంట్ లేబర్ కమిషనర్ ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో ఏఐటీయూసీ సమ్మె నోటీసులో పేర్కొన్న 31 డిమాండ్లలో 24 డిమాండ్లను యాజమాన్యం అంగీకరించిందని సారయ్య తెలిపారు. మిగిలిన డిమాండ్లను కూడా త్వరలో పరిష్కరిస్తామని యాజమాన్యం హామీ ఇచ్చిందన్నారు. 24 డిమాండ్లపై యాజమాన్యం అంగీకరించిన అగ్రిమెంట్‌పై డైరెక్టర్ పా, ఇతర ఉన్నతాధికారులు సంతకాలు చేశారని, ఆ అగ్రిమెంట్ తమ వద్ద ఉందని సారయ్య తెలిపారు. ఏఐటీయూసీపై అసత్య ప్రచారాలు చేస్తున్న సంఘాల నాయకులు తాము సాధించిన అగ్రిమెంట్లను కార్మికులకు చూపించేందుకు సిద్ధంగా ఉన్నారా అని ప్రశ్నించారు. ఎల్లప్పుడూ కార్మికుల భవిష్యత్తు, సంస్థ ప్రయోజనాల కోసం పనిచేస్తుందని సారయ్య అన్నారు. రాష్ట్రంలో ఏ ప్రభుత్వం అధికారంలో ఉన్నా పదవుల ఆశతో ఏఐటీయూసీ పనిచేయదని స్పష్టం చేశారు. కార్మికులు, విద్యావంతులు వాస్తవాలను గమనించి భవిష్యత్తులో నిర్వహించే పోరాటాలకు మద్దతు ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో సివిల్ డిపార్ట్‌మెంట్ పిట్ కార్యదర్శి జయరాజు, క్లరికల్ స్టాఫ్ ఇన్‌చార్జి షేక్ ముస్తఫా, జీఎం కార్యాలయ ఆర్గనైజింగ్ కార్యదర్శి గుగులోత్ వీరన్న, లచ్చిరామ్, రవి, నరేష్, తిరుపతి, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఇల్లందులో జనసేన సమరశంఖం..

**నాగ స్రవంతి నేతృత్వంలో భారీ చేరికలకు రంగం సిద్ధం**

ఇల్లందు, సెప్టెంబర్ 2, ప్రభాతవార్త: ఇల్లందు రాజకీయాల్లో జనసేన పార్టీ కార్యకలాపాలు ఊపందుకుంటున్నాయి. 2018 అసెంబ్లీ ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ తరఫున ఇల్లందు ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేసిన నాగ స్రవంతి జనసేనలో చేరిన అనంతరం ఇల్లందు



నియోజకవర్గంలో పార్టీ బలోపేతానికి శ్రీకారం చుట్టారు. సెప్టెంబర్ 5న ఇల్లందులో నిర్వహించే నియోజకవర్గ స్థాయి జనసేన సమావేశానికి తెలంగాణ మాజీ హెల్త్ డైరెక్టర్, జనసేన ఎమ్మెల్సీ అభ్యర్థి గడల శ్రీనివాసరావు ముఖ్య అతిథిగా హాజరవుతున్నట్లు ప్రకటించారు. స్థానిక సీఎస్పీ బస్తీ కమ్యూనిటీ హాల్‌లో నిర్వహించిన పాత్రికేయుల సమావేశంలో నాగ స్రవంతి మాట్లాడుతూ, వ్యక్తిగత కారణాల వల్ల కొంతకాలం రాజకీయాలకు దూరంగా ఉన్నానని తెలిపారు. అయితే ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ చేపడుతున్న అభివృద్ధి, సేవా కార్యక్రమాలకు ఆకర్షితురాలై ఆగస్టు 8న ఆయన సమక్షంలో జనసేన పార్టీలో చేరినట్లు వెల్లడించారు. సెప్టెంబర్ 5న జరిగే కార్యక్రమంలో పవన్ కళ్యాణ్ అభిమానులు, యువత, వివిధ పార్టీలకు చెందిన నాయకులు భారీ సంఖ్యలో జనసేనలో చేరనున్నట్లు నాగ స్రవంతి తెలిపారు. జనసైనికులు, పార్టీ కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. జనసేన నాయకులు మద్ది సాయి కుమార్, జన్ను రవీష్, శ్రావణ్ కుమార్, ముత్యాల వీరబ్రహ్మం, యాకుబ్, హేమంత్, పాయం శాంతిరాజ్, శ్రావణి, హైమావతి, మధు, కురాకుల కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.

# ఆపదలో ఉన్నవారికి అండగా నిలవడమే నా బాధ్యత:ఎమ్మెల్యే జారె

దమ్మపేట, సెప్టెంబర్ 2 ప్రభాతవార్త:



ఆపదలో ఉన్నవారికి అండగా నిలవడమే ప్రజా ప్రతినిధిగా నా బాధ్యత అని అశ్వారావుపేట నియోజకవర్గ ఎమ్మెల్యే జారె ఆదినారాయణ పేర్కొన్నారు. దమ్మపేట మండలం మందలపల్లి గ్రామానికి చెందిన కుందవరపు వెంకన్నబాబు కుమార్తె కుందవరపు గుబ్బలమంగమ్మ అనారోగ్యంతో బాధపడుతూ హైదరాబాద్‌లోని నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ఆపరేషన్ కోసం సుమారు రూ.3 లక్షల రూపాయలు అవసరం కాగా కుటుంబ ఆర్థిక పరిస్థితి అంతంతమాత్రంగా ఉండటంతో వారు ఎమ్మెల్యే జారెని సంప్రదించారు. విషయం తెలుసుకున్న వెంటనే ఎమ్మెల్యే స్పందించి వైద్య చికిత్సకు అవసరమైన రూ.3 లక్షల విలువైన ఎలఓసీని ప్రభుత్వం ద్వారా మంజూరు చేయించారు. అనంతరం మంజూరైన ఎలఓసీ చెక్కును స్వయంగా మందలపల్లి గ్రామంలోని బాధితురాలి ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులకు అందజేశారు. అనారోగ్యంతో బాధపడుతున్న వారికి ఆర్థిక ఇబ్బందులు అడ్డంకిగా మారకుండా ఆపదలో ఉన్న వారికి అండగా నిలవడమే ప్రజాప్రతినిధిగా నా బాధ్యతని పేర్కొన్నారు. ప్రభుత్వం ద్వారా అవసరమైన సహాయం అందించేందుకు తన వంతు కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు కక్కిరాల రమేష్, స్థానిక సర్పంచ్ గుజ్జుల శ్రీనివాసరావు, పర్వతనేని ప్రసాద్, వార్డు సభ్యులు, కాంగ్రెస్ నాయకులు, ప్రజాప్రతినిధులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# ఆయిల్‌ఫెడ్ ఆస్తులను విక్రయించడం సరికాదు

అశ్వారావుపేట అర్బన్, సెప్టెంబర్ 2 ప్రభాతవార్త:




ప్రభుత్వ రంగంలో లాభాల్లో నడుస్తున్న ఆయిల్‌ఫెడ్ ను బలోపేతం చేయాల్సింది పోయి, దాని ఆస్తులను విక్రయించడం సరికాదని ఆల్ ఇండియా కిసాన్ సంఘ్ (ఏఐకేఎస్) రాష్ట్ర సహాయ కార్యదర్శి పుల్లయ్య పేర్కొన్నారు. బుధవారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ హైదరాబాద్ ఆర్టీసీ క్రాస్‌రోడ్స్ లోని తెలంగాణ ఆయిల్‌ఫెడ్ కు చెందిన 15,984.50 చదరపు గజాల స్థలాన్ని విక్రయించే ప్రక్రియను ప్రభుత్వం వెంటనే నిలిపివేయాలని సుమారు రూ.500 కోట్ల విలువైన ఈ స్థలాన్ని ఆయిల్‌ఫెడ్ కు బేషరతుగా అప్పగించాలని కోరారు. తెలంగాణలో పామాయిల్ సాగు విస్తరిస్తున్న నేపథ్యంలో రైతుల ఉత్పత్తుల విక్రయాలు, భవిష్యత్ అవసరాల కోసం ఈ స్థలం ఆయిల్‌ఫెడ్ కు అత్యంత కీలకమన్నారు. 1990 నుంచి ఆయిల్‌ఫెడ్ ఆధీనంలో ఉన్న స్థలాన్ని దయారామ్ సూరజ్‌మల్ లహోటి ఆయిల్ మిల్ యాజమాన్యానికి కారు చౌకగా కట్టబెట్టేందుకు ఇచ్చిన ఉత్తర్వులను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. లహోటి ఆయిల్ మిల్ యాజమాన్యం చేసిన న్యాయపోరాటాల్లో అన్ని న్యాయస్థానాల్లో ఓటమి ఎదురైందని గుర్తుచేశారు.అయినప్పటికీ న్యాయస్థానాల తీర్పులను విస్మరించి ఆయిల్‌ఫెడ్ ఆధీనంలోని స్థలాన్ని తొలగించే ప్రయత్నం చేయడం దారుణమన్నారు. స్థలాన్ని ఆయిల్ మిల్ కు కేటాయించే చర్యలను నిలిపివేసి, ఆయిల్‌ఫెడ్ కు బేషరతుగా అప్పగించక పోతే ప్రత్యక్ష కార్యాచరణ చేపడతామని పుల్లయ్య హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు మోరంపూడి శ్రీనివాసరావు, దొడ్డా లక్షి   ్మనారాయణ, కొలికపోగు శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# పేటలో బిఆరఎస్ రెండు వర్గాల బల ప్రదర్శన

## వేరు వేరుగా మెచ్చా, తాటి నిరసన ర్యాలీలు

అశ్వారావుపేట అర్బన్, సెప్టెంబర్ 2 ప్రభాతవార్త:

అధికార కాంగ్రెస్ ప్రభుత్వాన్ని నిలదీయ డానికి ఉద్దేశించిన ఈ ఆందోళన కార్యక్రమం కాస్తా, బీఆరఎస్ పార్టీలోని సొంత వర్గాల బలాబలాలు చాటుకునే వేదికగా మారడం స్థానికంగా తీవ్ర చర్చనీయాంశమైంది. ఒకవైపు మాజీ ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు వర్గం, మరోవైపు మాజీ ఎమ్మెల్యే తాటి వెంకటేశ్వర్లు వర్గం ఒకే అంశంపై విడివిడిగా కార్యక్రమాలు నిర్వహించాయి. ఒకే పార్టీకి చెందిన నేతలు ఒకే రోజు వేర్వేరుగా నిరసనలు తెలపడం పార్టీ శ్రేణుల్లోనూ, నియోజకవర్గంలోనూ హాట్ టాపిక్‌గా మారింది. కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రశ్నించడానికంటే కూడా బీఆరఎస్‌లో ఎవరి వెంట ఎంత బలం ఉందో నిరూపించుకోవడానికే ఇరువర్గాల నాయకులు ప్రాధాన్యం ఇచ్చారనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి. “ఈ నిరసన ర్యాలీ కాంగ్రెస్‌ను నిలదీయడానికి చేశారా.. లేక బీఆరఎస్‌లో తమ ఆధిపత్యాన్ని చాటుకోవడానికి చేశారా?” అని స్థానిక ప్రజలు, రాజకీయ విశ్లేషకులు ప్రశ్నిస్తున్నారు.

# పేటలో కదం తొక్కిన గులాబి దళం

## ప్రభుత్వంపై నిప్పులు చెరిగిన నాయకులు

అశ్వారావుపేట రూరల్, సెప్టెంబర్ 2 ప్రభాతవార్త:



దొంగ హామీలతో పీఠమెక్కిన కాంగ్రెస్ ప్రభుత్వ 1000 రోజుల పాలనలో వైఫల్యాలను విమర్శిస్తూ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు బిఆరఎస్ నాయకులు నియోజకవర్గ కేంద్రమైన అశ్వారావుపేటలో కదం తొక్కారు. బుధవారం రాష్ట్ర నాయకులు ఉప్పల వెంకటరమణ, మాజీ ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావుల ఆధ్వర్యంలో 420 అడుగుల భారీ ప్లెక్సీతో బిఆరఎస్ శ్రేణులతో నిరసన ర్యాలీ నిర్వహించారు. ఈ క్రమంలో వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే 100 రోజుల లోపు ఆరు గ్యారెంటీలు, 420 హామీలు అమలు చేస్తానని ప్రగల్భాలు పలికి మోసం చేశారని అన్నారు. కాంగ్రెస్ వైఫల్యాలను చూసి ప్రజలు విసిగిపోతున్నారని రాబోయేది బిఆరఎస్ ప్రభుత్వమేనని, ఈ పోరాటం మరింత ఉధృతం అవుతుందని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

**మాజీ ఎమ్మెల్యే తాటి ఆధ్వర్యంలో:**

మాజీ ఎమ్మెల్యే తాటి వెంకటేశ్వరరావు, కాసాని ప!!ద్మచంద్రమోహన్, కౌన్సిలర్ ఉదయజ్యోతిల ఆధ్వర్యంలో పట్టణంలో కాంగ్రెస్ పాలనపై నిరసన తెలిపారు. తెలంగాణ తల్లి విగ్రహం వద్ద తాటి మాట్లాడుతూ కాంగ్రెస్ హామీలను నెరవేర్చే వరకూ ప్రజల తరుపున పోరాడతామని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ మోసాలను ప్రజలు గమనిస్తున్నారని వీరికి రోజులు దగ్గర పడ్డాయని పేర్కొన్నారు.

# పగిలిన గాజు సీసాలు తొలగించిన సర్పంచ్ అభినందించిన గ్రామ ప్రజలు

దమ్మపేట రూరల్ సెప్టెంబర్ 2 ప్రభాతవార్త :



చింత చెట్ల వీధి నుండి మహాలక్షి   ్మ అమ్మవారి దేవాలయానికి వెళ్లే రహదారిపై కొందరు గుర్తుతెలియని వ్యక్తులు గాజు సీసాలు పగలగొట్టారు. ఆ రహదారి గుండా నడిచి వెళ్లే స్థానికులకు,భక్తులకు ప్రమాదం జరిగే అవకాశం ఉండటంతో విషయం తెలుసుకున్న సర్పంచ్ రమాదేవి రాంబాబులు సంఘటన స్థలం కు వెళ్లి స్వయంగా పగిలిన సీసా ముక్కలను శుభ్రం చేశారు. వెంటనే పంచాయతీ సిబ్బందిని పిలిచి జెసిబి సహాయంతో రహదారిని శుభ్రం చేయించారు. వెంటనే స్పందించి రహదారిని శుభ్రం చేయించిన సర్పంచ్ రమాదేవిని స్థానికులు అభినందించారు.




# దమ్మపేటలో గోవులు తరలిస్తున్న కంటైనర్ పట్టివేత

దమ్మపేట, సెప్టెంబర్ 2 ప్రభాతవార్త:



అక్రమంగా గోవులను సరిహద్దులు దాటిస్తున్న కంటైనర్‌ను గో రక్షక్ బృందం సభ్యులు పట్టుకున్నారు. వివరాలు ఇలా ఉన్నాయి. ఒడిశా రాష్ట్రం నుండి హైదరాబాద్‌కు ఓ కంటైనర్ లారీలో భారీగా గోవులను తరలిస్తుండగా మండల శివారులో భాగ్యనగర్ గో రక్షక్ బృందం సభ్యులు చాకచక్యంగా వెంబడించి పట్టుకున్నారు. కాగా ఆ కంటైనర్‌లో దాదాపు 100 ఆవులను అత్యంత దారుణపరిస్థితుల్లో కుక్కి కుక్కి తరలిస్తున్నట్లు గుర్తించారు. వెంటనే వారు స్థానిక పోలీస్‌లకు సమాచారం అందించారు. పోలీస్‌లు కంటైనర్‌ను స్వాధీనం చేసుకొని స్టేషన్‌కు తరలించారు. లారీ డ్రైవర్, క్లీనర్‌ను అదుపులోకి తీసుకొని గోవులను సంరక్షణ నిమిత్తం సురక్షి   త ప్రాంతానికి తరలించేందుకు ఏర్పాటు చేశారు.

# అడవిని తలపిస్తున్న నిరుపయోగ భవనాలను తొలగించాలని వినతి

అశ్వారావుపేట రూరల్, సెప్టెంబరు 2 ప్రభాతవార్త:



మున్సిపాలిటీ పరిధిలో నిరుపయోగంగా ఉన్న భవనాలను తొలగించి రక్షణ కల్పించాలంటూ కమీషనర్‌కు 5, 6వ వార్డు ప్రజలు బుధవారం వినతిపత్రం అందజేశారు. రెండు వార్డుల పరిధిలో ప్రధాన రహదారి పక్కన ఉన్న ఒక పాడుబడిన ఇల్లు స్థానిక ప్రజలకు తీవ్ర భయాందోళన కలిగిస్తోంది. సుదీర్ఘకాలంగా నిర్వహణ లేకపోవడంతో పిచ్చి మొక్కలు, పొదలు విపరీతంగా పెరిగి ఆ ప్రాంతం అడవిలా మారింది. దీంతో ఆ భవనం విషసర్పాలు, తేళ్లు, ఇతర విష కీటకాలకు ప్రధాన నిలయంగా మారింది. ఈ మేరకు ఆ ప్రాంత ప్రజలు బుధవారం మున్సిపల్ కమీషనర్ దిలీప్‌ను కలుసుకొని వినతిపత్రం అందజేశారు. వీధుల్లో సంచరించాలంటేనే భయమేస్తోందని, ముఖ్యంగా చిన్న పిల్లలు, వృద్ధులు ఇంటి బయటకు రావడానికి భయపడుతున్నారని తెలిపారు. వెంటనే చర్యలు తీసుకోవాలని కోరారు.

# సైబర్ నేరాలపై అవగాహన సదస్సు

## పాల్గొన్న డిఎస్పీ సతీష్‌కుమార్

అశ్వారావుపేట రూరల్, సెప్టెంబర్ 2 ప్రభాతవార్త:

స్థానిక వ్యవసాయ కళాశాలలో బుధవారం సైబర్ నేరాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సులో డిఎస్పీ సతీష్‌కుమార్ పాల్గొని మాట్లాడుతూ ప్రస్తుతం సైబర్ నేరగాళ్ళు అమాయకులను మోసం చేయడానికి కొత్త పంథాలను అనుసరిస్తున్నారని వీటిపట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. ఏదైనా సైబర్ మోసం జరిగితే 1930కి కాల్ చేయాలని లేదా సంబంధిత వెబ్‌సైట్‌లో నమోదు చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఐ, కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.






# కాంగ్రెస్ పాలనపై భగ్గుమన్న బీఆర్ఎస్

**ఆరు గ్యారంటీలు.. 420 హామీలు ఏమయ్యాయి?**

**కేసీఆర్ రాక పక్కా రామరాజ్యం**

**ఖాయం: ఆర్‌జేసీ కృష్ణ**



వైరా టౌన్ సెప్టెంబర్ 02 (ప్రభాతవార్త)

కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా ప్రజలను మోసం చేస్తోందని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, వైరా నియోజకవర్గ సర్ ఇన్‌చార్జ్ ఆర్‌జేసీ కృష్ణ ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వ వెయ్యి రోజుల పాలనకు నిరసనగా వైరా తహసీల్దార్ కార్యాలయం ఎదుట బిఆర్ యూస్ జిల్లా నాయకులు కట్టా కృష్ణార్జునరావు ఆధ్వర్యంలో నిర్వహించిన నిరసన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆర్ జె సి కృష్ణ మాట్లాడుతూ "కాంగ్రెస్ అంటేనే దగా.. మోసం" అంటూ ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. ఆరు గ్యారంటీలు, 420 హామీల పేరుతో ప్రజలను నమ్మించి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్. హామీల అమలులో విఫలమైందని ఆరోపించారు. వికలాంగుల పింఛన్లు ఎక్క? మహిళలకు ఇస్తామన్న రూ.2,500 ఎక్క? ఆడబిడ్డల పెళ్లికి ఇస్తామన్న తులం బంగారం ఎక్క? రైతు బీమా ఎక్క? నిరుద్యోగ భృతి ఎక్క? అని కృష్ణ ప్రశ్నించారు. ఎన్నికల సమయంలో హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన ప్రభుత్వం ఇప్పుడు వాటి అమలుపై ప్రజలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. రైతులకు ఇచ్చిన హామీలు ఏమయ్యాయి? బీఆర్ఎస్ హయాంలో రైతు సంక్షేమానికి పెద్దపీట వేశామని కృష్ణ అన్నారు. రైతుబంధు, రైతుబీమా, రుణమాఫీ వంటి పథకాలతో రైతులకు అండగా నిలిచామని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతుబంధును అరకొరగా అమలు చేస్తోందని, రుణమాఫీ కూడా పూర్తిస్థాయిలో అమలు కాలేదని ఆరోపించారు. పంటలకు గిట్టుబాటు ధరలు లేక రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని అన్నారు. విద్యార్థుల పరిస్థితి దయనీయంఫీజు రీయింబర్స్‌మెంట్ సక్రమంగా అందక విద్యార్థులు, వారి తల్లిదండ్రులు ఇబ్బందులు పడుతున్నారని కృష్ణ అన్నారు. గురుకుల విద్యార్థులు సైతం అనేక సమస్యలతో అవస్థలు పడుతున్నారని పేర్కొన్నారు. ప్రభుత్వం విద్యారంగంపై ప్రత్యేక దృష్టి సారించి సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ప్రజలే తగిన బుద్ధి చెబుతారుకాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లి, ప్రజా సమస్యల పరిష్కారం కోసం బీఆర్ఎస్ నిరంతరం పోరాటం చేస్తుందని ఆర్‌జేసీ కృష్ణ స్పష్టం చేశారు. కేసీఆర్ తిరిగి రావడం పక్కా. రామరాజ్యం కావడం ఖాయం అని అన్నారు. రాబోయే రోజుల్లో ప్రజలే కాంగ్రెస్ ప్రభుత్వానికి తగిన బుద్ధి చెబుతారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే బాణోత్ చంద్రావతి, భానోత్ మనీషా లక్ష్మి ,లక్కవత్ గిరిబాబు, బిఆర్ఎస్ జిల్లా నాయకులు కట్టా కృష్ణార్జున రావు, వనమా విశ్వేశ్వరరావు, బాణాల వెంకటేశ్వర్లు, మద్దెల రవి, పొట్ల శ్రీనివాసరావు, సిరిపురం సర్పంచ్ శెట్టిపల్లి శ్రీనివాసరావు, అప్పం సురేష్, షేక్ లాల్ మహమ్మద్, బోడపోతుల బాబు, మాజీ సర్పంచ్ భట్టా భద్రయ్య, కొత్త వెంకటేశ్వరరావు, కౌన్సిలర్ చిలక కోటయ్య, కిలారి కిరణ్, చాపాలమడుగు రామ్మూర్తి, సీతాకుమారి, ఎదుళ్ళ విరాభద్రం, మరికంటి శివ, ఏదునూరి శ్రీను, వేముల శివకృష్ణ , విలాసాగరం నరేష్, మిట్టపల్లి కిరణ్, తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ సబ్ స్టేషన్ ఏర్పాటుకు చురుకుగా సన్నాహాలు

**మాదారంలో శంకుస్థాపనకు రానున్న ఇరువురు మంత్రులు**

కారేపల్లి సెప్టెంబర్ 2 ప్రభాతవార్త



సింగరేణి మండలం మాదారం గ్రామపంచాయతీలో నూతనంగా ఏర్పాటు చేయనున్న విద్యుత్ సబ్స్టేషన్ ఏర్పాటుకు సంబంధించి పనులు చురుకుగా కొనసాగుతున్నాయి. వైకుంఠధామ సమీపంలో గల డంపింగ్ యార్డ్ ప్రక్కన సుమారు 25 గుంటల భూమిని బుధవారం మాజీ సర్పంచ్ అజ్మీర నరేష్ నాయక్ ఆధ్వర్యంలో భూమిని చదును చేయించారు ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ అజ్మీర ఉమా నరేష్ లు మాట్లాడుతూ సుమారు మూడున్నర కోట్ల రూపాయల వ్యయంతో ఏర్పాటు కానున్న సబ్ స్టేషన్ ఏర్పాటుతో మాదారం పరిసర గ్రామాల్లో విద్యుత్ కష్టాలు తీరనున్నాయన్నారు.. ఎన్నో సంవత్సరాలుగా లో వోల్టేజ్ సమస్యతో ఇబ్బందులు పడుతున్న స్థానిక రైతులకు ఈ సబ్ స్టేషన్ ఏర్పాటు ఎంతో ప్రయోజనం చేకూరుతుందని తెలిపారు అనునిత్యం విద్యుత్ సరఫరా లో జరుగుతున్న అంతరాయాన్ని నివారించేందుకు ఈ సబ్ స్టేషన్ ఉపయోగపడనున్న దని. ప్రతి సంవత్సరం వర్షాకాలంలో రైతులు మెరుగైన విద్యుత్ సరఫరా లేకపోవడంతో ఆవుల కింద పంటలు ఎండిపోయి నష్టాల పాలయ్యే వారన్నారు. సబ్ స్టేషన్ ఏర్పాటుకు సంబంధించి డంపింగ్ యార్డ్ సమీపంలో సుమారు 25 గుంటల ఏరియాలో స్థలాన్ని ఎంపిక చేసి చదును చేయించినట్లు తెలిపారు. అదేవిధంగా త్వరలో రెవెన్యూ సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఆర్థిక విద్యుత్ శాఖ మంత్రి భట్టి విక్రమార్క ఎంపీ లు మాదారం గ్రామంలో సబ్ స్టేషన్ పనులకు శంకుస్థాపనతోపాటు స్త్రీ శక్తి అంగన్వాడి భవనాలకు శంకుస్థాపన చేయనున్నట్లు పేర్కొన్నారు. రాజకీయాల కతీతంగా గ్రామపంచాయతీ అభివృద్ధి పనులకు ప్రతి ఒక్కరూ భాగస్వాములై సహకరించాలని కోరారు.

# పెరుగుతున్న నిత్యవసర వస్తువుల ధరలను తగ్గించాలి

**సిపిఐ ఎంఎల్ మాస్ లైన్**

వైరా టౌన్ సెప్టెంబర్ 2(ప్రభాతవార్త)

సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ వైరా మండల కమిటీ ఆధ్వర్యంలో వైరా మండల తాసిల్దార్ ఆఫీస్ ముందు నిత్యవసర సరుకులు ధరలు తగ్గించాలని ఖమ్మం జిల్లా కమిటీ పిలుపులో నిరసన. అనంతరం యూ డి సి కి ప్రతినిధి బృందం వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ వైరా డివిజన్ కార్యదర్శి ఎస్కె లాల్ మియా మాట్లాడుతూ, అనునిత్యం నిత్యావసర వస్తువులు ధరలు పెరుగుదలను నియంత్రించాలని పెరుగుతున్న ధరలను వెంటనే తగ్గించాలని. కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం మూలిగే నక్కపై తాటి పండు పడ్డట్టుగా నిత్యవసర సరుకులు ధరలు పెంచి సామాన్యుడు నడి విరిసిందని అన్నారు. దేశంలో రాష్ట్రంలో సగటు మనిషి వినియోగించుకునే నిత్యవసర వస్తువుల ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయని. వంట నూనె, కూరగాయలు, పప్పులు, గ్యాస్, పాలు, పెరుగు విపరీతంగా పెరిగాయని వీటిని నియంత్రించడంలో కేంద్ర ప్రభుత్వం విఫలమైందని. అచ్చే దిన్ పేరుతో బిజెపి ప్రభుత్వం డబ్బా కొట్టుకుంటుందని. ప్రజలు చచ్చేదిను వచ్చిందని పెరుగుతున్న ధరలే నిదర్శనమని ఉపాధి అవకాశాలేక ప్రజలు అర్థాకలతో జీవిస్తున్నారని. నేడు రాష్ట్రంలో వర్షా లేక పంట లేక పేద ప్రజలు పనులు లేకపోవడం వల్ల నాన్న ఇబ్బందులు పడుతున్నారని ఈ టైం లో నిత్యవసర సరుకులు ధరలు పెరగటం పేదవాడు బతుకు దరిద్రంగా తయారైందని. ఇప్పటికైనా బిజెపి ప్రభుత్వం పెరిగిన నిత్యవసరదారులను తగ్గించాలని లేనియెడల ప్రజలే ఈ ప్రభుత్వానికి బుద్ధి చెబుతారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ వైరా మండల కార్యదర్శి వెలదండి బాబు, వైరా డివిజన్ నాయకులు పాశం అప్పారావు, ఎస్ కె నాగులు, మీరా, పరస బద్రి, ఎలదండి సుభద్ర, శ్రావణి, నాగూర్, మునిసాబేగం, దుర్గారావు, జోజి, నాగులు, అశోక్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.




# జనసేన పార్టీ బలోపేతం కోసం పార్టీ కార్యకర్తలు కృషి చేయాలి

**జనసేన పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి గడల శ్రీనివాసరావు**

వైరా టౌన్ సెప్టెంబర్ 2 (ప్రభాతవార్త)



వైరా లో జనసేన పార్టీ ఆధ్వర్యంలో జనసేన అధినేత ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. జన్మదిన వేడుకల్లో జనసేన రాష్ట్ర అధికార ప్రతినిధి గడల శ్రీనివాసరావు, జిల్లా నాయకులు మిరియాల రామకృష్ణ, బండారు రామకృష్ణ, బి రవి, పులి రాజేష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధికార ప్రతినిధి గడల శ్రీనివాస్ రావు మాట్లాడుతూ, ఉమ్మడి ఖమ్మం జిల్లాలో జనసేన పార్టీ బలోపేతం కోసం పార్టీ కార్యకర్తలు కృషి చేయాలని కోరారు. జనసేన అధినేత పవన్ కళ్యాణ్ సారథ్యంలో పార్టీ బలోపేతం చేస్తామని తెలిపారు. రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ప్రత్యామ్నాయం గా జనసేన పార్టీ నిలుస్తుందని అన్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో పార్టీ అభ్యర్థులు గెలిపే లక్ష్యంగా పనిచేయాలని కోరారు. ఉమ్మడి ఖమ్మం నల్గొండ వరంగల్ జిల్లాల పట్టపద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థిగా జనసేన పార్టీ నుంచి తనను ప్రకటించారని ఎమ్మెల్సీగా గెలిపించాలని కోరారు. ఈనెల 13వ తేదీన ఖమ్మంలో జరిగే జనసేన పార్టీ సభను విజయవంతం చేయాలని పార్టీ కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా నాయకుడు రాము, వైరా నియోజకవర్గ ఇన్చార్జ్ కట్టా రామకృష్ణ, జూలూరుపాడు మండల అధ్యక్షుడు ఉసేకెల రమేష్, వైరా మండల అధ్యక్షుడు మేడే అనిల్ మరియు జనసేన నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# డాక్టర్ వైఎస్సార్ సేవలు చిరస్మరణీయం

**ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్**

వైరా టౌన్ సెప్టెంబర్ 02 (ప్రభాతవార్త) ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, దివంగత కీ.శే. డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి సందర్భంగా ఖమ్మంలోని వైరా ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి శాసనసభ్యులు మాలోత్ రాందాస్ నాయక్ పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాందాస్ నాయక్ మాట్లాడుతూ. డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి పేదలు, రైతులు, బడుగు బలహీన వర్గాల సంక్షేమం కోసం తన జీవితాన్ని అంకితం చేసిన మహానేత. ముఖ్యమంత్రిగా ఆయన అమలు చేసిన అనేక సంక్షేమ పథకాలు కోట్లాది మంది ప్రజల జీవితాల్లో వెలుగులు నింపాయి. రైతులకు ఉచిత విద్యుత్, ఆరోగ్యశ్రీ, 108 అంబులెన్స్ సేవలు, ఫీజు రీయింబర్స్‌మెంట్, జలయజ్ఞం వంటి అనేక ప్రజా సంక్షేమ కార్యక్రమాల ద్వారా సామాన్య ప్రజలకు అండగా నిలిచారు. ముఖ్యంగా పేద కుటుంబాలకు మెరుగైన వైద్యం అందించాలనే గొప్ప లక్ష్యంతో తీసుకొచ్చిన ఆరోగ్యశ్రీ పథకం దేశవ్యాప్తంగా ఆదర్శంగా నిలిచింది. ప్రజల కష్టాలను తన కష్టాలుగా భావించి, వారి మధ్యకు వెళ్లి సమస్యలను తెలుసుకుని పరిష్కరించేందుకు కృషి చేసిన వైఎస్సార్ ప్రజా సేవా స్ఫూర్తి నేటి తరానికి కూడా ఆదర్శం. ఆయన భౌతికంగా మన మధ్య లేకపోయినా, ఆయన ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాల ద్వారా ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోయారు. పేదల సంక్షేమం, రైతుల అభ్యున్నతి, సామాజిక న్యాయం కోసం వైఎస్సార్ చూపిన బాటలో నడవడమే ఆయనకు మనం అందించే నిజమైన నివాళి" అని ఎమ్మెల్యే రాందాస్ నాయక్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొని డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి కి ఘనంగా నివాళులు అర్పించారు.



# ప్రజలకు అందుబాటులో ఉండి మెరుగైన వైద్యం అందించాలి

**వంద పడకల హాస్పిటల్ ని**

**పరిశీలించిన ఎమ్మెల్యే**

**సత్తుపల్లి సెప్టెంబర్ 2 ప్రభాతవార్త**

నియోజకవర్గ కేంద్రమైన సత్తుపల్లిలో ఇటీవల నూతనంగా ప్రారంభించిన 100 పడకల హాస్పిటల్ ను ఎమ్మెల్యే డాక్టర్ మట్ట రాగమయి దయానంద్, హాస్పటల్ సూపరిండెంట్ డాక్టర్ సురేష్ నారాయణతో కలిసిబుధవారం పరిశీలించారు. హాస్పటల్లో డెలివరీ ల సంఖ్య పెంచాలని, రోగులకు మెనూ ప్రకారం పౌష్టికాహారమైన పోషకాహారాన్ని క్వాలిటీతో కూడిన క్వాంటిటీ అందించాలని ఎమ్మెల్యే సంబంధిత కాంట్రాక్టర్ ను సూచించారు. అదేవిధంగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డివిద్యా, వైద్యానికి కోట్లాది రూపాయలు



నిధులుహెచ్చించుతున్నారని ఎమ్మెల్యే అన్నారు. ఆసుపత్రి డెవలప్మెంట్ కమిటీతో కలిసి గతంలో సింగరేణి సంస్థ వారు హాస్పటల్కి అందించిన పరికరాలను ఎమ్మెల్యే పరిశీలించారు. త్వరలో హాస్పటల్లో స్కీటీ స్కానింగ్, ఎంఆర్ ఎస్ స్కానింగ్ పరికరాలు కూడా ఏర్పాటు చేయడానికి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లినట్లు ఎమ్మెల్యే డాక్టర్ మట్ట రాగమయి దయానంద్ తెలిపారు. హాస్పటల్లోని అన్ని వార్డులలో తిరిగే రోగులను పరిశీలించి ఆస్పత్రిలో అందుతున్న వైద్యం గురించి రోగులను ఎమ్మెల్యే అడిగి తెలును కొన్ని సంతృప్తి వ్యక్తం చేశారు. ఆమె వెంట ఏఎంసీ చైర్మన్ దోమ ఆనంద్ బాబు, మున్సిపల్ చైర్ పర్సన్ మహమ్మద్ రెహానా కమల్ పాషా, వైద్యులు డాక్టర్ ఖాసీం, డాక్టర్ సాత్విక్, డాక్టర్ వసుమతి దేవి, ఆస్పత్రి అభివృద్ధి కమిటీ మొరిశెట్టి సాంబశివరావు, ఫయాజ్ అలీ, కాంగ్రెస్ నాయకులు మహమ్మద్ కమల్ పాష, దామెర రమేష్, కాంగ్రెస్ నాయకులు, అధికారులు ఆనాధికారులుహాజరయ్యారు.




## గంగారంలో వైయస్ వర్ధంతి వేడుకలు

**సత్తుపల్లి సెప్టెంబర్ 2 ప్రభాతవార్త**



ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి స్వర్గీయ వైయస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి వేడుకలు మండల పరిధిలోని గంగారం గ్రామంలో సర్పంచ్ కాకర్ల రేవతి, గ్రామ శాఖ అధ్యక్షుడు కావేటి అప్పారావు ఆధ్వర్యంలో కాంగ్రెస్ శ్రేణులు బుధవారం ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా గంగారం రింగ్ సెంటర్లో వైఎస్ రాజశేఖర్ రెడ్డి చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం గంగారం ప్రభుత్వ హాస్పిటల్లో రోగులకు పండ్లు, పాలు, బ్రెడ్స్, వారు అందజేశారు.

## అంబేద్కరా... మా ఆకలి బాధలు తీర్చవయ్యా.

**కల్లూరు, సెప్టెంబర్ 02, ప్రభాతవార్త**




అంబేద్కర్ మా ఆకలి బాధలు తీర్చవయ్యా అంటూ అంబేద్కర్ విగ్రహానికి బుధవారం వినతి పత్రం ఇచ్చి మొరపెట్టుకున్నారు. కల్లూరు లోని మున్సిపాలిటీ కార్మికులు ఐదో రోజున అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి మా సమస్యలు, ఆకలి బాధలు తీర్చవయ్యా అంటూ మొక్కుకున్నారు. 16వ తేదీ నుంచి నిరవధిక సమ్మెలో భాగంగా రోజువారి నిరసన కార్యక్రమం లో భాగంగా ఈ కార్యక్రమాన్ని చేపడుతున్నామని ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి రాంబాబు పేర్కొన్నారు .ప్రజా ప్రతినిధులకు అధికారులకు ఎన్నిసార్లు మొరపెట్టుకున్నా ప్రాధేయపడ్డ కనికరం లేకుండా పోయిందని అసలే నిత్యవసర సరుకుల ధరలు పెరిగి ఆకాశాన్ని అంటాయని 9 నెలలుగా జీతాలు ఇవ్వకపోతే ఎలా బతకాలని, ఏమి తిని బతకాలని మున్సిపాలిటీ కార్మికులు ప్రశ్నిస్తున్నారు. తొమ్మిది నెలల కాలంలో మంత్రులను ఎమ్మెల్యేలను స్థానిక ఎమ్మెల్యేను ప్రజాప్రతినిధులను అధికారులను కలిసి మొరపెట్టుకున్నామని అయినా కూడా జీతాలు ఇవ్వటం లేదని వారు వాపోతున్నారు. ఇప్పటికైనా మా యొక్క బాధలు గ్రహించి ఆలోచించి మా జీతాలు మాకు వెంటనే విడుదల చేసి అప్పుల భారం నుండి కాపాడాలని అంబేద్కర్కు మొరపెట్టుకున్నారు . ఏఐటీయుసి మున్సిపాలిటీ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి వజ్రమ్మ నాయకులు సుజాత, రాము, మనోజ్ ,జగతి ,అర్జున్, జగదీష్, మరియు దామాల దయాకర్ రావు పాల్గొన్నారు.

## మోడల్ స్కూల్ లో ఘనంగా వృక్షా బంధన్

**పెనుబల్లి, సెప్టెంబర్ 02, ప్రభాతవార్త**



మండల పరిధిలోని టేకులపల్లి మోడల్ స్కూల్లో బుధవారం వృక్షాబంధన్ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. పాఠశాలలోని ఎకోక్లబ్ ఆధ్వర్యంలో చెట్టుతో సహచర్యం మొక్కతో రక్షాబంధ నం అనే థీమ్ తో కొత్తగా మొక్కలు నాటారు. అలాగే ఆల్రెడీ ఉన్న మొక్కలతో రక్షాబంధనం లాగా దారాలతో వాటితో మమేకమై వృక్ష వందనం కార్యక్రమం నిర్వహించుకున్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సైన్సు ఉపాధ్యాయులు కందుల రవి, నాగేంద్ర, తోరణి, వినోద పాల్గొన్నారు. పాఠశాల ఇన్చార్జి ప్రిన్సిప ల్ విమలా గ్లోరీ పర్యవేక్షి ంచారు.

## ఘనంగా సిఐ పుట్టినరోజు వేడుకలు

**సత్తుపల్లి సెప్టెంబర్ 2 ప్రభాతవార్త**

సత్తుపల్లి సీఐ తుమ్మలపల్లి శ్రీహరి పుట్టినరోజు సందర్భంగా పోలీస్ స్టేషన్లో బుధవారం ఏఎంసీ చైర్మన్ దోమ ఆనంద్ బాబు, ని ం గ ే ణి ఏ రి య ా ఐఎన్టియుసి ఉపాధ్యక్షుడు కోటేశ్వరావు ఆధ్వర్యంలో ఘనంగా వేడుకలు జరుపుకున్నారు. ఈ



సందర్భంగా పోలీస్ స్టేషన్లో కేక్ కట్ చేసి సీఐ శ్రీహరికి శుభాకాంక్షలు తెలిపి పలువురికి మిఠాయిలు పంచిపెట్టారు. అన్ని వర్గాల ప్రజలతో కలవడిగా ఉంటూ శాంతిభద్రత లు అమలు చేయడంలో సీఐ తుమ్మలపల్లి శ్రీహరి ప్రత్యేకంగా ప్రత్యేక కృషి చేస్తున్నారని ఈ సందర్భంగా వారు కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఏం సూర్ సర్పంచ్ ఫక్రుద్దీన్, కాంగ్రెస్ నాయకులు మట్ట చెన్నారావు పలువురు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పథకాలు ప్రజల్లోకి తీసుకెళ్లండి

**నియోజకవర్గకాంగ్రెస్ సోషల్**

**మీడియా సమావేశం లో ఎమ్మెల్యే**

**సత్తుపల్లిసెప్టెంబర్ 2 ప్రభాతవార్త**

రాష్ట్రంలో ప్రజలు మెచ్చే విధంగా కొనసాగుతున్న ఇందిరమ్మ పాలనలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అందిస్తున్న ప్రభుత్వ సంక్షేమ అభివృద్ధి పథకాలను గ్రామాల్లోని ప్రజల వద్దకు తీసుకెళ్లాలని నియోజకవర్గస్థాయి కాంగ్రెస్ సోషల్ మీడియా బాధ్యు లకు రాష్ట్ర అసెంబ్లీ లైబ్రరీ చైర్ పర్సన్, డాక్టర్ మట్ట రాగమయి దయానందు దిశా నిర్దేశం చేశారు. ఎమ్మెల్యే డా. మట్టా రాగమయి దయానంద్, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు మట్టా దయానంద్ విజయ్ కుమార్ముఖ్యఅతిథులుగా పాల్గొన్న నియోజకవర్గ స్థాయి కాంగ్రెస్ సోషల్ మీడియా సమావేశం బుధవారం సత్తుపల్లి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలోనిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డా. మట్టా రాగమయి దయానంద్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి ఎ. రేవంత్రెడ్డినాయకత్వంలో రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను సోషల్



మీడియా ద్వారా ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని సూచించారు. ప్రభుత్వం చేపడుతున్న ప్రజా సంక్షేమ కార్యక్రమాలు, అభివృద్ధి పనులను ప్రజలకుస్పష్టంగా వివరించేలా సోషల్మీడియా కార్యకర్తలు సమన్వయంతో పనిచేయాలనిపిలుపునిచ్చారు. టీపీసీసీ సోషల్ మీడియా చైర్మన్ పెట్టెం నవీన్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా వ్యవస్థను మరింత బలోపేతం చేయాల్సిన అవసరం ఉందన్నారు. పార్టీ కార్యక్రమాలు, ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ పథకాలను విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు సోషల్ మీడియా కార్యకర్తలు చురుకైన పాత్ర పోషించాలని సూచించారు. రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డా. మట్టా దయానంద్ మాట్లాడుతూ బీఆర్ఎస్ పార్టీ చేస్తున్న అసత్య ప్రచారాలను కాంగ్రెస్ సోషల్ మీడియా కార్యకర్తలు వాస్తవాలతో తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. ప్రజలకు వాస్తవాలను చేరవేయడంలో సోషల్ మీడియా కీలక వేదికగా మారిందని, పార్టీ శ్రేణులు బాధ్యతా యుతంగా పనిచేయాలనిసూచించారు. సత్తుపల్లి నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కార్యక్రమాలను మరింత బలోపేతం చేయడం, పార్టీకార్యక్రమాలు, ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లడం, సోషల్ మీడియా కార్యకర్తల మధ్య సమన్వయాన్ని పెంపొందించడం తదితర అంశాలపై సమావేశంలో చర్చించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ సోషల్ మీడియా ఇన్చార్జి కిషోర్ పోతురాజు, ఏఎంసీ చైర్మన్లు దోమఆనందబాబు, భాగం నీరజ చౌదరి, మున్సిపల్ చైర్ పర్సన్, వైస్ చైర్ పర్సన్, మహమ్మద్ రెహానా కమల్ పాషా, బొంతు సుమలత వేణు, కౌన్సిలర్స్ తోటసుజలరాణి ,ఇరివాడ అపర్ణ నాగభూషణం, దూదిపాల రాంబాబు, మండల, పట్టణ పార్టీ అధ్యక్షులు, భీమిరెడ్డి సుబ్బారెడ్డి, కాసర చంద్రశేఖర్ రెడ్డి, గాదె చెన్నారావు, మహమ్మద్ కమలపాషా, నియోజకవర్గ, మండల, టౌన్, గ్రామ స్థాయి సోషల్ మీడియా ప్రతినిధులు పాల్గొన్నారు.

## సత్తుపల్లి డిపో

## రాఖీ పండుగ ఆదాయం రెండు కోట్లు

**వెల్లడించిన డిపో మేనేజర్ లక్ష్మీనారాయణ**

**సత్తుపల్లి సెప్టెంబర్ 2 ప్రభాతవార్త**



రాఖీ పర్వదిన సందర్భంగా సత్తుపల్లి డిపో ఆగస్టు 26వ తేదీ నుండి 31వ తేదీ వరకు 2 కోట్ల 1 లక్ష 30 వేల 786 రూపాయలు ఆదాయం వచ్చినట్లు సత్తుపల్లి డిపో మేనేజర్ గురిజాల లక్ష్మీనారాయణ బుధవారం పత్రికలకు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆగస్టు 26వ తేదీ నుండి 31వ తేదీ వరకు షెడ్యూల్ బస్సులతో పాటు అదనపు బస్సులను కూడా నడిపి ప్రయాణికులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా వారి వారి గమ్యస్థానాలకుచేరవేసినట్లు ఆయన తెలిపారు. మొత్తం 3,08,183 కిలోమీటర్లు బస్సులు తిరగగా 65.32 ఈపీకే,100 ఓ ఆర్ వచ్చినట్లు ఆయన ఈ సందర్భంగా వివరించారు. ప్రతిరోజు ప్రయాణికుల రద్దీ కనుగుణంగా అదనపు బస్సులు నడపడం వలన అధిక ఆదాయం సమకూరినట్లు ఆయన వివరించారు. రీజినల్ మేనేజర్ ఏ సరిరామ్ సూచనలతో ప్రతిరోజు తిరిగే వాహనాలకు అదనంగా వాహనాలు నడపడం జరిగింది అని అన్నారు. అదనపు కిలోమీటర్లు అదనపు బస్సులు నడపడానికి సహకరించిన సత్తుపల్లి టీం సభ్యులకు ప్రత్యేకంగా డి ఎం అభినందనలు తెలిపారు. గత సంవత్సరం రాఖీ తో పోలిస్తే ఈ రాఖీ పౌర్ణమి కి అదనంగా 10 లక్షల రూపాయలు ఆదాయం వచ్చినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ మెకానికల్ ఇంజనీర్ చిలువేరు సాహితి పాల్గొన్నారు.

# చెరువులలో నీటిని విడుదల చేస్తే కేసులు నమోదు చేస్తాం

**సూర్యాపేట, ఖమ్మం, మహబూబాబాద్ జిల్లాలకు తాగునీరు**

**నీటిపారుదల శాఖ ఎస్ఈ మంగళపూడి వెంకటేశ్వర్లు వెల్లడి**



నేలకొండపల్లి, సెప్టెంబర్ 2 ప్రభాతవార్త: జిల్లాలో ప్రస్తుతం 6 చెరువులు మాత్రమే పూర్తిగా వంద శాతం నిండినట్లు నీటిపారుదల శాఖ ఎస్ఈ మంగళపూడి వెంకటేశ్వర్లు వెల్లడించారు. బుధవారం చెన్నారం, రాజేశ్వరపురం గ్రామాల వద్ద పాలేరు పాత కాలువ లను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఎస్ఈ మంగళపూడి వెంకటేశ్వర్లు స్థానిక విలేకరులతోమాట్లాడుతూ జిల్లాలో 1400 చెరువులు ఉండగా అందులో కేవలం ఆరు చెరువులలో సంపూర్ణంగా నీరు ఉందన్నారు. 700 చెరువులలో కేవలం 25 శాతం, మరో 300 చెరువులలో 50 శాతం మేరకు మాత్రమే నీరు ఉన్నట్లు తెలిపారు. వైరా, లంకసాగర్ రిజర్వాయర్ లలో నీరు సమృద్ధిగా ఉందన్నారు. ఎల్నినో ప్రభావం వలన ప్రతీ చెరువులో నీటిని చుక్క జారకుండా తగిన జాగ్రతలు తీసుకుంటున్నట్లు తెలిపారు. రిజర్వాయర్ కు 1552 క్యూసెకుల నీరు వస్తుందన్నారు. ఈ నీటితో పాలేరు రిజ్వరాయర్ ను పూర్తి స్థాయిలో నింపేందుకు తగిన చర్యలు చేపట్టినట్లు ఆయన చెప్పారు. పాలేరు రిజర్వాయర్ లో ప్రస్తుతం 23 అడుగుల కు గాను, 20.50 అడుగులు ఉన్నట్లు తెలిపారు. పూర్తి స్థాయిలో రిజర్వాయర్ ను నింపిన తరువాత కేవలం తాగునీటి కోసం మాత్రమే నీటిని విడుదల చేస్తామన్నారు. ఖమ్మం. సూర్యాపేట, మహబూబాబాద్ జిల్లాల కు మూడు నెలలు పాటు తాగునీటి కి ఇబ్బందులు లేకుండా ఉండేలా యాక్షన్ ప్లాన్ సిద్ధం చేసినట్లు ఆయన తెలిపారు. తాగునీటికి విడుదల చేసిన తరువాత తిరిగి రిజర్వాయర్ ను నింపేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. చెరువుల నీటిని చేపల వేట కోసం విడుదల చేస్తే కేసులు నమోదు చేయిస్తామన్నారు. నీటిని వృధా చేసిన చర్యలు తప్పవని హెచ్చరించారు. సిబ్బంది నిరంతరం పర్యవేక్షణ ఉండాలని ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో నీటిపారుదల శాఖ ఈఈ శ్రీనివాసరెడ్డి, నేలకొండపల్లి, కూసుమంచి డీఈఈలు పొట్టయ్య, బుచ్చిబాబు, జేఈ నరేష్ తదితరులు పాల్గొన్నారు.




## రాజశేఖర్ రెడ్డి సేవలు చిరస్మరణీయం

నేలకొండపల్లి, సెప్టెంబర్ 2 ప్రభాతవార్త:



ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి సేవలు చిరస్మరణీయమని కాంగ్రెస్ ఎస్సీ సెల్ జిల్లా చైర్మన్ బొడ్డు బొందయ్య వెల్లడించారు. బుధవారం నేలకొండపల్లి లోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నందు జిల్లా కాంగ్రెస్ ఎస్సీ సెల్ చైర్మన్ బొడ్డు బొందయ్య ఆధ్వర్యంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ వైయస్ రాజశేఖర్ రెడ్డి 17వ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. తొలుత డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి చిత్రపటం కు కాంగ్రెస్ నాయకులు పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పలువురు కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి ప్రభుత్వం అమలు చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాల సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ వెన్నెపూసల సీతారాములు, జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మామిడి వెంకన్న, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి బచ్చలకూరి నాగరాజు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు జెర్రిపోతుల సత్యనారాయణ, యూత్ కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి జెర్రిపోతుల అంజని, కాంగ్రెస్ నాయకులు నెల్లూరి భద్రయ్య, వంగవీటి నాగేశ్వరావు, మైసా శంకర్, లక్కం ఏడుకొండలు, మేళ్లచెరువు నాగేశ్వరావు దోసపాటి చంద్రశేఖర్, రాయపూడి రోహిత్, గరిడేపల్లి రామారావు, కొత్తపల్లి వెంకటేశ్వర్లు, కట్టెకోల నాగార్జున, వేగినాటి లక్షీ ్మ నరసయ్య, నల్లాని మల్లికార్జునరావు, కడియాల నరేష్ పాల్గొన్నారు.

## రాజన్న సేవలు మరవలేనివి

**జిల్లా కాంగ్రెస్ అధికార ప్రతినిధి బచ్చలకూరి నాగరాజు వెల్లడి**

నేలకొండపల్లి, సెప్టెంబర్ 2 ప్రభాతవార్త:



ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి సేవలు మరువలేనివని కాంగ్రెస్ జిల్లా అధికార ప్రతినిధి బచ్చలకూరి నాగరాజు వెల్లడించారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ వైయస్ రాజశేఖర్ రెడ్డి 17వ వర్ధంతిని పురస్కరించుకొని బుధవారం కోరట్లగూడెం గ్రామం నందు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో అమరజీవి వైయస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి జిల్లా కాంగ్రెస్ అధికార ప్రతినిధి బచ్చలకూరి నాగరాజు పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సభలో బచ్చలకూరి నాగరాజు మాట్లాడు తూ రాజన్న ఉమ్మడి రాష్ట్ర ప్రజలకు చేసిన సేవలను కొనియా డారు. అభివృద్ధి, సంక్షేమ పథకాలకు డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి చిరునామాగా నిలిచారని పేర్కొన్నారు. రాష్ట్ర యువజన కాంగ్రెస్ కార్యదర్శి జెర్రిపోతుల అంజని, మండల కాంగ్రెస్ నాయకులు కొత్తపల్లి వెంకటేశ్వరరావు, కడియాల నరేష్ తదితరులు పాల్గొన్నారు. అదే విధంగా వివిధ గ్రామాలలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.

## పెంచిన నిత్యావసర సరుకుల ధరలను వెంటనే తగ్గించాలి

**సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ పాలేరు డివిజన్ కార్యదర్శి బందెల వెంకయ్య డిమాండ్**

నేలకొండపల్లి, సెప్టెంబర్ 2 ప్రభాతవార్త:




పెరిగిన నిత్యవసర సరుకుల ధరలు వెంటనే తగ్గించాలని సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ పాలేరు డివిజన్ కార్యదర్శి బందెల వెంకయ్య డిమాండ్ చేశారు. సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ పార్టీ జిల్లా కమిటీ పిలుపు మేరకు బుధవారం నేలకొండపల్లిమండల తహసీల్దార్ కార్యాలయం ముందు సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ పార్టీ నాయకులు ధర్నా చేసి డిమాండ్స్ తో కూడిన వినతిపత్రంను సంబంధిత అధికారికి అందజేశారు. ఈ సందర్భంగా సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ పాలేరు డివిజన్ కార్యదర్శి బందెల వెంకయ్య మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిత్యావసర సరుకుల పైన పన్నుల రూపంలో అధిక ధరలు పెంచి పేద మధ్య తరగతి ప్రజల్ని దోపిడి చేస్తోందని విమర్శించారు. ఇప్పటికైనా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వెంటనే స్పందించి పెరిగిన నిత్యవసర సరుకులు ధరలను తగ్గించాలని ఆయన కోరారు. సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ పార్టీ పాలేరు డివిజన్ నాయుకులు పగిడికత్తుల రామదాస్, మండల కార్యదర్శి చిర్రా బ్రిక్ష, నాయకులు పగిడికత్తుల నాగేశ్వరరావు దామల్ల రామదాసు, పిచ్చయ్య తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సంక్షేమం మరిచిన పాలకులు

**అమలు కానీ హామీలు ఇచ్చి నయవంచన..**

**తక్షణమే ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చాలి..**

**పాలేరు మాజీ ఎమ్మెల్యే కందాల ఉపేందర్ రెడ్డి**

కూసుమంచి, సెప్టెంబర్ 1(ప్రభాతవార్త ) :



రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ ప్రజలకు ఎన్నికల ముందు ఇచ్చిన హామీలన్నీ అమలు చేయాలని పాలేరు నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే కందాల ఉపేందర్ రెడ్డి డిమాండ్ చేశారు. బుధవారం కూసుమంచి మండలం పాలేరు రిజర్వాయర్ వద్ద బిఆర్ఎస్ ఆధ్వర్యంలో నిర్వహించిన మహా ధర్నా కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా కందాల మాట్లాడుతూ..ఎన్నికల్లో 100 రోజుల్లో హామీలు అమలు చేస్తామని చెప్పి అధికారం చేజిక్కించుకున్న కాంగ్రెస్ పార్టీ, 1000 రోజులైనా ప్రజా సంక్షేమాన్ని పూర్తిగా విస్మరించిందని దుయ్యబట్టారు. కాంగ్రెస్ ఇచ్చిన గ్యారెంటీలు కేవలం ఓట్ల కోసం వేసిన నాటకాలని తేలిపోయిందన్నారు. క్షేత్రస్థాయిలో రైతులు, మహిళలు, నిరుద్యోగులు తీవ్ర అవస్థలు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం కళ్ళు తెరిచి ఇచ్చిన ప్రతీ హామీని వెంటనే నెరవేర్చాలని, లేనిపక్షంలో పాలేరు గడ్డపై నుంచి ప్రజలతో కలిసి పెద్ద ఎత్తున ఆందోళనలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో డీసీసీబీ మాజీ డైరెక్టర్ ఇంటూరి శేఖర్, కూసుమంచి మండల పార్టీ అధ్యక్షులు వేముల వీరయ్య, ఖమ్మం రూరల్ మండల పార్టీ అధ్యక్షులు బెల్లం వేణు, తిరుమలాయపాలెం మండల పార్టీ అధ్యక్షుడు బాసిబోయిన వీరన్న, నేలకొండపల్లి మండల పార్టీ అధ్యక్షుడు బ్రాహ్మయ్య, నియోజకవర్గం లోని బీఆర్ఎస్ సర్పంచ్ లు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి ఆదేశాలతో క్షేత్ర స్థాయిలో ఇరిగేషన్ అధికారులు కాలువల పరిశీలన

నేలకొండపల్లి, సెప్టెంబర్ 2 ప్రభాతవార్త:రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆదేశాలతో ఇరిగేషన్ అధికారులు క్షేత్ర స్థాయిలో కాలువలను బుధవారం పరిశీలన చేశారు. గతంలో ప్రజాదర్బార్ లో ఇచ్చిన దరఖాస్తుల కు సంబంధించిన ప్రగతి పై మంత్రి సమీక్ష నిర్వహించారు. వెంటనే దరఖాస్తుల పై పరిశీలన చేసి సాధ్యా, అసాధ్యాల పై నివేదికను అందించాలని ఆదేశించారు. ఈ మేరకు చెన్నారం, మంద్రాజుపల్లి, నాచేపల్లి, బైరవునిపల్లి గ్రామాలలో ఇరిగేషన్ అధికారులు పర్యటించారు. చెన్నారంలో పంట కాలువ కు దాదాపు ఒక కిలో మీటర్ వరకు సైడు వాల్ ను నిర్మించాలని స్థానికులు కోరారు. ఈ మేరకు సర్వే నిర్వహించారు. నాచేపల్లి, బైరవునిపల్లి చెరువుల ను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో నీటిపారుదల శాఖ జేఈ లు టి.నరేష్, మధీనా, రుత్విన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## విద్యకు పెద్దపీట వేస్తున్న ప్రభుత్వం

నేలకొండపల్లి, సెప్టెంబర్ 2 ప్రభాతవార్త:

రాష్ట్ర ప్రభుత్వం విద్యకు పెద్దపీట వేస్తున్నదని అమ్మా ఆదర్శ కమిటి చైర్మన్ మామిడి తిరపతమ్మ వెల్లడించారు. బుధవారం నేలకొండపల్లి లోని ప్రభుత్వ జూనియర్ కళాశాల నందు విద్యార్థులకు సమగ్ర శిక్ష ఆధ్వర్యంలో మంజూరైన బ్యాగ్ లను ఆమె పంపిణీ చేశారు. మొత్తం 500 బ్యాగులను విద్యార్థి, విద్యార్థులకు ఆమె చేతుల మీదుగా అందించారు. ఈ సందర్భంగా మామిడి తిరపతమ్మ మాట్లాడుతూప్రవేట్ కు దీటుగా ప్రభుత్వ విద్యను బలోపేతం చేసేందుకు అన్ని సౌకర్యాలు కల్పిస్తుందన్నారు. విద్యార్థుల ఆకలి తీర్చేందుకు త్వరలోనే మధ్యాహ్నం భోజనంను కూడ ఏర్పాటు చేయనున్నట్లు ఆమె తెలిపారు. కార్పోరేట్ స్థాయి లో బోధన తో పాటు సౌకర్యాలు అందిస్తున్నట్లు ఆమె చెప్పారు. ప్రభుత్వ విద్యను సద్వినియోగం చేసుకోవాలని ఆమె చెప్పారు. నేలకొండపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ లింగా వెంకటేశ్వరరావు. నేలకొండపల్లి గ్రామ పంచాయతీ మాజీ సర్పంచ్ మామిడి వెంకన్న, ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆధ్యాపకులు పాల్గొన్నారు.



# ఇందిరమ్మ ఇల్లు కోసం ఎదురుచూపులు

**రెండో విడత కోసం నిరీక్షిస్తున్న నిరుపేదలు**

**నియోజకవర్గానికి 2000 చొప్పున మంజూరుకు ప్రభుత్వ నిర్ణయం**

**గుడిసెల్లో నివసించే వారికే తొలి ప్రాధాన్యత**

**ఖమ్మం జిల్లాలో 931 మంది గుడిసెవాసులను గుర్తించిన అధికారులు**

**రెండో విడతలో స్లాబు వరకు గోడలు నిర్మించిన వారికి 2 ఎమ్మెల్యేల సిఫార్సు మేరకు 1500 ఇండ్లు మంజూరు**

**ఈ నెలలో మంజూరయ్యే అవకాశం ఉందంటున్న అధికారులు**

**తొలి విడతలో పూర్తయిన నిర్మాణాలకు మంజూరు కాని డబ్బులు**



ఖమ్మం బ్యూరో ప్రభాతవార్త:
తెలంగాణ ప్రభుత్వం మంజూరు చేసే రెండో విడత ఇండ్ల కోసం ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా నిరుపేద ప్రజలు ఎదురుచూస్తున్నారు. మొదటి విడతలో ఇండ్ల నిర్మాణాలను పూర్తిచేసిన ప్రభుత్వం రెండో విడత నియోజకవర్గం అందించాలని నిర్ణయించింది. ఈ మేరకు అర్హులను ఎంపిక చేసే ప్రక్రియ జిల్లాలో కొనసాగుతుంది. ఈ 2000లలో 1500 చొప్పున ఎమ్మెల్యేలు సిఫార్సు చేసిన వారికి ఇవ్వనుండగా మిగిలిన 500 చొప్పున ఇండ్లను ఇప్పటివరకు వారి సొంత డబ్బులతో స్లాబ్ లెవల్ వరకు నిర్మించిన వారికి మంజూరు చేయనున్నారు వారికి ఐదు లక్షల కాకుండా కేవలం రెండు లక్షల మాత్రం స్లాబులు వేసుకోవడానికి ఇవ్వనున్నారు.తెలంగాణలోని వేలాది పేద కుటుంబాలకు సొంత ఇల్లు అనేది ఒక సాధారణ కోరిక కాదు... జీవితాంతం ఎదురుచూస్తున్న ఒక పెద్ద కల. వర్షం పడితే నీళ్ల రాని ఇల్లు, ఎండాకాలంలో వేడిని తట్టుకునే గోడలు, చలికాలంలో గాలి లోపలికి రాకుండా కాపాడే పైకప్పు!!ఇంతకంటే ఎక్కువగా వారు ఏమీ కోరుకోవడం లేదు. అలాంటి పేద కుటుంబాలు ఇప్పుడు తెలంగాణ ప్రభుత్వం ప్రకటించిన ఇందిరమ్మ ఇళ్ల రెండో విడత కోసం ఎంతో ఆశగా ఎదురుచూస్తున్నారు .ఇందిరమ్మ ఇళ్ల మొదటి వడతలో అనేక కుటుంబాలకు మంజూరు జరిగిన తర్వాత, రెండో విడతపై కూడా పేదల్లో ఆశలు మరింత పెరిగాయి. రెండో విడత కింద జిల్లాలో ప్రతి నియోజకవర్గానికి 2000 వేల ఇళ్లను అందించే ప్రక్రియపై ప్రభుత్వం దృష్టి పెట్టినట్లు తెలుస్తుంది.అర్హుల జాబితాలోతమ పేరు ఉందా? అర్హత ఉందా? ఎప్పుడు మంజూరు పత్రం వస్తుంది? ఇల్లు ఎప్పుడు ప్రారంభమవుతుంది? ప్రభుత్వం ఇచ్చే సహాయం ఎప్పుడు అందుతుంది? అనే ప్రశ్నలకు సమాధానాల కోసం పేద ప్రజలు ఎదురు చూస్తున్నారు.

**గుడిసెల్లో ఉండే వారికి తొలి ప్రాధాన్యత**

ముఖ్యంగా గుడిసెల్లో నివసిస్తున్న కుటుంబాలకు ఈ ఇల్లు ఎంతో అవసరం. రెండో విడతలో గుడిసెల్లో నివసిస్తున్న కుటుంబాలకు ప్రాధాన్యం ఇవ్వనున్నట్లు ప్రభుత్వం తరఫున సమాచారం వచ్చిన నేపథ్యంలో, అలాంటి కుటుంబాల్లో ఆశలు మరింత పెరిగాయి. జిల్లాలో అధికారులు వెల్లడించిన ప్రకారం జిల్లా వ్యాప్తంగా అన్ని మండలాల్లో సుమారు 931 మంది గుడిసెలో నివసిస్తున్నట్లుగా అధికారులు గుర్తించారు. వీరందరికీ అతి త్వరలోనే ఇండ్లు మంజూరయ్యే అవకాశం ఉన్నది .ఈమేరకు అధికారులు ఏర్పాటు చేశారు .గుడిసెల్లో నివసిస్తున్న వారి జాబితాను కూడా అధికారులు ఫైనల్ చేసినట్లుగా తెలుస్తుంది.

**నియోజకవర్గానికి 2000 చొప్పున మంజూరు**

రాష్ట్ర వ్యాప్తంగా అన్ని అసెంబ్లీ నియోజకవర్గాల్లో రెండో విడతలో ఇందిర మైండ్లు మంజూరు చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది .ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని 10 నియోజకవర్గాల్లో 20వేల ఇందిరమ్మ ఇండ్లను ప్రభుత్వం మంజూరు చేయనుంది .అయితే ఇవి కాకుండా గుడిసెల్లో నివసించే ప్రతి ఒక్కరికి ఇండ్లను మంజూరు చేయాలని ప్రభుత్వం ఇప్పటికే నిర్ణయించి వారి జాబితాను సిద్ధం చేసింది. ఇవి కాకుండా నియోజకవర్గానికి మరో రెండు వేల ఇండ్లను అందించాలని నిర్ణయించింది. వీటిలో ప్రతి నియోజకవర్గంలో 500 ఇండ్లను ఇప్పటికే స్లాబ్ వేల లెవల్ వరకు నిర్మించి వారికి ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించింది .వీరికి స్లాబ్ వేసుకోవడానికి రెండు లక్షల రూపాయల చొప్పున అందించనున్నారు ఇవి కాకుండా మరో 1500 ఇండ్లను శాసనసభ్యుల సిఫార్సు మేరకు మంజూరు చేయనున్నారు ఈ మేరకు ఉమ్మడి ఖమ్మం జిల్లాలో అధికారులు అర్హుల జాబితాను సిద్ధం చేస్తున్నారు ఈనెలాఖరులోగా రెండో విడత ఇందిరమ్మైన్లు మంజూరయ్యే అవకాశం ఉందని అధికారులు పేర్కొంటున్నారు మరోవైపు అధికార పార్టీ కి చెందిన కాంగ్రెస్ నాయకులు పలు గ్రామాలలో ఇందిరమ్మ లబ్ధిదారుల జాబితాను కూడా సిద్ధం చేస్తున్నారు.

**మొదటి విడతలో 98శాతం పూర్తయిన ఇండ్ల నిర్మాణాలు**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇందిర మహిళ పథకంలో భాగంగా మొదటి విడతలో ఉమ్మడి ఖమ్మం జిల్లాలో 30000 లను మంజూరు చేశారు. ఖమ్మం జిల్లాలో ఐదు అసెంబ్లీ నియోజకవర్గాలలో 1649 ఇండ్లు మంజూరు కాగా వీటిలో 1169 ఇండ్లు ఇప్పటివరకు అసలు నిర్మాణాలనే ప్రారంభించలేదు.మిగిలిన ఇండ్లలో 11157 ఇండ్లు నిర్మాణాలను పూర్తి చేశారు. వీరిలో కేవలం 1615 మంది మా త్రమే ఫైనల్ బిల్లును అందజేశారు మిగిలిన లబ్ధిదారులకు ఇంతవరకు ఫైనల్ బిల్లులు ఇవ్వలేదు దీనివలన అప్పులు చేసి ఇల్లు నిర్మించుకున్న వారు అనేక ఇబ్బందులు గురవుతున్నారు ఈ ఏడాది మార్చి 31 వరకు పూర్తయిన ఇళ్లకు మాత్రమే బిల్లులు మంజూరు చేశారు తప్ప మిగిలిన వారికి ఎంతవరకు ఫైనల్ బిల్లు ఇవ్వకపోవడం పట్ల లబ్ధిదారులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు ఇల్లు పూర్తయిన వెంటనే బిల్లులు వస్తాయని చెప్పిన ప్రభుత్వం నిర్మాణాలు పూర్తి చేసి ఆరు నెలలు కావస్తున్న బిల్లులు ఎందుకు ఇవ్వడం లేదని వారు ప్రశ్నిస్తున్నారు. అదేవిధంగా మొదటి విడతలో ఇండ్లు మంజూరు అయినవారిలో బేస్మెంట్ లెవల్ లో ఉన్నవారు 1062 మంది కాగా గోడలు పూర్తి చేసిన వారు 577 మంది స్లాబ్ లెవల్ వచ్చిన వారు 1888 మంది ఉన్నారు వీరితోపాటు 1115 7మంది పూర్తిస్థాయిలో నిర్మించి బిల్లుల కోసం ఎదురుచూస్తున్న వారు ఉన్నారు.

# విద్యానగర్ అక్రమ కట్టడంపై జిల్లా పంచాయతీ అధికారి ఆగ్రహం

**విచారణకు సన్నద్ధం**

**వార్త కథనంపై తక్షణమే స్పందించిన జిల్లా పంచాయతీ అధికారిణి**

కొత్తగూడెం, ప్రభాతవార్త, సెప్టెంబర్ 2


వార్త
పైన బిల్డింగ్... కిందేమో వరద!

వార్తలో ప్రచురితమైన కథనం..



అనూష డీపీవో (ఫైల్ ఫోటో )

చుంచుపల్లి మండలం విద్యా నగర్ గ్రామ పంచాయతీ పరిధిలో 1/70 చట్టాన్ని, సింగరేణి దొప్ప ను, చెరువు పూర్తి స్థాయి నీటి మట్టపు నిబంధనలను ఉల్లంఘిస్తూ ఎలాంటి అనుమతులు లేకుండా చేపడుతున్న భారీ వాణిజ్య సముదాయ నిర్మాణంపై జిల్లా పంచాయతీ అధికారిణి ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ అక్రమాలపై ఖివార్తఖి దినపత్రికలో మంగళవారం ప్రచురితమైన కథనానికి జిల్లా పంచాయతీ అధికారిణి తక్షణమే స్పందించారు, విచారణకు హామీ ఇచ్చారు. నిబంధనలకు విరుద్ధంగా జరుగుతున్న ఈ నిర్మాణంపై తాను నాలుగు ఐదు సార్లు నోటీసులు ఇచ్చి నా, ఎస్సై, డీఎస్పీ, ఎమ్మార్వో లకు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదని, తాను ఇరవై నాలుగు గంటలు కాపలా ఉండలేనని గ్రామ పంచాయతీ కార్యదర్శి ఆవేదన వ్యక్తం చేసిన విషయం తెలిసిందే. పునాదిలో మోకాలు లోతు నీరు నిలిచి ఉన్నా పై అంతస్తుల నిర్మాణం యథేచ్ఛగా సాగుతుం డటం ప్రమాదకరంగా మారింది.జిల్లా పంచాయతీ అధికారిణి స్పందనతో ఇప్పుడు ఈ వ్యవహారం కీలక మలుపు తిరిగింది. త్వరలోనే మండల పంచాయతీ అభివృద్ధి అధికారి, మండల రాబడి అధికారి, నీటి పారుదల, గిరిజన సంక్షేమ అధికారులతో సంయుక్త విచారణకు ఆదేశాలు వెలువడే అవకాశం ఉందని సమాచారం.

# మరువలేని మహానేత.. వైఎస్సార్





**మంత్రి పొంగులేటి క్యాంప్ కార్యాలయ ఇన్‌చార్జ్ తుంబూరు దయాకర్‌రెడ్డి**

**క్యాంప్ ఆఫీస్ లో, పలుచోట్ల ఘన నివాళులు, సేవా కార్యక్రమాల నిర్వహణ**

ప్రభాతవార్త, ఖమ్మం రూరల్:
దివంగత ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్.రాజశేఖర్‌రెడ్డి ప్రజల గుండెల్లో ఎప్పటికీ ఉంటారని, మరువలేని మహానేత వైఎస్సార్ అని రాష్ట్ర రెవెన్యూ మంత్రి పొంగులేటి క్యాంప్ కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి అన్నారు. ఆ మహానేత వర్ధంతిని పురస్కరించుకుని బుధవారం రాష్ట్ర మంత్రి పొంగులేటి క్యాంప్ కార్యాలయంలో వైఎస్సార్ చిత్రపటానికి.. ఘన నివాళులు అర్పించారు. ఏదులాపురం మున్సిపాలిటీ రెండో వార్డు పరిధిలోని రాజీవ్ గృహకల్ప ప్రాంతంలో వైఎస్సార్ విగ్రహానికి పూలమాలవేసి..తుంబూరు దయాకర్ రెడ్డి నివాళులర్పించి, అన్నదానం చేశారు. ఖమ్మం రూరల్ మండలం ఎం. వెంకటాయపాలెం లో వైయస్సార్ విగ్రహానికి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా.. ఆయా కార్యక్రమాల్లో మంత్రి పొంగులేటి క్యాంప్ కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి మాట్లాడుతూ..: పేదలు, రైతులు, బడుగు, బలహీన వర్గాల సంక్షేమం కోసం వైఎస్సార్ చేసిన సేవలు చిరస్మరణీయమని అన్నారు. రైతులకు ఉచిత విద్యుత్, ఆరోగ్యశ్రీ, 108 అంబులెన్స్ సేవలు, ఫీజు రీయింబర్స్‌మెంట్ వంటి అనేక సంక్షేమ పథకాలను అమలు చేసి సామాన్య ప్రజలకు అండగా నిలిచారని కొనియాడారు. ఆ మహానేత ఆశయాలను కొనసాగిద్దామని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమాల్లో..: ఏదులాపురం మున్సిపల్ చైర్ పర్సన్ పోకబత్తిన అనిత, వైస్ చైర్మన్ తమ్మినేని నవీన్, ఏదులాపురం మున్సిపాలిటీ కాంగ్రెస్ అధ్యక్షులు బానోత్ కిషోర్, ఖమ్మం రూరల్ మండల అధ్యక్షులు తోట వీరభద్రం, యూత్ కాంగ్రెస్ రాష్ట్ర జనరల్ సెక్రటరీ యడ్లపల్లి సంతోష్, పాలేరు యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బానోత్ కిరణ్ కుమార్, కౌన్సిలర్లు ఏనుగు స్వరూప, బానోత్ నాగేంద్రప్రసాద్, బానోత్ దివ్య, బుర్రా మహేష్, నాయకులు భూనోత్ సునీల్, హరినాథ్, భూక్యా లాల్ సింగ్, సర్పంచ్ పాపా నాయక్, బత్తిని మహేష్, లింగా శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

# ఆరు గ్యారెంటీలను నెరవేర్చడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం

**బీఆర్ఎస్ పార్టీ పినపాక నియోజకవర్గం నాయకులు**

**.మణుగూరులో బీఆర్ ఎస్ భారీ ర్యాలీ**

**మణుగూరు, ప్రభాతవార్త, సెప్టెంబర్ 02:**

ఆరు గ్యారెంటీలు.. 420 హామీలు ఎక్కడ అని , కాంగ్రెస్ 1000 రోజుల పాలనపై పినపాక నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ నాయకులు తీవ్రంగా మండిపడ్డారు. బుధవారం మణుగూరులో బీ ఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించి తహసీల్దార్ కార్యాలయం లో వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 1000 రోజులు పూర్తవుతున్నా ఇచ్చినా ఆరు గ్యారెంటీలను, 420 హామీలను నెరవేర్చడంలో తీవ్రంగా విఫలమైందని అన్నారు. ఎన్నికల సమయంలో అరచేతిలో వైకుంఠం చూపి ఓట్లు వేయించుకున్న రేవంత్ రెడ్డి సర్కార్, నేడు ప్రజలను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తోందని ఆరోపించారు. యువతకు ఉద్యోగాలు,



నిరుద్యోగులకు భరోసా, రైతులకు రుణమాఫీ, మహిళలకు సంక్షేమ పథకాలు, వృద్ధులు, వికలాంగులు మరియు వితంతువుల పింఛన్లు వంటి ఏ ఒక్క హామీని కూడా కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిస్థాయిలో అమలు చేయలేదని నేతలు విమర్శించారు. బడుగు, బలహీన, పేద, మధ్యతరగతి వర్గాల సమస్యలను పట్టించుకోకుండా ప్రభుత్వం కాలయాపన చేస్తోందని దుయ్యబట్టారు. ఇచ్చిన మాట తప్పిన కాంగ్రెస్ ప్రభుత్వానికి రానున్న రోజుల్లో తెలంగాణ ప్రజలే తగిన గుణపాఠం చెబుతారని బిఆర్ఎస్ నాయకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పినపాక నియోజకవర్గంలోని ఏడు మండలాల ముఖ్య నాయకులు, ప్రజా ప్రతినిధులు, పెద్ద ఎత్తున కార్యకర్తలు, యువజన నాయకులు తదితరులు పాల్గొన్నారు

# సెప్టెంబర్ 6 నీటి విడుదలకు డెడ్‌లైన్

**అశ్వాపురం,ప్రభాతవార్త, సెప్టెంబర్ 02**



:మారెళ్ళ పాడు లెఫ్ట్ కెనాల్ ద్వారా గోదావరి జలాల తరలింపు విషయంలో ప్రభుత్వం ఇకనైనా స్పష్టమైన నిర్ణయం తీసుకోవాలని అశ్వాపురం మండల బీఆర్ఎస్ పార్టీ డిమాండ్ చేసింది.తుమ్మల చెరువు కు నీటి విడుదలకు సెప్టెంబర్ 6వ తేదీని డెడ్‌లైన్‌గా ప్రకటిస్తూ ప్రభుత్వానికి అల్టిమేటం జారీ చేసింది. బుధవారం అశ్వాపురం మండలం బిఆర్ఎస్ పార్టీ నాయకులు మండల అధ్యక్షుడు కోడి అమరేందర్ ఆధ్వర్యంలో సీతారామ ప్రాజెక్టు నిర్మాణంలో భాగమైన మారెళ్ళ పాడు ఎత్తిపోతల పథకం నిర్మాణ పనులను పరిశీలించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గోదావరి జలాల తరలింపుపై ప్రభుత్వం చేస్తున్న జాప్యాన్ని తీవ్రంగా తప్పు బట్టారు.ఇంకెన్నాళ్ళు మాయమాటలు చెబుతూ రైతులను ఇంకా ఎన్నాళ్ల సాగు నీళ్ల కోసం రైతులను నిరీక్షింపజేస్తారని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ఇప్పటికే మారెళ్ళ పాడు లెఫ్ట్ కెనాల్ ద్వారా తుమ్మలచెరువుకు నీళ్ళు విడుదల చేస్తామని చెప్పి మూడు గడువులు దాటిపోయాయని, ఇంకా నీటి విడుదలపై స్పష్టమైన హామీ అధికారులు గానీ ప్రభుత్వం గానీ ఇవ్వట్లేదని వారు విమర్శించారు. తుమ్మలచెరువు ఆయకట్టు పరిధిలోని రైతులు ప్రభుత్వం నీటి విడుదలకు ఇచ్చిన గడువుతో చెరువులో ఉన్న కొద్దిపాటి నీటిని తూములు తెరిచి వ్యవసాయ పనులు ముమ్మరం చేశారని, ఈ క్రమంలో గడువు మీరినా ఇంకా పనులు పూర్తి కాకపోవటంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. 25 కోట్ల రూపాయల పనులు చేయడానికి ఈ ప్రభుత్వానికి మూడు సంవత్సరాలు పట్టిందని, ఇంకా మారెళ్ళ పాడు రైట్ కెనాల్ పనులు ప్రతిపాదనలకు కూడా నోచుకోలేదని తక్షణమే రైట్ కెనాల్ పనులను కూడా మొదలుపెట్టి అశ్వాపురం మండలంలోని ప్రతి ఎకరాకు సాగునీరు అందించాలని వారు డిమాండ్ చేశారు. కరువు ప్రభావంతో రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతుంటే ప్రభుత్వం మీనమేషాలు లెక్కిస్తుందని,ప్రజా ప్రతినిధులు పర్యటనకు మారెళ్ళ పాడు పర్యాటక కేంద్రంగా మారింది తప్ప రైతులకు ఇప్పటివరకు ఒరిగింది ఏమీ లేదని, పర్యటనలు వద్దు మాకు పనులు కావాలన్నారు. సెప్టెంబర్ 6లోగా తుమ్మలచెరువుకు గోదావరి జలాల విడుదలకు చర్యలు తీసుకోకపోతే సెప్టెంబర్ 7 నుంచి ఆమరణ నిరాహార దీక్షకు దిగుతామని బీఆర్ఎస్ పార్టీ నాయకులు హెచ్చరించారు.రైతుల ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకుని ప్రభుత్వం తక్షణమే కార్యాచరణ ప్రకటించాలని లెఫ్ట్ కెనాల్ నుంచి నీటి విడుదల తో పాటు రైట్ కెనాల్ పనులు ప్రారంభించాలన్నారు.గోదావరి జలాల విషయంలో ఇక మాటలు కాకుండా చేతల్లో నిర్ణయం చూపించాలని బీఆర్ఎస్ నాయకులు స్పష్టం చేశారు. ప్రభుత్వం స్పందించకపోతే ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించిది. సెప్టెంబర్ 6లోగా సాగునీళ్లు ఇవ్వకపోతే సెప్టెంబర్ 7 నుండి రైతుల పక్షాన అమరణ నిరాహారదీక్షతోపాటు,రైతు ఉద్యమాలు నిర్మించి ఆందోళనలు నిర్వహిస్తామని, గోదావరి జిల్లాల తరలింపు పై ఇక ఉపేక్ష లేదని, ప్రభుత్వానికి సూటి హెచ్చరిక చేశారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల కార్యదర్శి మర్రి మల్లారెడ్డి,సీనియర్ నాయకులు సూది రెడ్డి గోపాలకృష్ణారెడ్డి,యువజన అధ్యక్షుడు గద్దల రామకృష్ణ,బీసీ సెల్ అధ్యక్షుడు భాగవతపు సతీష్,ఉప సర్పంచులు దేవన బోయిన మహేష్, గాడిద మహేష్,గుంపెన శ్రీను,కడారి వేణు,బొల్లిన నాగరాజు,మాడిక గణేష్, ఇనపల్లి పున్నారావు,మంగళగిరి రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# ఆదివాసీలకు విద్యుత్ సౌకర్యం కల్పించాలి



**అశ్వాపురం,ప్రభాతవార్త సెప్టెంబర్ 02**

:మల్లెలమడుగు గ్రామపంచాయతీ పరిధిలోని చింతకుంటలో ఎన్నో సంవత్సరాలుగా నివాసం ఉంటున్న ఆదివాసీలకు విద్యుత్ సౌకర్యం కల్పించేందుకు విద్యుత్ స్తంభాలు ఏర్పాటు చేయాలని కోరుతూ అటవీ అధికారులకు వినతి పత్రం అందజేశారు.మల్లెలమడుగు సర్పంచ్ మచ్చా నరసింహారావు ఆధ్వర్యంలో బుధవారం అటవీ అధికారులను కలిసి వినతి పత్రం సమర్పించారు.చింతకుంటలో దీర్ఘకాలంగా నివాసం ఉంటున్న ఆదివాసీ కుటుంబాలు విద్యుత్ సౌకర్యం లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని,వారి సమస్యను దృష్టిలో ఉంచుకుని విద్యుత్ స్తంభాల ఏర్పాటుకు అనుమతులు మంజూరు చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు గాది కేశవరెడ్డి,ఆవుల రవి,బచ్చు వెంకటరమణ,మాజీ వైస్ ఎంపీపీ బేతం రామకృష్ణ, సామకూరి వెంకన్న,కొండబత్తుల ఉపేందర్,మానాది వెంకన్న, బీఆర్ఎస్ సంపత్,సురకంటి లింగారెడ్డి,వంగూరి మధు,సోడే సుక్కయ్య తదితరులు పాల్గొన్నారు.

# సైబర్ మోసాలపై అప్రమత్తంగా ఉండాలి

**అశ్వాపురం,ప్రభాతవార్త, సెప్టెంబర్ 02:**

మిట్టగూడెం ట్రైబల్ వెల్ఫేర్ డిగ్రీ కాలేజీలో సైబర్ నేరాలపై,మోసాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.సాంకేతిక పరిజ్ఞానం విస్తరిస్తున్న ప్రస్తుత కాలంలో సైబర్ నేరాలు రోజురోజుకూ పెరుగుతున్న నేపథ్యంలో ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని అశ్వాపురం సీఐ సీహెచ్. ఎల్లయ్య సూచించారు.అశ్వాపురం మండలంలోని మిట్టగూడెం ట్రైబల్ వెల్ఫేర్ డిగ్రీ కళాశాలలో కళాశాల అధ్యాపకులు,విద్యార్థులకు సైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న సీఐ ఎల్లయ్య సైబర్ నేరాల పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు సోషల్ మీడియా,ఆన్‌లైన్ యాప్స్ వినియోగించే సమయంలో వ్యక్తిగత వివరాలు,బ్యాంకు ఖాతా సమాచారం,పాస్‌వర్డ్‌లు, ఓటీపీలు ఇతరులతో పంచుకోకూడదన్నారు. గుర్తుతెలియని వ్యక్తుల నుంచి వచ్చే ఫోన్ కాల్స్, మెసేజ్‌లు,అనుమానాస్పద లింకులను క్లిక్ చేయకుండా జాగ్రత్త వహించాలని సూచించారు.బహుమతులు,ఉద్యోగాలు,రుణాలు, పెట్టుబడుల పేరుతో సైబర్ నేరగాళ్లు ప్రజలను మోసం చేసే అవకాశం ఉందని, ఇలాంటి ఆఫర్ల విషయంలో అత్యాశకు పోకుండా పూర్తి వివరాలను పరిశీలించిన తర్వాతే నిర్ణయం తీసుకోవాలని తెలిపారు.సైబర్ మోసానికి గురైన వెంటనే ఆలస్యం చేయకుండా 1930 నంబర్‌కు ఫిర్యాదు చేయడం ద్వారా నష్టాన్ని తగ్గించుకునే అవకాశం ఉందని సీఐ వివరించారు.ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొని సైబర్ భద్రతకు సంబంధించిన పలు అంశాలపై అవగాహన పొందారు.ప్రజల్లో, ముఖ్యంగా యువతలో సైబర్ నేరాలపై అవగాహన పెంపొందించడం ద్వారా మోసాలను గణనీయంగా అరికట్టవచ్చని నిర్వాహకులు పేర్కొన్నారు.



# ఘనంగా వైఎస్సార్ వర్ధంతి వేడుకలు

**అశ్వాపురం,ప్రభాతవార్త, సెప్టెంబర్ 02:**

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ దివంగత మాజీ ముఖ్యమంత్రి, మహానేత డాక్టర్ వై.ఎస్. రాజశేఖరరెడ్డి 17వ వర్ధంతి కార్యక్రమాన్ని అశ్వాపురం మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఒరుగంటి రమేష్ బాబు వైఎస్సార్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఒరుగంటి రమేష్ బాబు మాట్లాడుతూ వైఎస్సార్ ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో పేదలు, రైతులు,బడుగు బలహీన వర్గాల సంక్షేమం కోసం అనేక ప్రజా సంక్షేమ కార్యక్రమాలను అమలు చేసి ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయారని అన్నారు. రైతులకు ఉచిత విద్యుత్, ఆరోగ్యశ్రీ, ఫీజు రీయింబర్స్‌మెంట్, ఇందిరమ్మ ఇళ్ల వంటి పథకాల ద్వారా కోట్లాది మంది ప్రజలకు ప్రయోజనం చేకూర్చిన ఘనత వైఎస్సార్‌కే దక్కుతుందని కొనియాడారు.వైఎస్సార్ ఆశయాలను కొనసాగిస్తూ ప్రజా సంక్షేమం కోసం కాంగ్రెస్ పార్టీ నిరంతరం కృషి చేస్తుందని ఆయన పేర్కొన్నారు.సీనియర్ నాయకుడు గాది కేశవరెడ్డి మాట్లాడుతూ వైఎస్ రాజశేఖరరెడ్డి కోట్లది మంది తెలుగుప్రజల గుండెల్లో నేటికీ సజీవంగా ఉన్నారని అన్నారు. ప్రతి కుటుంబానికి సంక్షేమ ఫలాలు అందించడంతో పాటు,జలయజ్ఞం ద్వారా అనేక సాగునీటి ప్రాజెక్టులకు శ్రీకారం చుట్టిన ఘనత వైఎస్సార్‌కు దక్కుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు ఊసా అనిల్ కుమార్,వేములపల్లి రమేష్,బరాజు సంపత్, తుక్కాని మధుసూదన్ రెడ్డి, సర్పంచులు మచ్చా నరసింహారావు,సబ్కా పిచ్చయ్య,కుంజా జాను, ఉప సర్పంచ్ హర్ష నాయక్, నాయకులు ఆవుల రవి, బట్టా సత్యనారాయణ, బచ్చు వెంకటరమణ, సామకూరి వెంకన్న,మట్టా వీరభద్రారెడ్డి, తెల్లం వీరభద్రం,బేతం రామకృష్ణ, కొండబత్తుల ఉపేందర్, కమ్మాల వెంకన్న,తెల్లం నాగరాజు,గొల్లపల్లి నరేష్, రావులపల్లి నరసింహారావు, గొడ్ల నాగేశ్వరరావు, మానాది వెంకన్న,వద్దం నరసింహారావు,సురకంటి గంగారెడ్డి,వేముల విజయ్, కమ్మని సత్యనారాయణ, బొబ్బాల సాయికుమార్, భట్టి వెంకన్న,బొడ్డు ఉపేందర్,సోడే చుక్కయ్య, వంగూరి మధు,బట్టి వెంకన్న తదితరులు పాల్గొని మహనేత వైఎస్సార్‌కు ఘన నివాళులు అర్పించారు.

# రాహుల్ గాంధీపై కేసులు ఎత్తివేయాలి.

**అశ్వాపురం,ప్రభాతవార్త సెప్టెంబర్ 02:**

కాంగ్రెస్ పార్టీ అగ్రనేత,లోక్‌సభ ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీపై బీజేపీ ప్రభుత్వం కుట్రపూరితంగా కేసులు నమోదు చేయించిందని ఆరోపిస్తూ అశ్వాపురం మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో బుధవారం మండల కేంద్రంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు.మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఒరుగంటి రమేష్ బాబు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని కేంద్ర ప్రభుత్వ వైఖరిని తీవ్రంగా ఖండించారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడుతున్న రాహుల్ గాంధీని రాజకీయంగా ఎదుర్కోలేక కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం దర్యాప్తు సంస్థలను, చట్టపరమైన ప్రక్రియలను దుర్వినియోగం చేస్తోందని ఆరోపించారు.ప్రతిపక్ష నాయకులపై కక్ష సాధింపు చర్యలకు పాల్పడటం ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమని అన్నారు.రాహుల్ గాంధీపై నమోదు చేసిన కేసులను వెంటనే ఎత్తివేయాలని,ప్రతిపక్ష నాయకులపై కక్ష సాధింపు చర్యలను కేంద్ర ప్రభుత్వం నిలిపివేయాలని డిమాండ్ చేశారు. ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం కాంగ్రెస్ పార్టీ నిరంతరం పోరాడుతుందని స్పష్టం చేశారు. ఈ నిరసన కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, వివిధ గ్రామాల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు,యువజన కాంగ్రెస్ నాయకులు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# కారులో రూ.20 లక్షల విలువైన గంజాయి

**దంపతుల మాటున గంజాయి రవాణా.**

**భార్యాభర్తలను అదుపులోకి తీసుకున్న పోలీసులు**

**అశ్వాపురం,ప్రభాతవార్త, సెప్టెంబర్ 02:**

నిషేధిత గంజాయిని కారులో అక్రమంగా తరలిస్తున్న భార్యాభర్తలను అశ్వాపురం పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద నుంచి సుమారు రూ.20 లక్షల విలువైన 40 కిలోల 560 గ్రాముల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు.భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ రోహిత్ రాజు,ఐపీఎస్ ఆదేశాల మేరకు జిల్లాలో గంజాయి అక్రమ రవాణా,విక్రయాలు,వినియోగంపై పోలీసులు ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి నిరంతరం వాహన తనిఖీలు నిర్వహిస్తున్నారు.ఈ క్రమంలో సెప్టెంబర్ 1 2026న ఒడిశా రాష్ట్రంలోని కలిమెల నుంచి భద్రాచలం,మణుగూరు,ఏటూరునాగారం మీదుగా షిర్డీకి టాటా నెక్సాన్ కారులో గంజాయిని తరలిస్తున్నారనే నమ్మదగిన సమాచారం పోలీసులకు అందింది.ఉన్నతాధికారుల అనుమతితో అశ్వాపురం ఎస్ఐ రాజేష్ తన సిబ్బందితో కలిసి గొల్లగూడెం గ్రామ శివారులోని సీతారామ కెనాల్ బ్రిడ్జి వద్ద వాహన తనిఖీలు చేపట్టారు. అదే సమయంలో వీడీ 30 ని 0342 నంబర్ గల టాటా నెక్సాన్ కారును ఆపి తనిఖీ చేయగా,కారు వెనుక డిక్కీలో అక్రమంగా తరలిస్తున్న 40 కిలోల 560 గ్రాముల నిషేధిత గంజాయి పట్టుబడింది. దీని విలువ సుమారు రూ.20 లక్షలు ఉంటుందని పోలీసులు తెలిపారు.

## కార్పొరేట్ స్థాయి పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలు

**గ్రామీణ ప్రాంతాల్లో మెరుగైన ఇంగ్లీష్ మీడియం స్కూల్స్‌గ్రామ సర్పంచ్ దండు ప్రవీణ్**

కారేపల్లి సెప్టెంబర్ 2 ప్రభాతవార్త



రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలల్లో మెరుగైన మౌలిక వసతులు కల్పించడంతో నేడు కార్పొరేట్ స్థాయి పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలను పనిచేస్తున్నాయని ఆ ప్పాయి గూడెం గ్రామ సర్పంచ్ దండు ప్రవీణ్ అన్నారు. సింగరేణి మండలం అ పాయిగూడెం పంచాయతీ పరిధిలో గల బిఖ్యా తండా గ్రామం నందుగల ప్రాథమిక పాఠశాల యందు బుధవారం విద్యార్థులకు స్పోర్ట్స్ డ్రెస్ లను ఎంఈఓ జయరాజు గ్రామ సర్పంచ్ దండు ప్రవీణులు అందజేశారు. ఎవరి గ్రీన్ ప్రాజెక్ట్స్ ఖమ్మం రియల్ ఎస్కేప్ నిర్వాహకులు పసగాని నాగేశ్వరరావు దాముల సత్యనారాయణ సహకారంతో పదిహేను వేల రూపాయల విలువగల స్పోర్ట్స్ దుస్తులను పాఠశాలకు అందజేశారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ దండు ప్రవీణ్ మాట్లాడుతూ నేడు మండల వ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థుల సంఖ్య గణనీయంగా పెరుగుతుందన్నారు. ప్రధానంగా ప్రభుత్వ పాఠశాలల ద్వారా విద్యార్థులకు ఉచిత దుస్తులు పుస్తకాలు అందజేయడంతో పాటు ప్రైమరీ స్థాయి నుండి ఆంగ్ల బోధన నిర్వహిస్తుండడంతో ప్రైవేట్ స్కూల్స్కు వెళ్లే విద్యార్థుల సంఖ్య తగ్గిపోతుంది అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో క్వాలిఫైడ్ టీచర్లతో విద్యాబోధన జరుగుతుందని ఈ విషయాన్ని తల్లిదండ్రులు గమనించాలన్నారు. పాఠశాలల అభివృద్ధిలో ప్రధానంగా ప్రభుత్వంతోపాటు దాతల సహకారం కూడా ఎంతో అవసరం అన్నారు. విద్యార్థుల ప్రయోజనం కోసం రియల్ ఎస్టేట్ సంస్థ అందించిన సహకారానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ జయరాజ్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో మార్పు అనేది స్పష్టంగా కనబడుతుందని చిన్నారులు స్పష్టంగా ఆంగ్లంలో మాట్లాడుతుండటం ప్రస్తుతం మనం చూస్తున్నామన్నారు. పాఠశాలల అభివృద్ధిలో ఉపాధ్యాయులతో పాటు తల్లిదండ్రులు భాగస్వాములు కావాలన్నారు. నాణ్యమైన విద్య అనేది కేవలం ప్రభుత్వ పాఠశాలల్లోనే బోధించడం జరుగుతుందన్నారు. మండల వ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలల్లో మెరుగైన మౌలిక వసతులు ప్రభుత్వం కల్పించడం జరుగుతుందన్నారు ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు వనజారాణి శోభారాణి పంచాయతీ కార్యదర్శి కృష్ణవేణి బిచ్చ నాయక్ హిమబిందు కాంప్లెక్స్ హెచ్ఎం సాల్మన్ రాజు విద్యా కమిటీ చైర్మన్ విజయ వార్డు సభ్యులు రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## నిత్యవసర ధరలు తగ్గించాలి

కారేపల్లి సెప్టెంబర్ 2 ప్రభాతవార్త

నిత్యవసర వస్తువుల ధరలు తగ్గించాలని కోరుతూ సిపిఐ (ఎంఎల్ )మాస్ లైన్ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఆవుల అశోక్ ఖమ్మం డివిజన్ కార్యదర్శి టి ఝాన్సీ ఆవేదన వ్యక్తం చేశారు. కారేపల్లి సెంటర్లో పార్టీ జిల్లా కమిటీ పిలుపులో భాగంగా బుధవారం మాస్ లైన్ కార్యకర్తలు ప్రదర్శన నిర్వహించి నిరసన వ్యక్తం చేశారు ఈ నిరసన ఉద్దేశించి మాట్లాడుతూ వంటగ్యాస్ ధరలు సైతం ఏ నెలకు ఆ నెల పెరుగుతున్న ఈ ధరల మంటను నియంత్రించడంలో కేంద్రంలోని మోడీ సర్కార్ ఘోరంగా విఫలమైందన్నారు. కేంద్రం సామాన్యుడిపై మితిమీరిన ఆర్థికభారాలు మోపుతున్నదని ఆర్థికరంగ నిపుణులు సైతం ఆందోళన వ్యక్తం వ్యక్తం చేశారని తెలిపారు. డీమార్ట్, రిలయన్స్ వంటి కార్పొరేట్ దిగ్గజ సంస్థలు లక్షల టన్నుల ధాన్యాలను గిడ్డంగుల్లో అక్రమంగా నిల్వ ఉంచి, బహిరంగ మార్కెట్లో కృత్రిమ కొరత సృష్టిస్తున్నారని ఆరోపించారు. సింగరేణి మండలంలో కోతులు పంటలను నష్టపరుస్తున్నాయని ఇళ్లలో సైతం దాడి చేస్తున్నాయని వారు ఆందోళన వ్యక్తం చేశారు కోతుల నియంత్రణకు తగిన ఏర్పాట్లు ప్రభుత్వం చేయాలని కోరారు. ఇందిరమ్మ ఇల్లు సమయానికి పూర్తిచేసిన ఫైనల్ బిల్లు పడకుండా పెండింగ్ పెట్టి పేదలను ఇబ్బంది పెట్టడం సరికాదని ఆయన ప్రభుత్వాన్ని సూచించారు. సీనియర్ నాయకుడు గుగులో తేజ నాయక్ మండల కార్యదర్శి గుమ్మడి సందీప్ సహాయ కార్యదర్శి రాకేష్ అనుసూర్య సత్తిరెడ్డి దోమల సీత శ్రీను సక్రు రావుల నాగేశ్వరరావు నాగేశ్వరరావు వెంకటేశ్వర్లు బుచ్చయ్య గుమ్మడి ఎర్రయ్య సీతారాములు పాల్గొన్నారు

## కుట్టు మిషన్ శిక్షణ పూర్తి చేసిన మహిళలకు ప్రశంసా పత్రాలు

ఏన్కూరు,సెప్టెంబర్ 02, ప్రభాత వార్త :



విశ్వ సహిత సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో ఏన్కూరులో రెండు నెలల పాటు నిర్వహించిన కుట్టు మిషన్ శిక్షణ కార్యక్ర మాన్ని విజయవంతంగా పూర్తి చేసిన మహిళలకు ప్రశంసా పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో అ ఖిల భార త మత మందిర్ అధ్యక్షులు రామరాజు ముఖ్య అతిథిగా పాల్గొని శిక్షణ పొందిన మహిళలకు ప్రశంసా పత్రాలను అంద జేశారు. ఈ సందర్భంగా రామరాజు మాట్లాడుతూ.. విశ్వ సహిత సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో ఏన్కూరులో సు మారు 21 మంది మహిళలకు రెండు నెలల పాటు కుట్టు మిషన్ శిక్షణ అందించినట్లు ఆయన తెలిపారు. శిక్షణ ద్వా రా మహిళలు కుట్టుపని నేర్చుకుని స్వయంగా ఉపాధి పొందడంతో పాటు ఆర్థికంగా స్వావలంబన సాధించవచ్చని ఆయన పేర్కొన్నారు. తెలంగాణ ప్రభుత్వం మహిళలకు కుట్టు మిషన్లు పంపిణీ చేస్తున్న నేపథ్యంలో.. ఈ శిక్షణ వా రికి ఎంతగానో ఉపయోగపడుతుందని రామరాజు అన్నారు. మహిళలు శిక్షణను సద్వినియోగం చేసుకుని స్వయం ఉపాధి అవకాశాలను అందిపుచ్చుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో కోమల్ల రాజేందర్ రెడ్డి, బ్రహ్మా నందం, ప్రముక్, స్వాతి, ఆవుల నరసయ్య, శిక్షణ పొందిన మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## కిలారు కృష్ణయ్య ను పరామర్శించిన మాజీ ఎమ్మెల్సీ పోట్ల

కామేపల్లి, సెప్టెంబర్ 2 ప్రభాతవార్త:



కామేపల్లి మండలం జింకల బంజర గ్రామానికి చెందిన టిడిపి సీనియర్ నాయకులు కిలారు కృష్ణయ్య ను మాజీ ఎమ్మెల్సీ పోట్ల నాగేశ్వరరావు బుధవారం పరామర్శించారు. కృష్ణయ్య గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ ఉండటంతో పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. త్వరితగతిన ఆరోగ్యవంతంగా కోలుకోవాలని ఈ సందర్భంగా పోట్ల ఆకాంక్షి ంచారు. అధైర్య పడొద్దు అండగా ఉంటామన్నారు. అదే విధంగా సీనియర్ నాయకులు ఏపూరి చిన్న నరసన్న కూడా పోట్ల పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో కామేపల్లి మాజీ ఉపసర్పంచ్ రాయల లక్ష్మయ్య, రామకృష్ణాపురం గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సూదనపు కోటయ్య, సీనియర్ కాంగ్రెస్ నాయకులు తంగిళ్ళపల్లి తిరుపతయ్య, కాలంగి చలమయ్య తదితరులు పాల్గొన్నారు.

## హెచ్ పి వి వ్యాక్సిన్ పై విద్యార్థులు అవగాహన కలిగి ఉండాలి

**కామేపల్లి డాక్టర్ శ్రీదేవి**

కామేపల్లి, సెప్టెంబర్ 2 ప్రభాతవార్త:

హెచ్ పి వి వ్యాక్సిన్ పై విద్యార్థులు అవగాహన కలిగి ఉండాలని కామేపల్లి ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిణి డాక్టర్ శ్రీదేవి కోరారు. బుధవారం కామేపల్లి ప్రభుత్వ గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాలను సందర్శించి బాలికలకు హెచ్ పి వి వ్యాక్సి న్, నేత్రదానంపై అవగాహన కల్పించి చైతన్యపరిచారు. గతంలో కంటి పరీక్షలు నిర్వహించి కళ్లద్దాలు అవసరమని గుర్తించిన విద్యార్థులకు ఈ సందర్భంగా కండ్ల జోడులను పంపిణీ చేశారు. ఆరోగ్యం, వ్యక్తిగత పరిశుభ్రత, ఆరోగ్య పరిరక్షణపై పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో సూపర్ వైజార్ రాధా కృష్ణ, ఆప్తాల్మిక్ ఆఫీసర్ సుబ్బలక్ష్మి ్మ, ఆర్ బి ఎస్ కే ఎన్ ఎం సునీత, పాఠశాల హెచ్ఎం రఘునాథ్, మ్యాట్రిన్ స్వర్ణలత, ఉపాధ్యాయులు, సిబ్బంది, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## కామేపల్లి మండలం లో ఎమ్మెల్యే కోరం కనకయ్య విస్తృత పర్యటన

కామేపల్లి, సెప్టెంబర్ 2 ప్రభాతవార్త:



కామేపల్లి మండలం లో ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య బుధవారం విస్తృతంగా పర్యటించారు. తెలంగాణ రాష్ట్ర అంచనాల కమిటీ చైర్మన్ గా ప్రమాణ స్వీకారం చేసిన అనంతరం తొలిసారి మండల పర్యటనకు ఎమ్మెల్యే రాగా పండితాపురం లో మండల కాంగ్రెస్ అధ్యక్షులు గుజ్జర్ల పూడి రాంబాబు, డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లి బాబు యాదవ్, జిల్లా కాంగ్రెస్ కార్యదర్శి షేక్ పత్తే మహమ్మద్, జిల్లా నాయకులు తోటకూరి శివయ్య, కొండాయిగూడెం సొసైటీ చైర్మన్ ధనియాకుల హనుమంతరావు, జిల్లా కాంగ్రెస్ కమిటీ ఎగ్జిక్యూటివ్ మెంబర్ ఆరెం రవి, కొమ్మినేపల్లి సర్పంచ్ ధరావత్ అనురాధ, ఉప సర్పంచ్ మేకల మల్లికార్జున్ లు అపూర్వ స్వాగతం పలి కారు. పూల వర్షం కురిపించారు. శాలువా కప్పి సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం మండల పరిధిలోని 24 గ్రామ పంచాయతీల్లోరూ. 2.40 కోట్లతో నూతనంగా నిర్మించనున్న గ్రామ సమాఖ్యల బిల్డింగ్ పనులకు శంకుస్థాపన చేశారు. పండితాపురం, ముచ్చర్ల క్రాస్ రోడ్ లో దివంగత సీఎం డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి 17వ, వర్ధంతి సందర్భంగా వైయస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. వైయస్సార్ మహానేత అని, ఆయన సేవలు ఎన్నటికీ మరువలేమని అన్నారు. అనంతరం కామేపల్లి రైతు వేదికలో నిర్వహించిన కార్యక్ర మంలో లబ్ధిదారులకు కల్యాణ లక్షి ్మ చెక్కులు, స్మార్ట్ కార్డులను పంపిణీ చేశారు. మండల కేంద్ర మైన కామేపల్లి లో పశువైద్యశాల భవనం శిథిలావస్థ చేరి ప్రమాదభరితంగా ఉన్నందున నూతన భవనం మంజూరు చేసి నిర్మించాలని కామేపల్లి సర్పంచ్ అజ్మీర బుల్లి హరి నాయక్ విజ్ఞప్తి చేయగా ఆయన స్పందించి పశువైద్య శాల భవనం మంజూరు చేసి నిర్మించడం జరుగుతుందని స్పష్టమైన హామీని ఇచ్చారు. ఈ సందర్భంగా తాసిల్దార్ కె వి శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగిన సభలో ఎమ్మెల్యే కనకయ్య ప్రసంగించా రు. 1000 రోజుల ప్రజా ప్రభుత్వ పాలనలో వేయి ఏళ్ళు గుర్తుండేలా సీఎం రేవంత్ రెడ్డి పాలన కొనసాగిస్తున్నారన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం రాష్ట్రాన్ని అప్పుల పాలు చేసి పాలన ను అస్తవ్యస్తంగా చేసిందని అన్నారు. ఇచ్చిన హా మీ లను కూడా ఒక్కొక్కటిగా అమలు చేసుకుంటూ ముందుకు వెళ్తున్నాం అని పేర్కొన్నారు. మండలం లో ప్రజా ప్రభుత్వం వచ్చిన నాటి నుం డి నేటి వరకు 15 కోట్ల పైచిలుకు రూపాయల కళ్యాణ లక్షి ్మ చెక్కులను పంపిణీ చేసామన్నారు. పేదలందరికీ ఉచిత విద్యుత్, ఉచిత సన్నబి య్యం, రేషన్ కార్డు, స్వయం సహాయక సంఘాల కు రుణాలు, ఇందిరమ్మ ఇల్లు ఇస్తున్నాం అన్నారు. అక్క చెల్లెమ్మలందరూ ఆలోచన చేయాలి చర్చ పెట్టాలి ఎవరి పాలనలో ప్రజలకు ఏమి అందాయి అనేది ఆలోచన చేయాలి అన్నారు. ఆర్థికంగా రాష్ట్రం ఇబ్బందుల్లో ఉన్న పేదలకు ఇచ్చిన హామీలను అమలు చేయడమే లక్ష ్యంగా ప్రభుత్వం పని చేస్తుందని అన్నారు. బిఆర్ఎస్ పార్టీ అబద్ధపు ప్రచారాలను నమ్మకుండా ప్రజలకు మంచి చేసే ప్రజా ప్రభుత్వాన్ని ప్రజలందరూ ఆశీర్వదించాలని కోరారు. ఈ పర్యటనలో ఇల్లందు మార్కెట్ కమిటి చైర్మెన్ బానోత్ రాంబాబు, ఎంపీడీవో ధరావత్ సోంలాల్, తాసిల్దార్ కె వి శ్రీనివాసరా వు, పి ఆర్ డి ఈ, ఏ ఈ కేశవులు, ఏపీఎం వెంకట రామారావు, ఏపీవో అద్దంకి శ్రీరాణి, కామేపల్లి సొసైటీ చైర్మన్ పుచ్చకాయల వీరభద్రం, మార్కెట్ కమిటి డైరెక్టర్ గబ్రు నాయక్, మాజీ ఎంపిపి సరిరాం నాయక్, ఆర్ ఐ క్రాంతి కుమార్, స్థానిక జిపిఓ అనిల్ కుమార్, లైబ్రేరియన్ నవీన్ కుమార్, భాగం రంగారావు తదితరులు పాల్గొన్నారు.



# నారాయణా ఇదేమి న్యాయం...?

**పేదోడికి న్యాయం దొరకదా..?**
**దేవాదాయ భూమిని లీజుకు తీసుకున్న పుణ్యం...**
**దళిత రైతుపై అధికార వేదింపుల పర్వం..!**
**సాగు చేయనీయకుండా చట్ట విరుద్ధంగా అడ్డుకుంటున్న దైన్యం..!.**
**న్యాయం చేయాలని దళిత కౌలు రైతు వేడుకోలు..**



కొణిజర్ల సెప్టెంబర్ 02 ప్రభాత వార్త:

దేవాదాయ భూమిని ఓ పేద దళిత కౌలు రైతు లీజుకు తీసుకున్న పుణ్యానికి.. అదే గ్రామానికి చెందిన కొందరు వ్యక్తులు రాజకీయ , అధికార పలుకుబడిని అడ్డం పెట్టుకొని కక్షపూరిత ధోరణితో వ్యవహరిస్తూ వలు రకాలుగా ఇబ్బందులకు గురి చేస్తుండడంతో... సదరు రైతు లబోదిబోమంటూ చట్టబద్ధంగా భూమిని లీజుకికి తీసుకొని సాగు చేసుకుంటున్నా.. కూడా అది ఓర్వలేక కొందరు చట్ట విరుద్ధంగా ఇబ్బందులు పెడితే .. పేదోడికి న్యాయం దొరకదా.. వ్యవసాయం చేసుకోవద్దా.. లేకుంటే చావాలా అంటూ.. నారాయణ భగవానుడా నీకు తెలిసిన న్యాయం ఇదేనా..? అంటూ గోడు వెళ్ళబోసుకుంటున్న దైన్యం కొనిజర్ల మండలంలో దావరించింది.. వివరాల్లోకెళితే మండల పరిధిలోని పెద్దగోపతి గ్రామ పంచాయతీ పరిధి శివారు బొట్లకుంట గ్రామంలోని రామాలయానికి చెందిన దేవుని మాన్యం భూమిని 2025 సంవత్సరంలో ఖమ్మం దేవాలయ శాఖ అసిస్టెంట్ కమిషనర్ ఆధ్వర్యంలో నిబంధనల ప్రకారం బహిరంగ కౌలు వేలం పాట నిర్వహించారు. అట్టి వేలంపాటలో స్థానిక పెద్దగోపతి గ్రామానికి చెందిన తడికమళ్ళ సుధాకర్ అనే నిరుపేద దళిత రైతు పాల్గొని ,సర్వే నెంబర్లు..298 ,348 లలో గల 4.20 ఎకరాల వ్యవసాయ భూమిని దక్కించుకున్నాడు. నిబంధనల ప్రకారం తాను పాడిన కౌలు మొత్తాన్ని ముందుగానే దేవాదయ శాఖకు చెల్లించి సాగు చేసుకుంటున్నాడు. అందులో భాగంగా ఈ ఏడాది కౌలు ఎగ్రిమెంట్ మరో ఆరు నెలలు గడువు ఉన్నప్పటికీ సదరు దళిత రైతు తాను సాగు చేసే భూమిని మరో రైతుకు సబ్ లీజుకు ఇచ్చాడని తప్పుడు అభియోగంతో పెద్దగోపతి గ్రామానికి చెందిన ఓ రాజకీయ పార్టీలో ఒక వర్గానికి నాయకుల అండదండలతో అధికారులపై సైతం ఒత్తిడి తీసుకువచ్చి సదరు రైతు తాను లీజుకు తీసుకున్న భూమిని సాగు చేయనీయకుండా అడుగడుగునా అడ్డంకులు సృష్టిస్తూ నానా ఇబ్బందులకు గురి చేస్తున్నారాని బాధితునితో పాటు పరువురు గ్రామస్తులు విమర్శిస్తున్నారు. ఇట్టి వ్యవహార వరంవర నెలలు తరబడి సాగుతూ ఉండడంతో అటు అధికారులు సైతం తప్పని పరిస్థితిలో సదరు రైతుకు పదేపదే నోటీసులు జారీ చేస్తూ ఉండడంతో.. సాగు చేసుకోవడానికి ముందుకు కదిలే పరిస్థితి లేక అడ్డంకులు సృష్టిస్తుండడంతో .. చేసేదిలేక ఆవేదనతో పేద రైతునైన నేను చట్టబద్ధంగా కౌలుకు తీసుకొని సాగు చేసుకోవడం న్యాయం కాదా .. ఇలా అయితే పేదోడికి అన్యాయం జరిగితే న్యాయం కోసం ఎక్కడికెళ్లాలని , చావాలా బతకాల అంటూ వాపోతూ కుటుంబమంతా కన్నీటి పర్యంతమవుతున్న దైన్యం వారిది. తక్షణమే జిల్లా ఉన్నతాధికారులు స్పందించి విచారణ జరిపి న్యాయం చేయాలని బాధిత రైతు వేడుకుంటున్నాడు. ఇట్టి విషయమై బుధవారం నాడు జిల్లా దేవాదాయ శాఖ అసిస్టెంట్ కమిషనర్ వీరస్వామి, దేవాదాయ శాఖ ఇన్స్పెక్టర్ ఆధ్వర్యంలో స్థానిక పెద్దగోపతి గ్రామానికి ప్రత్యేకంగా వచ్చి విచారణ జరుపగా.. ఇరు వర్గాల మధ్య ఏకాభిప్రాయం కుదరకపోవడంతో వాయిదా వేయడం జరిగిందని తెలిపారు.

## ప్రభుత్వం అందిస్తున్న సదుపాయాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలి

**ఎంఈఓ జి.వెంకట్**

కామేపల్లి, సెప్టెంబర్ 2 ప్రభాతవార్త :



ప్రభుత్వం అందిస్తున్న సదుపాయాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని ఎంఈఓ జి. వెంకట్ కోరారు. కామేపల్లి మండలం టేకుల తండా ప్రభుత్వ గిరిజన ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు బుధవారం స్కూల్ బ్యాగులను పంపిణీ చేశారు. అనంతరం ఎంఈఓ మాట్లాడుతూ విద్యార్థులు ప్రతిరోజు పాఠశాలకు హాజరై ఉపాధ్యాయులు బోధించే పాఠాలను క్రమశిక్షణతో చక్కగా నేర్చుకొని రాణించి ఉన్నత శిఖరాలకు అధిరోహించాలని కోరారు. గిరిజన నిరుపేద విద్యార్థులు తమ భవిష్యత్తులను చక్కగా తీర్చి దిద్దుకోవాలని అన్నారు. అనంతరం పాఠశాల రికార్డులను పరిశీలించారు. పాఠశాల పరిశుభ్రత వచ్చదనంతో నిండి ఉండటంతో ఉపాధ్యాయులను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు మాలోత్ రాజా నాయక్, సపవట్ కిషన్,సి ఆర్ పి మోహన్,మోనిక,ఉప సర్పంచ్ నందా తదితరులు పాల్గొన్నారు.

## శ్రీకృష్ణ జన్మాష్టమికి వైభవంగా ఏర్పాట్లు

**సెప్టెంబర్ 4న ఉట్ల పండుగ మహోత్సవం**

భద్రాచలం కల్చరల్, సెప్టెంబర్ 2(ప్రభాతవార్త):

భద్రాచలంలోని స్థానిక శ్రీకృష్ణ దేవాలయంలో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలను వైభవంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు ముమ్మరంగా సాగుతున్నాయి. గోకులాష్టమి పర్వదినాన్ని పురస్కరించుకుని ఆలయంలో ప్రత్యేక పూజలు, ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహించనున్నారు. వేడుకల్లో భాగంగా సెప్టెంబర్ 4న శుక్రవారం సంప్రదాయబద్ధంగా ఉట్ల పండుగ మహోత్సవాన్ని నిర్వహించనున్నారు. బాలకృష్ణుడి లీలలను స్మరిస్తూ ఉట్ల సంబరాలుశుక్రవారం సాయంత్రం 4 గంటలకు ఉట్ల పండుగ మహోత్సవం ప్రారంభం కానుంది. యువత ఉత్సాహంగా పాల్గొనే ఉట్టి కొట్టే పోటీలు ప్రత్యేక ఆకర్షణగా నిలవనున్నాయి. స్వామివారికి ప్రత్యేక అలంకరణలు, భజన కీర్తనలతో ఆలయ పరిసరాలు ఆధ్యాత్మిక శోభను సంతరించుకోనున్నాయి. వేడుకలకు వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా నిర్వాహకులు ఏర్పాట్లు చేస్తున్నారు. పట్టణ ప్రజలు, పరిసర ప్రాంతాల భక్తులు పెద్ద సంఖ్యలో తరలిరావాలని ఆలయ కమిటీ కోరింది. మహిళలు, యువత ఉట్ల పండుగలో ఉత్సాహంగా పాల్గొనాలని పిలుపునిచ్చింది. భక్తులు స్వామివారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించాలని సూచించింది. భక్తులందరికీ ఆహ్వానం - ఆలయ కమిటీశ్రీకృష్ణుడి కృపకు పాత్రులు కావాలని కమిటీ ఆకాంక్ష ంచింది. జన్మాష్టమి వేడుకలను భక్తిశ్రద్ధలతో విజయవంతం చేయాలని కోరింది.

## అప్పుల బాధతో వ్యక్తి మృతి

సారపాక, ప్రభాతవార్త:

అప్పుల బాధతో తీవ్ర ఆర్థిక ఇబ్బందులకు గురైన ఓ వ్యక్తి మృతి చెందిన ఘటన బూర్గంపహాడ్ పోలీస్‌స్టేషన్ పరిధిలో బుధవారం చోటుచేసుకుంది. ఈ ఘటనపై ఎస్సై మేడాప్రసాద్ తెలిపిన వివరాల ప్రకారం.. సారపాక గ్రామానికి చెందిన కొండేటి సాయి (30) ఆర్థిక ఇబ్బందుల కారణంగా అప్పులు చేశాడు. వాటిని తీర్చలేక మనస్తాపానికి గురై మంగళవారం సెప్టెంబర్1న ఇంట్లో ఎవరూ లేని సమయంలో పురుగుమందు సేవించాడు. అస్వస్థతకు గురైన సాయిని కుటుంబ సభ్యులు ఖమ్మంలోని కిమ్స్ ఆసుపత్రికి తరలించి చికిత్స అందించారు. అయితే చికిత్స పొందుతూ బుధవారం ఉదయం మృతి చెందాడు. మృతుడి తల్లి కొండేటి నాగమణి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

## ప్రత్యామ్నాయ పంటల సాగుతో రైతులకు ప్రయోజనం

బూర్గంపహాడ్, ప్రభాతవార్త:

ఎల్‌నినో ప్రభావంతో వాతావరణ పరిస్థితుల్లో మార్పులు చోటుచేసుకుంటున్న నేపథ్యంలో ప్రత్యామ్నాయ పంటల సాగును ప్రోత్సహించేందుకు వ్యవసాయ శాఖ చర్యలు చేపడుతోంది. ఇందులో భాగంగా బూర్గంపహాడ్ మండల కేంద్రంలో వ్యవసాయ సాంకేతిక యాజమాన్య సంస్థ సౌజన్యంతో బెండ పంటను సాగు చేస్తున్న భజన పెద్ద నాగం పంట క్షేత్రాన్ని వ్యవసాయ శాఖ అధికారులు సందర్శించారు. పంట క్షేత్రాన్ని పరిశీలించిన అధికారులు బెండ సాగు విధానం, పంట పరిస్థితి, రైతుకు అవసరమైన పోషక ఎరువుల వినియోగంపై వివరాలను తెలుసుకున్నారు. అనంతరం ఏటీఎం ఏ సౌజన్యంతో రైతుకు అవసరమైన సూక్ష్మ ఎరువులతో పాటు జింక్, నానో యూరియా, నానో డీఏపీ లను అందజేశారు. వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా ప్రత్యామ్నాయ పంటలను సాగు చేయడం ద్వారా రైతులు పంటల వైవిధ్యాన్ని పెంచుకోవడంతో పాటు వ్యవసాయంలో మెరుగైన ఫలితాలు సాధించవచ్చని అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి శంకర్, ఏ ఈ ఓలు శృతి, వైష్ణవి, పవన్ కుమార్, రైతులు లక్ష్మారెడ్డి, మారం శ్రీనివాస్ రెడ్డి, గాదె నర్సిరెడ్డి, నందిపాటి రాములు, బిజ్జం వెంకట్రామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ మండల అధ్యక్షుడి పై ఆరోపణలు సరికాదు

దుమ్ముగూడెం :ప్రభాతవార్త (సెప్టెంబర్ 2)

కాంగ్రెస్ పార్టీ దుమ్ముగూడెం మండల కమిటీ అధ్యక్షుడుతెల్లం హరికృష్ణ పై తప్పుడు ఆరోపణలు ప్రచారాన్ని ఆ పార్టీ మండల యూత్ కమిటీ అధ్యక్షుడు సిద్ది ప్రవీణ్ ఖండించారు లక్ష్మీ నగరంలోని ఆ పార్టీ కార్యాలయంలో బుధవారం జరిగిన యూత్ కమిటీ సమావేశంలో ప్రవీణ్ మాట్లాడుతూకాంగ్రెస్ పార్టీ దుమ్ముగూడెం మండల అధ్యక్షుడు గిరిజన యువ నాయకుడు తెల్లం హరికృష్ణ పై ఇటీవల కొంతమంది వ్యక్తులు పార్టీ ప్రతిష్టను దెబ్బతీసేవిధంగా కాంగ్రెస్ పార్టీ పై వ్యక్తిగత విషయాలు పార్టీ ప్రతిష్ట ను భంగం కలిగించే విధంగా ప్రచారం చేయడాన్ని తప్పుబట్టారుతెల్లం హరికృష్ణ కాంగ్రెస్ పార్టీ కోసం ప్రజల కోసం నిరంతరం పనిచేస్తున్న గిరిజన మండల నాయకుడని అలాంటి వ్యక్తిపై బురద చల్లే ప్రయత్నం సరైనది కాదని వ్యక్తిగత లావాదేవీలను పార్టీ పై ఆరోపణలు చేయడం రాజకీయంగా సామాజికంగా కూడా బాధ్యతారాహిత్యమైన చర్య అని అన్నారువిమర్శలకు కాంగ్రెస్ పార్టీ ఎప్పుడూ భయపడదనీ రాజకీయ విమర్శలు ప్రజా సమస్యలు విధానాలు అభివృద్ధి అంశాలపై ఉండాలి కానీ వ్యక్తిగత జీవితాన్ని లక్ష్యంగా చేసుకుని నిరాధారమైన ఆరోపణలు చేయడం సరైన పద్ధతి కాదని సిద్ది ప్రవీణ్ కుమార్ అన్నారుఇలాంటి నిరాధార ఆరోపణలవల్ల ఒక వ్యక్తి ప్రతిష్ట మాత్రమే కాదు కాంగ్రెస్ పార్టీ ప్రతిష్ట కూడా దెబ్బతినే పరిస్థితి ఏర్పడుతోంది కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులపై తప్పుడు ప్రచారం జరిగితే పార్టీ మండల కమిటీ చూస్తూ ఊరుకోదని స్పష్టం చేశారు భవిష్యత్తులో కూడా ఇలాంటి అసత్య ప్రచారాలు కొనసాగితే ప్రజాక్షేత్రంలో వాస్తవాలను ప్రజలకు వివరిస్తామని సిద్ది ప్రవీణ్ కుమార్ హెచ్చరించారుఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు మరియు తదితరులు పాల్గొన్నారు



## నిరుద్యోగ గిరిజన యువతకు ఉద్యోగ బాట

**నియామక పత్రాలు అందజేసిన ఐటీడీఏ పీవో**

భద్రాచలం, సెప్టెంబర్ 2(ప్రభాతవార్త): నిరుద్యోగ గిరిజన యువతకు అందుబాటులోకి వచ్చే ఉద్యోగ అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి.రాహుల్ సూచించారు. ప్రైవేట్ రంగంలో ప్రతిభ, నైపుణ్యంతో పనిచేస్తే త్వరితగతిన ఉన్నత హోదాలకు ఎదిగే అవకాశం ఉంటుందని తెలిపారు. బుధవారం భద్రాచలం ఐటీడీఏ సమావేశ మందిరంలో యువజన శిక్షణ కేంద్రం ఆధ్వర్యంలో ఉద్యోగ నియామక కార్యక్రమం నిర్వహించారు. గ్రిడిలో శిక్షణ పొందిన 74 మంది గిరిజన యువతకు వివిధ ప్రైవేట్ సంస్థల్లో ఉద్యోగాలు లభించాయి. Resolute Skyquad Electronics Limited సంస్థలో 40 మంది అభ్యర్థులు ఎంపికయ్యారు. స్విగ్గీ కంపెనీలో మరో 34 మంది ఉద్యోగాలకు ఎంపికైనట్లు అధికారులు తెలిపారు. నైపుణ్య శిక్షణతో ఉజ్వల భవిష్యత్తు శిక్షణను ఉద్యోగ జీవితంలో వినియోగించుకుని ఉన్నత స్థాయికి ఎదగాలి: IÓ¢IYTC^ê Domestic IT Helpdesk Attendant, Junior Software Developer కోర్సుల్లో అభ్యర్థులు శిక్షణ పొందారు. శిక్షణను విజయవంతంగా పూర్తి చేసి అసెస్‌మెంట్లలో ప్రతిభ కనబరిచి ఉద్యోగాలకు ఎంపిక కావడం అభినందనీయమని పీవో అన్నారు. ఎంపికైన యువత శిక్షణ ద్వారా పొందిన నైపుణ్యాలను ఉద్యోగ జీవితంలో సమర్థవంతంగా వినియోగించుకోవాలని సూచించారు. ఉద్యోగాల్లో రాణించి తల్లిదండ్రులతో పాటు ఐటీడీఏకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షి ంచారు. ప్రైవేట్ రంగంలో అవకాశాలను అందిపుచ్చుకుని ఆర్థికంగా అభివృద్ధి చెందాలని యువతకు సూచించారు. ఈ సందర్భంగా ఎంపికైన అభ్యర్థులకు నియామక పత్రాలను పీవో బి.రాహుల్ అందజేసి అభినందించారు. కార్యక్రమంలో ఏపీవో జనరల్ డేవిడ్‌రాజ్, జేడీఎం హరికృష్ణ, గ్రిడి మేనేజర్ శ్రీను తదితరులు పాల్గొన్నారు.